
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
16
శుక్రవారం 5 జనవరి 2018



రేపు మధ్నాహ్నం

ముఖ్యమంత్రి రాక

- 12.30కి విక్రమ సింహపురి వర్సిటీ భవనాల ప్రారంభం
- 2 గంటలకు కోడూరుపాడులో జన్మభూమి గ్రామసభ
- సీఎం సభకు ముమ్మర ఏర్పాట్లు
- విజయవంతానికి నేతల కసరత్తు
- సభాస్థలి వద్ద పండగ సందడి
- బందోబస్తులో పోలీసులు

7 లో..



సభాస్థలి ఏర్పాట్ల పరిశీలనలో అధికారులు

కాకి లెక్కలే!



జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే వివరాల ప్రకారం 35 నుంచి 40 ఏళ్ల వయసు కలిగిన మహిళల్లో 40 శాతం మందికి రక్తహీనత సమస్య ఉంది. 17.5 శాతం మంది స్థూలకాయం, 18 శాతం మధుమేహంతో బాధపడుతున్నారు. ప్రతి వందమంది మహిళల్లో 30 మందికి ఏదో ఒక అనారోగ్య సమస్య ఉన్నట్టు గుర్తించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం 35ఏళ్లు దాటిన మహిళలకు 'మాస్టర్ హెల్త్ చెకప్' పథకాన్ని తీసుకొచ్చింది. దీని ద్వారా 14 రకాల వైద్య పరీక్షలు నిర్వహించి.. అవసరమైతే ఉచిత వైద్యసేవలూ అందించాలి. 2016 జూన్‌లోనే ఈ పథకాన్ని ప్రారంభించినా ఇప్పటికీ ఈ వైద్య పరీక్షలు పూర్తిస్థాయిలో జరగడం లేదు. 17 నెలల్లో 47 వేల మంది మహిళలకు పరీక్షలు నిర్వహించామని వైద్యాధికారులు చెబుతున్నా అవి కాకి లెక్కలేనన్నది కాదనలేని నిజం.

2 లో..

- 'మాస్టర్ హెల్త్ చెకప్'పై అడుగడుగునా నిర్లక్ష్యం
- పట్టించుకోని క్షేత్ర సిబ్బంది
- పూర్తిస్థాయిలో జరగని వైద్య పరీక్షలు
- అమలైతే పలు వ్యాధుల నివారణ
- క్షేత్రస్థాయిలో అమలుపై నీలినీడలు
- నెరవేరని ప్రభుత్వ లక్ష్యం



ఇరిగేషన్ అధికారులతో సమీక్షలో మాట్లాడుతున్న మంత్రి సోమిరెడ్డి

మార్చి 31 వరకే

సాగునీరు

- ఇంకా 5 టీఎంసీల జలాలు అవసరం
- సోమశిల నీటిని జాగ్రత్తగా వాడుకోవాలి
- యాజమాన్య పద్ధతులు పాటించాలి
- ఇరిగేషన్ సమీక్షలో మంత్రుల సూచన

3 లో..

జిల్లాలో మార్చి 31 వరకే సాగునీరు విడుదల చేస్తామని, అనుకున్న ప్రకారం ఆరు లక్షల ఎకరాలు సవ్యంగా పండాలంటే అందరూ నీటి యాజమాన్య పద్ధతులు పాటించాలని మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, నారాయణ కోరారు. కనుపూరు కాలువపై అనధికార మోటార్ల తొలగింపునకు అధికారులు చేపడుతున్న చర్యలపై వారు సంతృప్తి వ్యక్తం చేశారు.

మౌనం వీడారు..

గళమెత్తారు!



- లైంగిక వేధింపులపై మహిళా చైతన్యం
- సోషల్ మీడియాలో మీ టూ ఉద్యమం
- సెలెబ్రిటీల నుంచి సామాన్యుల వరకు..
- చేదు అనుభవాలు పంచుకుంటున్న అతివలు

బడిలో టీచర్లు.. గుడిలో సాటి భక్తులు.. ఇంట్లో దగ్గరి బంధువులు.. వీధిలో పక్కింటి పురుషులు.. ఆఫీసులో సహోద్యోగులు.. ఎవరో ఒకరు, ఏదో ఒక పద్ధతిలో బాలికలు, మహిళలను వేధిస్తూనే ఉన్నారు. లైంగిక లక్ష్యాలతో వెంటాడుతున్నారు. ఇంకెంతకాలం భరించాలన్న ప్రశ్నతో మొదలైన ఉద్యమమే 'మీ టూ'. ఇది క్రమేపీ ప్రపంచ వ్యాప్తమవుతోంది. ట్విట్టర్, ఫేస్‌బుక్‌లలో లక్షలాది మహిళలు తమ సొంత అనుభవాల్ని పంచుకుంటున్నారు. ఇంతకాలం మునిపంటి బిగువున దాచుకున్న చేదు అనుభవాలను బహిరంగం చేస్తున్నారు. మరొకరికి ఇలాంటి వేధింపులు ఎదురవ్వకూడదని తపన పడుతున్నారు.

6 లో..

వైజ్ఞానిక ప్రదర్శన

చూతము రారండి!

రాష్ట్ర విభజన తర్వాత జిల్లాలో తొలిసారిగా ఏర్పాటైన రాష్ట్రస్థాయి బాలల వైజ్ఞానిక, గణిత, పర్యావరణ ప్రదర్శనకు అనూహ్య స్పందన లభిస్తోంది. నగరంలోని సెయింట్ జాన్స్ పాఠశాలలో జరుగుతున్న ఈ ప్రదర్శనను గురువారం వేలాది విద్యార్థులు సందర్శించారు. నమూనాలను తిలకించి వాటి గురించి తెలుసుకున్నారు. శుక్రవారంతో ఈ ప్రదర్శన ముగియనుంది.

- విశేషంగా ఆకట్టుకుంటున్న చిన్నారుల ఆలోచనలు
- నమూనాలు పరిశీలించిన న్యాయనిర్ణేతల కమిటీ
- నేటితో కార్యక్రమం ముగింపు

రుణ సమస్యల పరిష్కారానికి

కంట్రోల్ రూం

- కలెక్టరేట్‌లో ఏర్పాటు
- 11 వరకు అందుబాటులో వివిధ కార్పొరేషన్ల అధికారులు
- ఫోన్‌లోనూ సంప్రదించవచ్చు

14వ పేజీలో

ఎండిన పైరు..

తలలో నరాలు చిట్లి అన్నదాత మృతి

గొట్టిప్రోలులో విషాదం

6 లో..



నెల్లూరులో కొత్తగా నిర్మించనున్న షాదీఖానా నమూనా చిత్రంతో మంత్రి నారాయణ, తదితరులు

త్వరలో ముస్లింలకు

తీపి కబురు

- మంత్రి నారాయణ ప్రకటన
- పేద పిల్లలకు హైస్కూల్, కాలేజి

7



వైజ్ఞానిక ప్రదర్శన సందర్శనకు బారులుతీరిన విద్యార్థులు

8వ పేజీలో

పక్షుల పండుగకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం

జేసీ ఇంతియాజ్

సూళ్లూరుపేట, జనవరి 4 : సూళ్లూరుపేట కేంద్రంగా నాలుగు ప్రాంతాలలో ఈ నెల 7 నుంచి 9 వరకు నిర్వహించనున్న పక్షుల పండుగకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జేసీ ఇంతియాజ్ చెప్పారు. గురువారం రాత్రి సూళ్లూరుపేట జూనియర్ కళాశాల ఆవరణలో జరుగుతున్న ఏర్పాట్లను ఎమ్మెల్సీ వాకాటి నారాయణ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ పక్షుల పండుగను 7వ తేదీ ఉదయం 9 గంటలకు ప్రారంభిస్తామన్నారు. ప్రతిరోజు సాయంత్రం సినీతార హన్సిక, సంగీత దర్శకులు కోటి, తమన్, బుల్లితెర యాంకర్ గాయకుడు హేమచంద్రలచే సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. లిడ్రి మీడియా ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహింపబడుతాయని చెప్పారు. పక్షుల పండుగకు విచ్చేసే మంత్రుల వివరాలు శుక్రవారం ఖరారు అవుతాయని చెప్పారు. సందర్శకులు భీములవారిపాళెంలో పులికాట్‌లో విహరించేందుకు పడవలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. పండుగ జరిగే సూళ్లూరుపేట, నేలపట్టు, అటకానితిప్ప, భీములవారిపాళెం ప్రాంతాలకు ఉచితంగా సందర్శకులను చేరవేసేందుకు బస్సులు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.

శ్రీసిటీలో సిమ్స్ ఆసుపత్రి



ఒప్పంద పత్రాలను మార్చుకొంటున్న సిమ్స్ ఆసుపత్రి వైస్ ప్రెసిడెంట్ రాజుశివస్వామి, శ్రీసిటీ ఎండీ రవీంద్ర సన్నారెడ్డి

తడ, జనవరి 4: శ్రీసిటీ సెజ్‌లో చెన్నైకు చెందిన ఎస్ఆర్ఎం ఇనిస్ట్యూట్ ఆఫ్ మెడికల్స్ సైన్స్ (సిమ్స్) సంస్థకు చెందిన ప్రత్యేక మెడికల్ కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు గురువారం ఒప్పందం జరిగింది. సిమ్స్ ఆసుపత్రి వైస్ ప్రెసిడెంట్ రాజుశివస్వామి శ్రీసిటీ ఎండీ రవీంద్రసన్నారెడ్డి, చిత్తూరు జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న, ఆ జిల్లా ఎస్పీ రాజశేఖర్‌బాబుల సమక్షంలో అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా రాజుశివస్వామి మాట్లాడుతూ శ్రీసిటీలో అంతర్జాతీయస్థాయి వైద్య సేవల కేంద్రాన్ని ఏర్పాటు చేస్తునందుకు సంతోషంగా ఉందన్నారు. మెడికల్ సెంటర్ ద్వారా అన్ని రకాల ప్రాథమిక వైద్యసేవలతోపాటు ఎమర్జెన్సీకేర్, ట్రామాకేర్ వైద్యసేవలు అందిస్తామని, డాక్టర్లు 24 గంటలపాటు ఈ ఆసుపత్రిలో అందుబాటులో ఉంటారని చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రద్యుమ్న మాట్లాడుతూ ఈ ప్రాంతంలో విషజ్వరాలు, డెంగ్యూ వంటి వ్యాధుల బారినపడి ఎక్కువ మంది మృతి చెందారని, ఆ వ్యాధులకు సంబంధించిన వైద్యసేవలు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.

చెన్నకేశవుడికి సంక్రాంతి పూజలు

పెళ్లకూరు, జనవరి 4 : సంక్రాంతి రోజున సూర్యభగవానుని పూజించడం పరిపాటి. అయితే పెళ్లకూరు, జీలపాటూరు గ్రామాల్లో సంక్రాంతి పర్వదినాన చెన్నకేశవస్వామికి ప్రత్యేక పూజలు చేయడం చాలాకాలంగా ఆచారంగా వస్తోంది. పండగ నెల వచ్చిందంటే గ్రామస్థులందరూ కలసి శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవుని ఉత్సవ విగ్రహాలను గ్రామవీధుల్లో ఊరేగించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. ప్రతి ఇంట వండుకున్న పిండి వంటలను తమ వాకిటికి వచ్చిన స్వామి వారికి నైవేద్యంగా సమర్పిస్తుంటారు. స్వామి వారి ఊరేగింపుతో కలసి చిన్న, పెద్ద తేడా లేకుండా వీధుల్లో నృత్యం చేస్తారు. ఆధ్యాత్మికంగానూ సంప్రదాయబద్ధంగా వీటిని నిర్వహిస్తారు. ఈ రెండు గ్రామాల్లో ఎప్పుడో నిర్మించిన చెన్నకేశవస్వామి మందిరాలు శిథిలావస్థకు చేరుకోవడంతో గ్రామస్థులు వాటి స్థానంలో సరికొత్త దేవాలయాలు నిర్మించారు. ఇప్పుడు ఈ రెండు గ్రామాలకు వెళ్తే శివార్లలో ఈ ఆలయాలే ప్రధానంగా కన్పిస్తాయి. ఉద్యోగరీత్యా, వ్యాపారరీత్యా బయట ప్రాంతాలకు వెళ్లిన కుటుంబాలు కూడా సంక్రాంతి రోజుల్లో స్వగ్రామానికి వచ్చి ఉత్సవాలలో పాల్గొనడం విశేషంగా నిలుస్తోంది.



శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ చెన్నకేశవస్వామి ఆలయంలో గ్రామస్థుల పూజలు

గొబ్బియల్లో.. గొబ్బియల్లో చందమామా.. గొబ్బియల్లో!



గొబ్బీలాడుతున్న చిన్నారులు

వెంకటగిరి(టౌన్): జనవరి 4: కొలనిదోపరికి గుబ్బిల్లో... యదుకుల స్వామికిని గొబ్బిల్లో... కొండ గొడుగుగా గోవులు గాచిన కొండక శిశువుకు గొబ్బిల్లో... అంటూ మృదు మధురమైన పద జాలంతో కృష్ణుడు గోవర్ధనగిరిని గొడుగుగా పట్టి గోవుల్ని సంరక్షించడం, శిశుపాలుడు కంసుడిని వధించడం వంటి సాహసాలను వివరించడం ద్వారా శ్రీకృష్ణుడు వేంకటేశ్వరుడిగా జన్మించాడని అందరికీ అర్థమయ్యే రీతిలో వివరిస్తారు గొబ్బిపాటల్లో... ఆంధ్ర రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో సంక్రాంతి సమయంలో ప్రతి ఇంటి ముందు ఆడ పిల్లలు రకరకాలగా రంగ వల్లులను తీర్చి దిద్ది, వాటిమీద ఈ గొబ్బెమ్మలను ఉంచుతారు. అనంతరం పసుపు, కుంకమ, పూలతో అలంకరిస్తారు.



వీటిని గొబ్బెమ్మలని, గురుగులన గొబ్బియ్యలని ఆయా ప్రాంతాల్లో రకరకాల పేర్లతో పిలుస్తారు. సంక్రాంతి సమయం వచ్చిందటే చాలు బజారులనీ గొబ్బియల్లో.. పాటలతో కళకళలాడుతుంటాయి. సంక్రాంతి వస్తుందంటే ఆడ పిల్లలకు ఎక్కడలేని ఆనందం ఉరకలేస్తుంది. పంట పొలాల నుంచి పంటలు ఇంటికి వచ్చి ధాన్యరాసులతో ప్రతి ఇల్లు కళకళ లాడుతూ ఉంటాయి. పంట లక్ష్మిని ఇంటికి తెచ్చుకున్న రైతు బిడ్డలు ఆనందోత్సాహాలతో ఈ పండగను జరుపుకుంటారు. ముద్దులొలికే ముగ్గలతో ఇళ్లలన్నింటినీ శోభాయమానంగా తీర్చి దిద్దుతారు. ఆడ పిల్లలు ఆవు పేడను తీసుకువచ్చి వాటిని గుండ్రంగా చేసి గొబ్బెమ్మను తయారు చేస్తారు. పై భాగాన గురుగు చేసి అందంలో గుమ్మడి పువ్వులను గుచ్చుతారు. వాటిని తీసుకు వెళ్లి ముగ్గుల మధ్య వరస క్రమంలో సుందరంగా అమర్చుతారు. వాటికి నైవేథ్యంగా పండ్లను ఉంచుతారు. తరువాత రంగు రంగుల దుస్తులు ధరించిన ఆడపిల్లలు, ఆనందంగా వలయాకారంలోగా నిలుచుని చప్పట్లు చురుస్తూ పాట పాడుతూ, పాటకు తగినట్లు అడుగులు వేస్తూ, పాట గమనాన్ని బట్టి వేగాన్ని పెంచుతూ గొబ్బియాల పాటలను వీనుల విందుగా పాడుతారు. తద్వారా తమ భక్తి శ్రద్ధలను వెల్లడిస్తారు. ఇలా ప్రతి ఇంటి ముందు గొబ్బి పాటలు పాడుతూ ఉంటే, బజారంతా శోభాయమానంగా ఉంటుంది.

మహిళలకు వరం.. మాస్టర్ హెల్త్ చెకప్

- పూర్తిస్థాయిలో వైద్య పరీక్షలు
- వినియోగించుకుంటే పలు వ్యాధుల నివారణ
- క్షేత్రస్థాయిలో అమలుపై నిర్లక్ష్యం
- కాకి లెక్కలు చెబుతున్న అధికారులు



నెల్లూరు (వైద్యం), డిసెంబరు 28: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా మహిళల్లో అనారోగ్య సమస్యలు పరిష్కరించేందుకు మహిళా మాస్టర్ హెల్త్ చెకప్ పథకాన్ని అందుబాటులోకి తెచ్చాయి. దీని ద్వారా 14 రకాల వైద్య పరీక్షలు నిర్వహించి.. అవసరమైతే ఉచిత వైద్యసేవలు అందించేందుకు కార్యాచరణ రూపొందించాయి.. ఇందులో పోషకాహార లోపం నుంచి పలు రకాల కేన్సర్లు, గుండె వ్యాధులు, మూత్రపిండాల పనితీరు, మహిళల్లో ఎక్కువగా వచ్చే థైరాయిడ్, కంటి, దంత పరీక్షలతోపాటు ప్రాణాంతక వ్యాధులకు సైతం ఉచిత పరీక్షలు నిర్వహిస్తారు.ఈ పరీక్షల్లో ఎవరికైనా తీవ్ర అనారోగ్య పరిస్థితి ఏర్పడితే రెఫలర్ ఆసుపత్రి ద్వారా ఉచిత వైద్య సేవలు అందించే అవకాశం ఉంది.

జిల్లాలోని 75 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 15 సామాజిక ఆరోగ్య కేంద్రాలతోపాటు 28 వరకు ఉన్న 24గంటల ఆసుపత్రులలో మాస్టర్ హెల్త్ చెకప్ చేస్తారు. గ్రామీణ ప్రాంతాల్లో 35ఏళ్లు పైబడిన మహిళలు దీన్ని ఉపయోగించుకునేలా ప్రభుత్వం రూపొందించింది. ఈ ఆరోగ్య పరీక్షలను సద్వినియోగం చేసుకుంటే భవిష్యత్‌లో వచ్చే ప్రాణాంతక వ్యాధులను ఎదుర్కొనే పరిస్థితి వస్తుంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు ఈ బృహత్తర పథకాన్ని సద్వినియోగం చేసుకోవాల్సి ఉంది.



మహిళల ఆరోగ్య పరిస్థితిని పరిశీలిస్తే..

మహిళల ఆరోగ్య పరిస్థితిని మెరుగుపరిచేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. ఇందుకోసం ఇప్పటికే ఎన్నో ఆరోగ్య పథకాలు తీసుకువచ్చింది. మహిళా ఆరోగ్య సూచి 2015 ప్రకారం 35 ఏళ్ల పైబడిన వారు ఆరోగ్యపరంగా ప్రమాదకర పరిస్థితిలో ఉన్నట్లు స్పష్టం అవుతున్నది. వీరిలో శారీరకంగా ఎన్నో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. పౌష్టికాహారలోపం, ఎముకల బలహీనత, రుతుక్రమంలో వచ్చే మార్పులు, మానసిక ఆందోళనకు గురవుతున్నట్లు పలు సర్వేలు తేటతెల్లం చేశాయి. ఎక్కువ మంది ప్రాణాంతక కేన్సర్ బారిన పడుతున్నట్లు తెలుస్తోంది. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే వివరాల ప్రకారం రాష్ట్రంలో 35 నుంచి 40ఏళ్ల వయసు కలిగిన మహిళల్లో 40 శాతం మందికి రక్తహీనత సమస్య ఉంది. 17.5 శాతం మంది స్థూలకాయం, 18.1 శాతం మంది మధుమేహంతో బాధపడుతున్నారు. 10 శాతం మందిలో రక్తపోటు ఉన్నట్లు నిర్ధారించారు. ప్రతి వందమంది మహిళల్లో 30 మంది ఏదో ఒక అనారోగ్య సమస్య ఉన్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం 35ఏళ్లు దాటిన మహిళలకు మాస్టర్ హెల్త్ చెకప్ అనే కొత్త పథకాన్ని తీసుకొచ్చింది. 2016 జూన్‌లోనే ఈ పథకాన్ని ప్రారంభించినప్పటికీ పూర్తిస్థాయిలో వైద్య పరీక్షలు నేటికీ నిర్వహించలేని పరిస్థితి ఉంది. ఈ పథకంపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరడంలేదు.

వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం

మాస్టర్ హెల్త్ చెకప్‌పై అడుగడుగునా నిర్లక్ష్యం వహిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ పరీక్షలు చేసేందుకు అటు వైద్యులు కానీ, ఇటు సిబ్బంది కానీ పూర్తిస్థాయిలో దృష్టి సారించడం లేదన్న విమర్శలున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఆరోగ్య కార్యకర్తలు ప్రతి వారం నలుగురికి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో తప్పనిసరిగా పరీక్షలు నిర్వహించాల్సి ఉంది. అయితే ఈ నిబంధనలు పూర్తిగా అమలు కావడంలేదు. పథకం ప్రారంభమైన 17 నెలల్లో 47వేల మంది మహిళలకు పరీక్షలు నిర్వహించామని వైద్యాధికారులు చెబుతున్నా క్షేత్రస్థాయిలో ఈ లెక్కలు కాకి లెక్కలంటూ కొందరు వైద్యాధికారులు బాహాటంగా విమర్శిస్తున్నారు.

వైద్య పరీక్షలు ఇలా చేయాలి .

- పోషకాహార లోపం ఎలా ఉంది, ఆ మహిళ ఆరోగ్య పరిస్థితి ఏమిటన్న చికిత్సలు చేయాలి.
- బ్రెస్ట్, సర్వైకల్ కేన్సర్ పరీక్షలు నిర్వహించాలి.
- గుండె వ్యాధులకు సంబంధించి ఈసీజీ చికిత్సలు చేయాలి.
- మూత్రపిండాల పనితీరు పరీక్షలు నిర్వహించాలి.
- థైరాయిడ్ పరీక్ష, విటమిన్-డీ3 పరీక్ష చేపట్టాలి.
- రక్తంలో చక్కెర స్థాయి పరీక్షలు చేయాలి.
- అలాగే రక్తపోటు ఎలా ఉందో చూడాలి.
- రక్తంలో కాల్షియం స్థాయి పరీక్ష
- రక్తహీనత పరీక్ష
- రక్తంలో కొలెస్ట్రాల్‌ను పరీక్షించాలి.
- కంటి పరీక్షలు చేయాలి.
- దంతాల పరీక్షలు కూడా నిర్వహించాలి.

సక్రమంగా నిర్వహిస్తున్నాం



జిల్లాలో మహిళా మాస్టర్ హెల్త్ చెకప్ సమర్థవంతంగా నిర్వహిస్తున్నాం. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఈ కార్యక్రమం కొనసాగుతోంది. గ్రామీణ పరిధిలో మహిళలను గుర్తించి వారిని ఆసుపత్రికి తీసుకొచ్చి వివిధ వైద్య పరీక్షలు చేపడుతున్నాం. వారికి అవసరమైన వైద్య చికిత్సలు అందేలా చూస్తున్నాం.

- డాక్టర్ వరసుందరం (డీఎంహెచ్‌వో)

నీటి పొదుపు పాటించండి

▸▸ మంత్రులు సోమిరెడ్డి, నారాయణ ▸▸ అధికారులతో సమీక్ష

నెల్లూరు(కలెక్టరేట్) జనవరి 4: రైతులు పంటల సాగులో యాజమాన్య పద్ధతులు పాటిస్తూ సోమశిల నీటిని జాగ్రత్తగా వినియోగించాలని మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. గురువారం రాత్రి స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఆయన ఇరిగేషన్ అధికారులతో సమీక్షించారు. సోమశిల ప్రాజెక్టులో ప్రస్తుతం 37.56 టీఎంసీల నీరు నిల్వ ఉందని, ఇందులో డెడ్ స్టోరేజీ, మంచి నీటి వినియోగానికి పోను 25.6 టీఎంసీల నీటిని వినియోగించుకోగలమని అన్నారు. వాస్తవానికి ఈ సీజన్‌లో ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు అందించను 30.7 టీఎంసీల నీరు అవసరమని అన్నారు. 25.6 టీఎంసీల నీరు వినియోగించుకోను పోను ఇంకా ఐదు టీఎంసీల వరకు అవసరం ఉందన్నారు.

▸▸ మార్చి 31 వరకు నీటి విడుదల

ఈ సంవత్సరం మార్చి 31 వరకు సాగునీరు విడుదల చేయటం జరుగుతుందన్నారు. రైతులు ప్రతి నీటి బొట్టును జాగ్రత్తగా వినియోగించుకుని పంటలు పండించుకోవాలన్నారు.

▸▸ కనుపూరు కాలువ అంశమై

కనుపూరు కాలువకు సాగునీటి అంశమై మంత్రి నారాయణ, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ అనధికార మోటార్లు ఎన్ని ఉన్నాయని ఇరిగేషన్ అధికారులను ప్రశ్నించగా, వారు 2700 మోటార్లు ఉన్నట్లు వివరించారు. ఆరు బృందాల ద్వారా అనధికార మోటార్లను తొలగించామని ఇరిగేష్ ఈఈ కృష్ణమోహన్ వివరించారు. రెవెన్యూ, విద్యుత్, పోలీసు శాఖల సహకారంతో అనధికార మోటార్లను కట్టడి చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకు మంత్రులు సంతృప్తి వ్యక్తం చేస్తూ కనుపూరు కాలువ కింద 60వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందేలా చూడాలన్నారు. అనధికార మోటార్లు వినియోగిస్తున్న వారికి వారంలో 3 రోజులు సాగునీరు అందించాలని సూచించారు.

▸▸ సీఎం పర్యటనను విజయవంతం చేయాలి

ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని మంత్రులు కోరారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై అధికారులను వివరాలను అడిగి తెలుసుకొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ముత్యాలరాజు, ఎమ్మెల్సీ బీదరవిచంద్ర, ఎమ్మెల్యేలు కురుగొండ్ల రామకృష్ణ, పాశం సునీల్‌కుమార్, పోలంరెడ్డి శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అసభ్య ప్రవర్తనకు జైలు, జరిమానా

నెల్లూరు (లీగల్), జనవరి 4 : మహిళతో అసభ్యంగా ప్రవర్తించి దాడి చేశాడన్న కేసులో నేరం రుజువు కావడంతో నెల్లూరు సురేంద్ర అనే అతనికి రెండేళ్ల జైలు శిక్షతో పాటు రూ. వెయ్యి జరిమానా విధిస్తూ నెల్లూరు మొదటి తరగతి రైల్వే కోర్టు స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఎస్ అరుణశ్రీ గురువారం తీర్పు చెప్పారు. ముత్తుకూరు మండలం పిడతాపోలూరు గ్రామానికి చెందిన నెల్లూరు అనూషకు భర్త మృతిచెందడంతో ఇద్దరు పిల్లలతో ఒంటరిగా జీవిస్తోంది. దీంతో నిందితుడు నెల్లూరు సురేంద్ర ఆమెను లైంగిక వేధింపులకు గురిచేసేవాడు. ఈ నేపథ్యంలో 2016 ఫిబ్రవరి 28న అనూష ఇంటికి వెళుతుండగా సురేంద్ర అడ్డుకున్నాడు. ఆమెతో అసభ్యంగా ప్రవర్తించి కొట్టాడు. దీంతో బాధితురాలు ముత్తుకూరు పోలీసులకు ఫిర్యాదు చేసింది. విచారణలో నేరం రుజువు కావడంతో సురేంద్రకు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ కే కళావతి వాదించారు.

నకిలీ ఉద్యోగి పట్టివేత

వరికుంటపాడు, జనవరి 4: తాను విద్యుత్ శాఖకు చెందిన ఉద్యోగినని, జన్మభూమి కార్యక్రమానికి ప్రత్యేకంగా వచ్చానంటూ పలు గ్రామాల్లో మోసాలకు పాల్పడిన ఓ నకిలీ ఉద్యోగిని గురువారం రెగ్యులర్ విద్యుత్ ఉద్యోగులే పట్టుకున్నారు. విద్యుత్ శాఖ స్టిక్కరింగ్‌తో మోటార్ బైక్‌పై ఓ వ్యక్తి ఇటీవల గొల్లపల్లి ఎస్టీ కాలనీకి వెళ్లి తమ మీటర్ రీడింగ్ అధికంగా వస్తుందని, వెంటనే మార్చుకోవాలని, అందుకుగాను రూ.100 ఖర్చవుతుందని సూచించాడు. దీంతో ఇంటి యజమానులు చిల్లర లేదని రూ.500 ఇవ్వగా బజారుకు వెళ్లి తీసుకొస్తానని చెప్పి ఇంట్లో ఉన్న మీటర్‌తో సహా ఉడాయించాడు. అలాగే పాపన్నగారిపల్లిలో కూడా ఓ నివాసానికి వెళ్లి అలాంటి మాటలే చెప్పడంతో యజమానురాలు అతనితో కలిసి వరికుంటపాడు కార్యాలయానికి మోటార్ బైక్‌పై బయలుదేరడంతో మార్గమధ్యంలో ఆమెను వదిలి పరారయ్యాడు. తాజాగా బుధవారం అర్ధరాత్రి పెద్దిరెడ్డిపల్లి సబ్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న గొల్లపల్లి ప్రసాద్ వద్దకు వెళ్లి తాను జన్మభూమి కార్యక్రమానికి వచ్చిన ప్రత్యేకాధికారినంటూ పలు ప్రశ్నలతో దబాయించి వెళ్లాడు. అతని అచూకీ కోసం నిఘా వేసిన ఉద్యోగులు గురువారం నకిలీ స్టిక్కర్‌తో బైక్‌పై తిరుగుతుండగా తోటలచెరువుపల్లి వద్ద పట్టుకుని నిలదీశారు. పొంతన లేని సమాధానాలు చెబుతుండడంతో పోలీసులకు అప్పగించారు.

'విజయ' సహకార క్రెడిట్ సొసైటీ అధ్యక్షుడిగా కృష్ణమోహన్

నెల్లూరు (వ్యవసాయం) జనవరి 4 : విజయ డెయిరీ ఉద్యోగుల సహకార క్రెడిట్ సొసైటీ అధ్యక్షుడిగా గురువారం పీసీ కృష్ణమోహన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సొసైటీకి తొమ్మిది మంది డైరెక్టర్ల నియామకానికి ఈ నెల 3న నోటిఫికేషన్ ఇచ్చారు. ఒక్కొక్క నామినేషన్ మాత్రమే దాఖలు కావడంతో వారు ఏకగ్రీవమైనట్లు ప్రకటించారు. అధ్యక్షుడి స్థానానికి కృష్ణమోహన్ ఒక్కరే పోటీ చేయడంతో ఆయనను ఏకగ్రీవం చేశారు. డైరెక్టర్లుగా పీ మధుసూదన్‌రెడ్డి, ఎం దుర్గారావు, యూ శ్రీనివాసులు, ఎం పుల్లయ్య, ఎం వెంకటేశ్వర్లు, ఆర్ శ్రీరామమూర్తి, ఎం వీ నారాయణ, కే కోమలి ఎన్నికయ్యారు. వీరిని డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి అభినందించారు.



కృష్ణమోహన్‌ను అభినందిస్తున్న కొండ్రెడ్డి

12 నుంచి సంక్రాంతి సెలవులు

నెల్లూరు (క్యాంపస్), జనవరి 4 : అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సం క్రాంతి పండుగ సెలవులు ఈనెల 12వ తేదీ నుంచి ఇస్తున్నట్లు డీఈవో శామ్యూల్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 11వ తేదీ వరకు జన్మభూమి జరుగుతున్న దృష్ట్యా సెలవులు 12వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఉంటాయని, 21 ఆదివారం కావడంతో 22వ తేదీ నుంచి పాఠశాలలు పునః ప్రారంభమవుతాయని ఆయన తెలిపారు.

అవమానం తాళలేకే హత్య

లొంగిపోయిన నిందితుడు

రామాపురం(కోట), జనవరి 04 : కోట మండలం చిట్టేడు పంచాయతీ పరిధిలోని రామాపురంలో బుధవారం రాత్రి జరిగిన చిట్టేటి శ్రీనివాసులు హత్య కేసులో నిందితుడు పోలీసులకు లొంగిపోయాడు. మృతుడు శ్రీనివాసులు తన పెదతండ్రి కుమారుడైన చిట్టేటి చెంగయ్య భార్యతో నాలుగేళ్లుగా వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడు. ఈ విషయంలో పలుమార్లు హెచ్చరించినా వినకపోవడమే కాకుండా, భర్త ఎదురుగానే ఆమెతో సన్నిహితంగా వ్యవహరిస్తుండడంతోపాటు, పలుమార్లు హేళన చేస్తూ అవమానించేవాడు. ఈ వ్యవహారంతో నాలుగేళ్లుగా మానసికంగా చిత్రహింసలకు గురైన చెంగయ్య, అతనిని హత్య చేసేందుకు నిర్ణయించుకున్నాడు. కొద్ది రోజులుగా అతనిపై నిఘా ఉంచాడు. బుధవారం రాత్రి చిట్టేడులోని దుకాణంలో మద్యం సేవించి ఇంటికి వెళుతున్న శ్రీనివాసులును వెంబడించాడు. గ్రామం సమీపంలో ఆటో దిగి వెళుతున్న అతనిపై గొడ్డలితో దాడిచేసి హత్య చేసినట్లు నిందితుడు అంగీకరించినట్లు తెలిసింది. హత్య జరిగిన కొద్ది సేపటికే నిందితుడు స్వయంగా స్టేషన్‌కు వచ్చి లొంగిపోయి, వివరాలు వెల్లడించినట్లు సమాచారం. సీఐ సత్యనారాయణ, ఎస్సై కేవీ నారాయణరెడ్డి నిందితుడిని విచారిస్తున్నారు.



ప్రజాసేవలో ప్రభుత్వం విఫలం

ఏఎస్‌పేట, జనవరి 4: ప్రజలకు సేవలు అందించడంలో తెలుగుదేశం ప్రభుత్వం విఫలమైందని ఎమ్మెల్యే అన్నారు. గురువారం ఆయన మండలంలోని అబ్బాసాహెబ్‌పేటలో జరిగిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. వైసీపీ జెండాను ఆవిష్కరించారు. 2019 ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం తధ్యమన్నారు.

రాష్ట్రంలో సుభిక్ష పాలన

- ప్రతిపక్షం విమర్శలు అర్ధరహితం
- సత్తా ఉన్న నాయకుడు చంద్రబాబు
- మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ఆత్మకూరు, జనవరి 4: సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని, దీన్ని చూసి ఓర్వలేని ప్రతిపక్షం చేస్తున్న యాగీ అర్ధరహితమని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. గురువారం పడకండ్ల, వెన్నవాడలో జరిగిన గ్రామ సభల్లో ఆయన ప్రసంగించారు. అనంతరం గండ్లవీడులో ఆయన మాట్లాడుతూ వాస్తవాలు వక్రీకరించి అర్ధంలేని విమర్శలతో కేవలం మనుగడ కోసం ప్రతిపక్ష పార్టీ ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తోందన్నారు.. రాష్ట్ర విభజన అనంతరం లోటుబడ్జెట్ ఎన్నో ఒడిదుడుకులు ఉన్నప్పటికీ పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. ఎక్కడా లేని విధంగా కుటుంబ భద్రత లక్ష్యంగా చంద్రన్న బీమా అమలు చేస్తోందన్నారు. నదుల అనుసంధానంతో కరువు పీడిత ప్రాంతాలకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషి ప్రసంశనీయమన్నారు.



జన్మభూమి ప్రతిజ్ఞ చేయిస్తున్న మాజీ మంత్రి ఆరం రామనారాయణరెడ్డి

చెరువుల అభివృద్ధికి కృషి

మెట్టప్రాంతమైన ఆత్మకూరు నియోజకవర్గంలో చెరువుల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఆత్మకూరు మండలం గండ్లవీడు చెరువు కింద 2300 ఎకరాలుపైబడి ఆయకట్టు వర్షాభావం దృష్ట్యా బీడుగా మారిపోయిందన్నారు. అందుకే సోమశిల హైలెవల్‌కెనాల్ ద్వారా శాశ్వత ప్రాతిపదికన సోమశిల నీరు గండ్లవీడు చెరువుకు పారిండేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. తాత్కాలికంగా ఉత్తర కాలువ నుంచి ఎత్తిపోతల ద్వారా గండ్లవీడు చెరువుకు నీరు మళ్లించే దిశగా ఇంజనీరింగ్ అధికారులతో చర్చిస్తామన్నారు. బొటికర్లపాడు-వింజమూరు రోడ్డు పనులు, గండ్లవీడు చెరువును ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌డీసీసీబీ చైర్మన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి, ఏపీఐఐసీ చైర్మన్ కృష్ణయ్య, మాజీ ఎమ్మెల్యే కంచర్ల శ్రీహరినాయుడు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే పాలన

ప్రభుత్వం చేపట్టిన జన్మభూమి-మాఊరుతో పరిపాలనలో ప్రజలను భాగస్వామ్యులను చేయడమేనని ఎన్‌డీసీసీబీ చైర్మన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి, ఏపీఐఐసీ చైర్మన్ కృష్ణయ్య పేర్కొన్నారు. గురువారం వారు మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డితో కలిసి మండలంలోని పడకండ్ల, వెన్నవాడ గ్రామాల్లో నిర్వహించిన ఐదో విడత జన్మభూమిలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలకు ప్రభుత్వ పథకాలు నేరుగా అందించడానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. పేదలకు రేషన్‌కార్డులు, పింఛన్లు, తదితరాలు పంపిణీ చేస్తున్నామన్నారు.మెట్టప్రాంతమైన ఆత్మకూరు నియోజకవర్గం అభివృద్ధి ఆనం రామనారాయణరెడ్డితోనే సాధ్యపడిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంచర్ల శ్రీహరినాయుడు, ఆర్డీవో బాపిరెడ్డి, వివిధ శాఖల అధికారులు ప్రసంగించారు. అనంతరం ఆనం రామనారాయణ రెడ్డి లబ్ధిదారులకు చంద్రన్నకానుకలు, రుణ మాఫీ పత్రాలు, ఉపకారవేతనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొల్లి నరసపనాయుడు, ఇందూరు వెంకటరమణారెడ్డి, డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, కేతా విజయభాస్కర్‌రెడ్డి, సుంకర పెంచలచౌదరి, వాసిపల్లి మల్లిక్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రెజ్లింగ్ పోటీలకు రేవూరు విద్యార్థిని



అనంతసాగరం, జనవరి 4: మండలంలోని రేవూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న మమత జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికైంది. గత నెల కృష్ణా జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో మమత ప్రతిభ చాటి నేషనల్స్‌కు ఎంపికైంది. పాఠశాల పీడీ వెంకటకృష్ణతో ఢిల్లీలో జరుగుతున్న జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు వెళుతున్న సందర్భంగా హెచ్ఎం చల్లా శ్రీనివాసులు, ఉపాధ్యాయులు మమతను అభినందించారు.

మండల ఖాజీగా మహమ్మద్‌అలీ



అనంతసాగరం, జనవరి 4 : అనంతసాగరం మండల ముస్లిం ఖాజీగా షేక్ మసీద్ మహమ్మద్‌అలీ ఎంపికయ్యారు. జిల్లా ఖాజీ అహ్మద్ ఆదేశాల మేరకు అనంతసాగరం మండల ఖాజీగా ఎంపికైన మహమ్మద్‌అలీ మండలంలోని ముస్లిం సోదరులందరికీ న్యాయబద్ధంగా విధులు నిర్వహిస్తారని పేర్కొన్నారు. మహమ్మద్ అలీ ఎంపికపై స్థానిక ముస్లిం సోదరులు హర్షం ప్రకటించారు.

స్వచ్ఛ ఆత్మకూరు సాధనే లక్ష్యం

ఆత్మకూరు, జనవరి 4: స్వచ్ఛసర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు మున్సిపాలిటీకి మెరుగైన స్థానం కల్పించడమే లక్ష్యంగా మున్సిపల్ కార్మికులు రేయింబవళ్లు కృషి చేస్తున్నారని, అందుకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ వీ .శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆత్మగౌరవం దీక్షలో భాగంగా గురువారం ఆత్మకూరులో విద్యార్థులతో కలిసి ఆయన ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆరుబయట మలవిసర్జన మాన్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం 41 రోజుల పాటు ఆత్మగౌరవం దీక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రజలు చైతన్యవంతులై ఇంటింటా మరుగుదొడ్డి నిర్మించుకుని వినియోగించుకోవాలని కోరారు.



ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు

ప్రతి ఒక్కరూ 'మరుగు' వినియోగించాలి



ఏ.సాగరం :ఆత్మగౌరవం ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు



సంగం : చెంబులకు పాడెకట్టి ఊరేగిస్తున్న విద్యార్థులు

ఏఎస్‌పేట, జనవరి 4: ప్రతి ఒక్కరు మరుగుదొడ్డి వినియోగించాలని ఎంపీటీసీ షబ్బీర్, జడ్పీహైస్కూల్ హెచ్ఎం వెంకట్రావు తెలిపారు. గురువారం వారు ఏఎస్‌పేటలో ఆత్మగౌరవ దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ మండలాన్ని ఓడీఎఫ్‌గా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీ రఫీ తదితరులు పాల్గొన్నారు.

సంగం, జనవరి 4: స్థానిక నార్త్ పాఠశాల విద్యార్థులు గురువారం ఆత్మగౌరవ అవగాహన నిమిత్తం చెంబులకు పాడెకట్టి ఊరేగించారు. ప్రభుత్వం చేపట్టిన ఆత్మగౌరవ దీక్షలో భాగంగా మరుగుదొడ్ల వాడకంపై అవగాహన కల్పించేందుకు ఈ వినూత్న ప్రదర్శన చేపట్టామని వారు తెలిపారు. మరుగుదొడ్లు వాడ దాం అంటు వినాదాలు చేశారు. విద్యార్థుల ర్యాలీ గ్రామస్థులను ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

అనంతసాగరం, జనవరి 4: మండలంలోని చిలకలమర్రి, పాతదేవరాయపల్లి, రేవూరు, సంజీవనగరం, మంచాలపల్లి జంగాల కాలనీ, అనంతసాగరం హిందూ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా ఆత్మగౌరవం దీక్ష బ్యానర్లను చేబూని గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. ఆరుబయట మలవిసర్జన చేయరాదని, మరుగుదొడ్లను తప్పనిసరిగా వినియోగించాలని నినాదాలు చేశారు. ఆరుబయట మలవిసర్జన చేస్తే కలిగే అనర్థాలపై స్థానికులకు అవగాహన కల్పించారు.

ఈ పాస్...సాంకేతికత తుస్..తుస్

మనుబోలు, జనవరి 4: నిత్యావసర సరుకులు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ఈపాస్ విధానాన్ని అమలులోకి తీసుకువచ్చింది. డీలర్లు ప్రభుత్వం నుంచి అందే ప్రతి సరుకును ఈపాస్ యంత్రంలో నమోదైతేనే ప్రజలకు సరుకులు అందజేయాల్సి ఉంటుంది. మారుమూల గ్రామాల్లో ఈపాస్ యంత్రాలకు సాంకేతిక (సిగ్నల్స్) సమస్యలు ఉన్నాయి. ప్రతినెలా 1 నుంచి 15వ తేదీ వరకు డీలర్లు సిగ్నల్స్ కోసం ఈపాస్ యంత్రాలతో కుస్తీ పడుతుంటారు. గురువారం యాచవరంలో ఓ మహిళా డీలర్ ఈపాస్ యంత్రానికి సిగ్నల్స్ అందక నానా అవస్థలు పడుతోంది. యంత్రం తీసుకుని వీధులన్నీ తిరుగుతున్నా సిగ్నల్స్ అందలేదు. చివరికి ట్రాక్టర్ పరికరాలపైన ఉంచి సిగ్నల్స్ వస్తాయని వేచిచూసింది. క్షణంలోనే సిగ్నల్ రావడం. .అంతలోనే తుస్ మనడం..దీంతో కనీసం పది మందికి కూడా రోజుకు సరుకులు ఇవ్వలేకపోతున్నారు. ఇది ఒక్క యాచవరం డీలర్ పరిస్థితే కాదు. గ్రామీణ, మారుమాల గ్రామాల్లో ఉన్న డీలర్ల అవస్థలు ఇలానే ఉన్నాయి.



ఈపాస్ మిషన్‌కు సిగ్నల్స్ అందక డీలర్ అవస్థలు

ఆగని ఉత్తర కాలువ లీకేజీ

అనంతసాగరం, జనవరి 4: మండలంలోని గౌరవరం వద్ద బద్వేల్ ప్రధానరహదారి పక్కనే ఉత్తరకాలువ లీకేజీ కారణంగా నీరు వృథా అవుతోంది ఇటీవల ఆంధ్రజ్యోతిలో నీటి లీకేజిపై ప్రత్యేక కథనం వచ్చింది. దీంతో జలాశయం అధికారులు ఆ ప్రాంతంలో నామమాత్రంగా పొర్లుకట్టల ఎత్తు పెంచి మౌనం వహించారు. లీకేజి ఎక్కడి నుంచి వస్తోందన్న స్పష్టత అధికారులకు లేకపోవడంతో ఉత్తరకాలువ నుంచి కొనసాగుతున్న లీకేజీ నీరు పల్లవోలు వాగులోకి వెళుతోంది. సోమశిల జలాశయం నుంచి ఉత్తరకాలువకు ప్రస్తుతం 400 క్యూసెక్కుల ప్రవాహం కొనసాగుతోంది. ప్రతి నీటి చుక్కను సద్వినియోగం చేసుకునేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతున్నప్పటికీ అధికారుల నిర్వాకంతో అవి నిరుపయోగమవుతున్నాయని రైతులంటున్నారు.



ఉత్తరకాలువ నుంచి వచ్చిన లీకేజి నీరు

తెరవని గ్రంథాలయం

సంగం, జనవరి 4: మండలంలోని అన్నారెడ్డిపాళెంలో ఉన్న శాఖా గ్రంథాలయం లైబ్రియన్ రాకపోవడంతో మూడు నెలలుగా మూసే ఉంటోందని గ్రామస్థులు తెలిపారు.. ఇక్కడ లైబ్రియన్‌గా పనిచేస్తున్న సుబ్బారెడ్డి ఉద్యోగ విరమణ అనంతరం నెల్లూరుకు చెందిన జితేంద్రను లైబ్రియన్‌ను నియమించారు. ఆయన రెండు రోజులు మాత్రమే విధులకు హాజరయ్యారు.



టీడీపీ నేతకు గాయాలు

ఏఎస్‌పేట, జనవరి 4: మండలంలో బుధవారం నిర్వహించిన జన్మభూమి-మాఊరులో పాల్గొని కారులో వస్తున్న టీడీపీ మండల అధ్యక్షుడు మాల్యాద్రినాయుడు హసనాపురం సమీపంలో ఉత్తరకాలువ నిర్మాణం ప నులు జరుగుతున్న ప్రదేశంలో అదుపుతప్పి కారు బోల్తా కొట్టడంతో గాయపడ్డాడు. అతడిని వెంటనే నెల్లూరు సింహపురి వైద్యశాలకు తరలించారు. కారులో ప్రయాణిస్తున్న ఎంపీపీ ప్రభావతమ్మ, నాయకుడు నంది వివేకానందరెడ్డి స్వల్పగా గాయపడ్డారు. మాల్యాద్రినాయుని నేతలు ఆనం రామనారాయణరెడ్డి, కృష్ణయ్య, దనుంజయరెడ్డి గురువారం పరామర్శించారు.

మంద కృష్ణ అరెస్టు దారుణం

మర్రిపాడు, జనవరి 4: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగను తెలంగాణ ప్రభుత్వం అరెస్టు చేయడం దారుణమని మండల ఎమ్మార్పీఎస్ నాయకుడు చింతపల్లి మాదిగ గురువారం ఓ ప్రకటనలో ఖండించారు. తక్షణమే ఆయనను విడుదల చేయకుంటే మరో కురుక్షేత్రం జరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తిరుపతి మాదిగ, జయరాజ్ మాదిగ, మహేష్‌కుమార్ మాదిగ, చినవెంకటేశ్వర్లు మాదిగ స్థానిక కార్యకర్తలు, సానుభూతిపరులు తదితరులు పాల్గొన్నారు.

ఎంబీసీ రుణాలకు 11న ఇంటర్వ్యూలు

సంగం, జనవరి 4: మండలంలో ఎంబీసీ(మోస్ట్ బ్యాక్వాడ్ క్యాస్ట్) రుణ దరఖాస్తుదారులకు ఈ నెల 11వ తేదీన మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామని ఎంపీడీవో రఫిఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. నూరు శాతం రాయితీతో ప్రభుత్వం ఎంబీసీ లబ్ధిదారులకు రుణాలు ఇస్తోంది. ఈ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారు మీసేవ ద్వార పొందిన కుల ధ్రువీకరణ పత్రాలు తీసుకొని రావాలని ఆయన తెలిపారు.

అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వ లక్ష్యం

ఆత్మకూరు, జనవరి 4: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతోందని మున్సిపల్ కమిషనర్ వీ .శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని 18, 19, 20 వార్డులకు సంబంధించి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ రాగి వనమ్మ అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి-మాఊరు సభలో ఆయన ప్రసంగించారు. కుటుంబ, సమాజ వికాసానికి ఐదో విడత జన్మభూమిలో అధిక ప్రాధాన్యం ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ రాగి వనమ్మ, మున్సిపల్ కౌన్సిలర్లు, జన్మభూమికమిటీసభ్యులు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే అధికార యంత్రాంగం

ఆత్మకూరు నియోజకవర్గ జన్మభూమి-మాఊరు పరిశీలకుడు రామ్మోహన్‌రావు

సంగం, జనవరి 4: ప్రభుత్వం చేపట్టిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంతో అధికార యంత్రాంగం ప్రజల వద్దకే వస్తుందని కార్యక్రమం ఆత్మకూరు నియోజకవర్గ పరిశీలకులు, జిల్లా అటవీశాఖాధికారి రామ్మోహన్‌రావు పేర్కొన్నారు. గురువారం ఆయన మండలంలోని మక్తాపురం, పడమటిపాళెంలో జరిగిన కార్యక్రమాన్ని పరిశీలించారు. మక్తాపురం సభలో ఆయన మాట్లాడుతూ జన్మభూమిలో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేస్తున్నారన్నారన్నారు. దీనివల్ల సమస్యలు పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందన్నారు. అనంతరం మంజూరైన పట్టాదారు పాసుపుస్తకాలను ఆయన రైతులకు అందజేశారు. కొత్త రేషన్‌కార్డులు, సంక్రాంతి కానుకలు అబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఫిఖాన్, తహసీల్దారు షఫిమాలిక్, వివిధ శాఖల అధికారులు, ఆయా పంచాయతీల సర్పంచులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆత్మకూరు నియోజకవర్గ జన్మభూమి పరిశీలకుడు రామ్మోహన్‌రావు

నిరాశ చెందుతున్న ప్రజలు

మర్రిపాడు, జనవరి 4: మర్రిపాడు మండలంలో నిర్వహించే జన్మభూమి- మాఊరు సభలు ప్రజలు హాజరుకాక వెలవెలబోతున్నాయి. ఈ అనుభవం గురువారం మండల పరిధిలోని కంపసముద్రం, ఏపిలగుంట, పల్లవోలు పంచాయతీల్లో అధికారులు ఎదుర్కొన్నారు. అధికారులు అభివృద్ధి పథకాల జాబితాను చదువుతుంటే.. ఇవన్ని ఎందుకు పింఛన్లు, రేషన్‌కార్డులు ఇచ్చేదేమైనా ఉందా.. లేదా అని ప్రజలు ప్రశ్నించారు. చేసేదిలేక అధికారులు మిన్నకుండిపోయారు. అనంతరం లబ్ధిదారులకు సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, తహసీల్దారు పద్మావతి, డీటీ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

సర్పంచుల ఆగ్రహం

మర్రిపాడు తహసీల్దారు పద్మావతిపై జన్మభూమి సభలో సర్పంచులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కార్యాలయంలో సక్రమంగా ఉండకపోతుండగా ప్రజలకు సమస్యలు పరిష్కరించడంలేదని మండల ప్రత్యేక అధికారి సుబ్రమణ్యేశ్వరరెడ్డికి ఫిర్యాదు చేస్తున్నారు. మండలంలో భూ సమస్యల పరిష్కారానికి ఏలాంటి తీసుకోవడంలేదని ఆరోపిస్తున్నారు. మండల పరిధిలోని పడమటినాయుడుపల్లి, చుంచులూరు, ఇర్లపాడు, పొంగూరు, పల్లవోలు జన్మభూమి సభలకు తహసీల్దారు హాజరుకావడం లేదంటున్నారు.

అనంతసాగరం, జనవరి 4: రాష్ట్రప్రభుత్వం చేపడుతున్న జన్మభూమి-మాఊరు కార్యక్రమంతో స్థానిక సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని అనంతసాగరం ఎంపీడీవో ఐజాక్‌ప్రవీణ్, తహసీల్దారు చెంచుకృష్ణమ్మ తెలిపారు. మండలంలోని శంకరనగరం, రేవూరు, దేవరాయపల్లి బిట్-2 పంచాయతీల్లో గురువారం జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. చంద్రన్నకానుకలు పంపిణీ చేసి సమస్యలపై వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాల సర్పంచులు శాకమూరి వెంకటేశ్వర్లునాయుడు, పెంచలరెడ్డి, చల్లా పద్మమ్మ, టీడీపీ నేతలు చల్లా చంద్రశేఖరరెడ్డి, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

చేజర్ల, జనవరి 4: గ్రామాల్లోని సమస్యలు పరిష్కరించేందుకే జన్మభూమి-మాఊరు నిర్వహిస్తున్నట్లు అధికారులు, ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. గురువారం మండలంలోని బోడిపాడు, గొల్లపల్లి, తూర్పుకంభంపాడు గ్రామాల్లో వారు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవ చేసేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. నాయకులు సల్మాన్‌షరీన్, మోదేపల్లి నవకృష్ణచౌదరి పాల్గొన్నారు.

మభ్యపెట్టేందుకే జన్మభూమి

పేదలను మభ్యపెట్టేందుకే జన్మభూమి నిర్వహిస్తున్నారని వైసీపీ మండల నాయకులు కొమ్మి రమేష్‌నాయుడు ఆరోపించారు. గురువారం తూర్పుకంభంపాడు జన్మభూమి సభలో ఆయన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన అర్జీలకే ఇప్పటివరకు దిక్కులేదుకానీ మరలా అర్జీలు తీసుకోవడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సుధారాణి, ఎంపీడీవో మాణిక్యం, డిప్యూటీ తహసీల్దారు కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



చేజర్ల :తూర్పుకంభంపాడులో అధికారును నిలదీస్తున్న వైసీపీ నేతలు



ఏ.సాగరం :కొత్తపల్లిలో చంద్రన్న కానుకల పంపిణీ

పార్టీలకతీతంగా పని చేయండి : ఎమ్మెల్యే గౌతమ్‌రెడ్డి

ఏఎస్‌పేట, జనవరి 4: అధికారులు పార్టీలకతీతంగా పని చేయాలని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి గౌతమ్‌రెడ్డి ఆదేశించారు. గురువారం ఆయన ఏఎస్‌పేట మండలంలోని గుంపర్లపాడు గ్రామంలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రతి జన్మభూమిలోను పదే పదే సమస్యలపై అర్జీలు అందుతున్నాయేగాని వాటిని పరిష్కరించడంతో అధికారులు విఫలమవుతున్నారన్నారు. అర్హులకు సంక్షేమ పథకాలు అందించడంలో అధికారులు నిబద్ధతతో పని చేయాలన్నారు. అధికార పార్టీకి వత్తాసు పలకకుండా పార్టీలకతీతంగా అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు అందేలా అధికారులు చొరవ చూపాలన్నారు. పేదల ఇళ్లు, ఉపాధిహామీ కూలీలకు నగదు అందకపోవడం తదితర సమస్యలపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమణయ్య, స్పెషలాఫీసర్ నారాయణమ్మ, వైసీపీ నేతలు పందిళ్లపల్లి సుబ్బారెడ్డి, హజరత్తమ్మ, తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గౌతమ్‌రెడ్డి

మట్టి అక్రమ తరలింపు నిలిపివేత



మట్టి అక్రమ తవ్వకానికి వినియోగించిన యంత్రం

సంగం, జనవరి 4: మండలంలోని మక్తాపురం నుంచి మట్టి అక్రమ తరలింపును గురువారం సంగం పోలీసులు అడ్డుకున్నారు. ఇటీవల బుచ్చిరెడ్డిపాళెంకు చెందిన కొందరు దళారీలు అనుమతి లేకుండా ఇటుక బట్టీలకు మక్తాపురం నుంచి ఇష్టారాజ్యంగా మట్టి తరలిస్తున్నారు. దీనిపై ఈ నెల 1వ తేదీన ఆంధ్రజ్యోతిలో 'మధ్యవర్తులు బరితెగింపు' అనే కథనం వచ్చింది. దీంతో మట్టి అక్రమ తరలింపుపై నిఘా వేసిన ఎస్‌ఐ గురువారం మక్తాపురంలో ఒక ఎక్స్‌కవేటర్, ఐదు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని పోలీసుస్టేషన్‌కు తరలించారు. విచారించిన ఎస్‌ఐ వేణు ట్రాక్టర్లకు ఒక్క ట్రిప్పు మట్టికి మాత్రమే అనుమతి ఉండడంతో హెచ్చరించి వాహనాలను వదిలేశారు. అనుమతి లేకుండా తిరిగి మట్టి తరలిస్తే కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

జిల్లా ఎస్పీ	9440796300	డీఎస్పీ (డీటీసీ)	9440700090	రూరల్ డీఎస్పీ	9440796317	ఆత్మకూరు డీఎస్పీ	9440796389
ఏఎస్పీ (అడ్మిన్)	9440796301	డీఎస్పీ (ఎస్సీఎస్టీ సెల్-1)	9490439564	కావలి డీఎస్పీ	9440796333	సీఐడీ డీఎస్పీ	9440700896
ఏఎస్పీ (ఏఆర్)	9440796388	డీఎస్పీ (ఎస్సీఎస్టీ సెల్-2)	9491085279	గూడూరు డీఎస్పీ	9440796340	విజిలెన్స్ డీఎస్పీ	8008203302
ఓఎస్డీ (క్రైమ్స్)	9490619608	నగర డీఎస్పీ	9440796303				
స్పెషల్ బ్రాంచ్ (ఎస్‌బీ) డీఎస్పీ	9440796384	సీసీఎస్ డీఎస్పీ	9491081697				
డీఎస్పీ (ఏఆర్)	9440796377	ట్రాఫిక్ డీఎస్పీ	9491085280				
డీఎస్పీ (హోంగార్డ్స్)	9440794416	మహిళా స్టేషన్ డీఎస్పీ	9490439561				

నేరాలు - ఘోరాలు

సంక్షిప్తం

కనిపించకుండా పోయిన పెద్దిరాజు మృతదేహం చెరువులో లభ్యం

సంగం, జనవరి 4: మండలంలోని వంగల్లులో అదృశ్యమైన వ్యక్తి మృతదేహం గురువారం చెరువులో లభ్యమైయింది.



పెద్దిరాజు (ఫైల్)

గ్రామానికి చెందిన ముంగర పెద్దిరాజు (65) కొంత కాలంగా మతిస్థిమితం లేక తిరుగుతున్నాడు. ఈ క్రమంలో ఆయన 15 రోజుల కిందట కనిపించకుండా పోయాడు. అప్పటి నుంచి కుటుంబ సభ్యులు పెద్దిరాజు కోసం వెతకని చోటంటూ లేదు. అయినా ఫలితం లేకుండా పోయింది. గురువారం పశువుల కాపరులకు ఆ గ్రామ సమీపంలోని చెరువులో కుళ్లిపోయిన మృతదేహం కనిపించింది. వారు పెద్దిరాజు కుటుంబ సభ్యులకు తెలిపారు. ఘటనా ప్రదేశానికి వెళ్లిన కుటుంబ సభ్యులు. గుర్తు పట్టను వీలుకాని మృతదేహంపై ఉన్న నిక్కరు, చొక్కా ఆధారంగా పెద్దిరాజుగా నిర్ధారించారు. పెద్దిరాజుకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. పోలీసులకు ఎటువంటి సమాచారం అందలేదు.

ప్యాసింజర్ రైలులో గుర్తుతెలియని వృద్ధుడి మృతి



ప్యాసింజర్ రైలులో మృతి చెందిన వృద్ధుడు

సూళ్లూరుపేట, జనవరి 4: బిట్రగుంట నుంచి చెన్నై వెళ్తున్న ప్యాసింజర్ రైలులో గుర్తుతెలియని వృద్ధుడు మృతి చెంది ఉండటాన్ని సూళ్లూరుపేటలో రైల్వే పోలీసులు గుర్తించారు. గార్డు నుంచి 3వ కంపార్ట్‌మెంట్‌లో 70 ఏళ్ల వయస్సు కలిగిన వ్యక్తి మృతి చెంది ఉన్నట్లు ప్రయాణికులు రైల్వే పోలీసులకు తెలపడంతో మృతదేహాన్ని ప్లాట్‌ఫాంపైకి దించివేశారు. కాషాయరంగు చొక్కాపై తెల్లచొక్కా ధరించి ఉన్న వృద్ధుడు డ్రాయర్, పంచెలేకుండా మృతి చెంది ఉన్నాడు. దుప్పటి కప్పుకొని ఉన్న ఈ వృద్ధుడి వద్ద ఓ నల్ల బ్యాగు, చేతికర్ర ఉంది. తిరుపతి ఎస్వీఆర్ ఆసుపత్రికి చెందిన ప్రిస్కిప్షన్‌లో కృష్ణారెడ్డి అనే పేరు ఉండటాన్ని అతని బ్యాగులో పోలీసులు గుర్తించారు. రైల్వే ఎస్‌ఐ చెంచుకృష్ణయ్య మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.



సోషల్ మీడియాలో మీటూ క్యాంపైన్

మౌనం వీడారు.. గళమెత్తారు..

- లైంగిక వేధింపులపై చైతన్య స్వరం
- సోషల్ మీడియాలో మీ టూ క్యాంపెయిన్
- సెలబ్రిటీల నుంచి సామాన్యుల వరకు..
- చేదు అనుభవాలు పంచుకుంటున్న మహిళలు

నెల్లూరు (క్రైం) జనవరి 4 :

● ఆఫీసులో పనిచేస్తున్న యువతిని బాస్ మాట్లాడాలంటూ తన క్యాబిన్‌కు పిలిచాడు. ఏదైనా అర్జెంట్ పని ఉందేమోనని లోపలికి వెళ్లింది ఆ యువతి. కానీ అక్కడ సీన్ అలా లేదు. సంభాషణను డైవర్ట్ చేసి సాయంత్రం డిన్నర్‌కు వెళ్దామని ఆఫర్ చేస్తాడు. అంతటితో ఆగకుండా డిన్నర్ అయ్యాక ఏదైనా ప్రైవేట్ హౌస్‌కు పోదామని డిప్లొమాటిక్‌గా అడుగుతాడు. అతడి ఉద్దేశం అర్థమై, ఆత్మవంచన చేసుకోలేక మరునాడే ఉద్యోగం మానేసిందా యువతి.

● సెలవు రోజుల్లో అమ్మా, నాన్న ఊరికి వెళ్లారు. సాయంత్రానికి రారు. ఇంట్లో ఉన్న మైనర్ బాలిక టీవీ చూస్తుంది. అంతలో పక్కింటి అన్నయ్య ఇంట్లోకి వచ్చాడు. మాటలు కలుపుతూ దగ్గరగా వచ్చి సోఫాలో కూర్చున్నాడు. అక్కడా ఇక్కడా చేతులు వేసి అసభ్యంగా ప్రవర్తించసాగాడు. గట్టిగా అరుద్దామన్నా, ఎవరినైనా పిలుద్దామన్నా ఇంట్లో ఎవరూ లేరు. పైగా ఈ విషయం ఎవరికైనా చెప్తే చంపేస్తానని పక్కింటి అన్నయ్య గట్టిగా బెదిరించాడు..

● ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం పూర్తి చేసుకుని ఇంటికి త్వరగా వెళ్లేందుకు రద్దీగా ఉన్న బస్సు ఎక్కింది. బస్సు వెళుతున్న సమయంలో ఎవరో వెనుకనుంచి నడుముపై చేయివేసి నిమరసాగాడు. తేరుకుని తలతిప్పే లోపు తప్పుకుని పక్కకు వెళ్లిపోయాడు. ఒక్కసారిగా ఆవేశం వచ్చి అతని చొక్కా పట్టుకుని చెంప చెళ్లుమనిపించింది. కానీ మనసులో గాయం మాత్రం అలాగే ఉండిపోయింది.

ఇలా.. ఒక్కో మహిళది ఒక్కో కథ.. ఒక్కో వ్యథ. కదిపితే చాలు కలత చెందిన క్షణాలు, మునిపంటి బిగువున దాగి ఉన్న చేదు అనుభవాలు. బడిలో టీచర్ల ముసుగులో, గుడిలో భక్తుల ముసుగులో, ఇంట్లో బంధువుల ముసుగులో, వీధిలో పక్కింటి వాళ్ల ముసుగులో, ఆఫీసులో సహోద్యోగుల ముసుగులో ఎవరో ఒకరు.. ఎపుడో అపుడు ఏదో ఒక పద్ధతిలో బాలికలు, మహిళలను వేధిస్తూనే ఉన్నారు. లైంగిక లక్ష్యాలతో వెంటాడుతున్నారు. ఇంకెంతకాలం భరించాలన్న ప్రశ్నతో మొదలైన ఉద్యమమే 'మీ టూ'. ఇది క్రమేపీ ప్రపంచ వ్యాప్తమైంది. ట్విట్టర్, ఫేస్‌బుక్‌లలో లక్షలాదిమంది మహిళలు తమ సొంత అనుభవాల్ని పంచుకుంటున్నారు. కొందరు ఎవరు తమపట్ల అసభ్యంగా ప్రవర్తించారో వివరాలను సైతం వెల్లడిస్తున్నారు. లైంగిక వేధింపులకు పాల్పడే వాళ్లలో ఎక్కువగా తెలిసిన వాళ్లే కావడం గమనార్హం. అన్నయ్యలు, మామయ్యలు, ఆఫీస్‌లో బాస్‌లు, స్నేహితులు.. ఇలా దగ్గర వాళ్లనుంచే చేదు అనుభవం ఎదురైనట్లు పలువురు మహిళలు మీ టూ స్టేటస్‌లో పోస్ట్ చేస్తున్నారు.

లక్షలాదిమంది మహిళలు...

ఒకరు కాదు. ఇద్దరు కాదు లక్షలాదిమంది మహిళలు తమ విషాద గాథల్ని వినిపిస్తున్నారిప్పుడు. మౌనంగా భరించిన భాధల్ని, కలత చెందిన క్షణాలను గుర్తు చేసుకుంటున్నారు. లైంగిక వేధింపులపై ప్రపంచం వ్యక్తం చేస్తున్న ఆగ్రహమే ఇది.. సోషల్ మీడియాలో మీటూ ట్రెండ్ ఇప్పుడు ఉద్యమంలా మారింది. హాలీవుడ్ స్టార్స్ నుంచి రాజకీయ నాయకుల వరకు ప్రతి ఒక్కరూ తమ జీవితంలో వేధనభరిత సందర్భాలను వెల్లడిస్తున్నారు. ఆఫీస్‌లో బాస్ చూపుల గురించి, సన్నిహితుల ప్రవర్తన గురించి, బహిరంగ ప్రదేశాల్లో ఎదురైన అనుభవాలను పంచుకుంటున్నారు. తాజాగా గజల్ గాయకుడు శ్రీనివాస్‌ను కటకటాల వెనక్కి పంపిన యువతి ఈ ఉద్యమాలనుంచే స్ఫూర్తి పొందారు. అదే విధంగా వేధింపులు ఎదుర్కొంటున్న యువతులు, మహిళలు ధైర్యంగా ముందుకు వస్తే ఈ తరహా ఆగడాలకు అడ్డుకట్ట పడగలదు అంటున్నారు పోలీసులు, సామాజికవేత్తలు.

వెలుగుచూస్తున్న విషాద ఘటనలు

ఇప్పటిదాకా తాము చవిచూసిన విషాద ఘటనలను కూడా బాహాటంగానే పంచుకుంటున్నారు. ఆగ్రహాన్ని, ఆవేదనను పంచుకునేందు ప్రతిసారీ ఏదో ఒక వేదిక ఏదో ఒక రూపంలో ఆవిష్కరిస్తూ ఉంటుంది. ఈ సారి అది మీటూ రూపంలో వచ్చింది. సోషల్ మీడియాలో ఓ ప్రభంజనమైంది. ప్రముఖ హాలీవుడ్ నటి ఆలిసామిలానో మీటూ అంటూ చేసిన ట్వీట్ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. హాలీవుడ్ నిర్మాత హార్వే వైన్‌స్టీన్ లైంగిక వేధింపులను ప్రస్తావిస్తూ చేసిన ట్వీట్‌కు అనూహ్యామైన స్పందన లభించింది. మహిళలపై జరుగుతున్న వేధింపులు, అత్యాచారాలకు వ్యతిరేకంగా గళమెత్తాలని ఆమె ఇచ్చిన పిలుపునకు సెలబ్రిటీలు నుంచి సామాన్యుల వరకు లక్షలాదిమంది స్పందిస్తున్నారు. చీకట్లో మగ్గిపోయిన ఎంతోమంది మహిళల ఆవేదనలను వెలికితీసే అవకాశమిచ్చిన మీటూ ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో ఓ ట్రెండ్‌గా నిలిచింది.

ఇద్దరు రైతుల మృతి

- రెండు గ్రామాల్లో విషాదం



అంకులయ్య మృతదేహం

నాయుడుపేట రూరల్, జనవరి 4: నాయుడుపేట, పెళ్లకూరు మండలాల్లో ఇద్దరు రైతులు మృతి చెందారు. వీరి మృతితో ఆ రెండు గ్రామాల్లో విషాదం అలుముకుంది. నాయుడుపేట మండలం గొట్టిప్రోలు పంచాయతీ రాచర్లవారికండ్రిగ గ్రామానికి చెందిన రైతు ఎం. అంకులయ్య (52) గురువారం మృతి చెందాడు. ఈయన గ్రామంలో 5 ఎకరాల్లో వరి పైరు సాగు చేశాడు. వర్షాభావం కారణంగా చెరువులో నీరు అయిపోవడంతో 5 ఎకరాల్లో వరిపైరు ఎండి పోయింది. దీంతో మానసికంగా కృంగిపోయిన ఆయనకు తలలో నరాలు చిట్లిపోయి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.



బడేసాహెబ్ (ఫైల్)

బావిలో పడి..

పెళ్లకూరు, జనవరి 4: మండలంలోని పునబాక గ్రామానికి చెందిన రైతు షేక్. బడే సాహెబ్ (54) ప్రమాదవశాత్తు బావిలోపడి మృతి చెందాడు. వరిపైరుకు బుధవారం రాత్రి సాగునీరు పెట్టేందుకు పొలాల్లోకి వెళ్లిన ఈయన ప్రమాదవశాత్తు పొలం పక్కన ఉన్న బావిలో పడి మృతి చెందాడు. గురువారం ఇరుగుపొరుగు రైతు లు ఆయన మృతదేహాన్ని గుర్తించి కుటుంబసభ్యులకు తెలియజేశారు. ఆయన మృతితో వారి కుటుంబంలో విషాదం అలుముకుంది.

ఫేక్ ఫేస్‌బుక్ అకౌంట్ ద్వారా తప్పుడు ప్రచారం

- ఐటీ యాక్టు కేసు నమోదు

కావలి(క్రైం), జనవరి 4: కావలి వైకుంఠపురానికి చెందిన గుంజి ప్రసన్న కుమార్‌పై ఫేక్ ఫేస్‌బుక్ అకౌంట్ క్రియే ట్ చేసి తప్పుడు ప్రచారం చేసినందుకు ఐటీ యాక్టు కేసు నమోదు చేసినట్లు రెండో పట్టణ ఎస్‌ఐ చల్లా వాసు తెలిపారు. ఎస్‌ఐ తెలిపిన వివరాల మేరకు వైకుంఠపురానికి చెందిన వింతా శ్రీనివాసులు రెడ్డి ఫోటోతో రాజ్ పేరుతో ఫేస్‌బుక్ అకౌంట్‌లో 1వ పట్టణ సీఐ పై ఆరోపణలు ప్రచారమవుతున్నాయి. దీంతో పోలీసులు శ్రీనివాసులు రెడ్డిని విచారించగా ఆ నెంబరు తనదికాదని తెలుపడంతో విచారణలో ఆ నెంబరు గుంజి ప్రసన్నకుమార్‌దిగా తేలింది. ఈ విషయమై శ్రీనువాసులురెడ్డి 2వ పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఫేక్ ఫేస్‌బుక్ అకౌంట్ క్రియేట్ చేసిన గుంజి ప్రసన్నకుమార్ పరారీలో ఉన్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

పూడిపర్తిలో వివాహిత ఆత్మహత్య

వెంకటాచలం. జనవరి 4: కుటుంబ కలహాల కారణంగా వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన పూడిపర్తి గ్రామంలో గురువారం జరిగింది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మండలంలోని ఎగువమిట్ట గ్రామానికి చెందిన గౌతమి అనే యువతికి పూడిపర్తికి చెందిన అన్నం గంగాధర్‌తో ఏడాదిన్నర క్రితం వివాహం జరిగింది. అయితే భర్త, అత్తతో ఉన్న విభేదాల కారణంగా ఆమె గురువారం ఇంట్లోని ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. భర్త, అత్త వేధింపుల వల్లనే తమ కుమార్తె ఆత్మహత్యకు పాల్పడిందని మృతురాలి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉరేసుకుని యువకుడు..

తోటపల్లిగూడూరు, జనవరి 4 : కుటుంబంలో తల్లిదండ్రులు మదలించారన్న కారణంతో ఓ యువకుడు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన మండలంలోని వరకవిపూడి పంచాయతీ శివరామపురం గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు గ్రామానికి చెందిన పేడూరు గణేష్ (19) తల్లిదండ్రుల మాట వినకుండా తిరుగుతుండడంతో వారు గురువారం ఉదయం మందలించారు. దీంతో మనస్థాపానికి గురైన గణేష్ ఉదయాన్నే తన పని చేస్తున్న రొయ్యల చెరువు వద్ద ఉరి వేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఇది గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం నగరంలోని నారాయణ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ గణేష్ మృతి చెందాడు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

అదుపు తప్పి చెట్టును ఢీ కొన్న వ్యాను ● ప్రాణాపాయ స్థితిలో డ్రైవరు

బుచ్చిరెడ్డిపాళెం రూరల్, జనవరి 4 : మండలంలోని బుచ్చి, జొన్నవాడ మార్గంలో ఆకు కూరలు రవాణా చేసే ఓ వ్యాను అదుపు తప్పి చెట్టును ఢీ కొనడంతో డ్రైవర్‌కు తీవ్ర గాయాలైన సంఘటన గురువారం వేకువ జామున చోటు చేసుకుంది. బుచ్చి నుంచి నెల్లూరుకు కొత్తిమెర లోడుతో వెళ్తున్న ఓ మిని వ్యాన్ సాల్మాన్‌పురం సమీపంలోకి వచ్చే సరికి అదుపుతప్పి చెట్టును ఢీ కొంది. ఈ సంఘటనలో ఆ వ్యాను ముందుభాగం నుజ్జవగా డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వ్యానులో ప్రయాణించే పలువురికి స్వల్పగాయాలు కాగా వారిని చికిత్స నిమిత్తం నెల్లూరుకు తరలించారు. ఈ సంఘటనపై వివరాలు తెలియాల్సి ఉందని ఎస్‌ఐ నాగశివారెడ్డి తెలిపారు.

సీఎం సభకు ముమ్మర ఏర్పాట్లు

» విజయవంతానికి నేతల కసరత్తు
» బందోబస్తులో పోలీసు అధికారులు నిమగ్నం
» కోడూరుపాడు వద్ద పండుగ సందడి

కోడూరుపాడు (నెల్లూరురూరల్) జనవరి 4 : సీఎం చంద్రబాబు జిల్లా పర్యటన నేపథ్యంలో అధికార పార్టీనేతలు, అధికారుల్లో హడావుడి మొదలైంది. రేపు జన్మభూమి సభకు నెల్లూరురూరల్ ప్రాంతం కోడూరు పాడుకు విచ్చేస్తున్న క్రమంలో జన సమీకరణపై నేతలు దృష్టి సారించగా, బందోబస్తుకు అధికారులు మల్లగుల్లాలుపడుతున్నారు. నవ్యాంధ్ర రాజధాని నుంచి నేరుగా నెల్లూరుకు విచ్చేయనున్న సీఎం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం జన్మ భూమి సభకు హాజరవుతారు.. నెల్లూరు నుంచి 10 కి.మీ దూరానుండే కోడూరుపాడుకు సీఎం రాక ఖరారు కావడంతో జిల్లా యంత్రాంగం పరుగులు తీస్తోంది. గురువారం కలెక్టర్ ముత్యాలరాజు, ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ, జేసీ ఇంతియాజ్, మాజీ మంత్రి ఆదాల ప్రభాకర్‌రెడ్డి సభ స్థలిని పరిశీలించారు. వేదిక ఏర్పాటు, జనాభ కూర్చునే ప్రాంతాలను ప్రత్యక్షంగా వీక్షించారు. స్టాల్స్ నిర్వహణ, వాహన పార్కింగ్, హెలి ప్యాడ్ తదితర అంశాలు, జన్మభూమిలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత శాఖలను ఆదేశించారు.


కోడూరుపాడులో పర్యటిస్తున్న జేసీ, ఆర్డీవో


ఆర్డీవో హరిత వద్ద వివరాలు తెలుసుకుంటున్న మాజీ మంత్రి ఆదాల

జన సమీకరణ

నియోజకవర్గంలో సభ నిర్వహిస్తున్నందున అధి కార పార్టీ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్న ఆదాల ప్రభాక ర్‌రెడ్డి భారీగా జనసమీకరణ చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. రూరల్‌లో విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, నెల్లూరు నగరం నుంచి మంత్రి నారాయణ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నారు.

సీఎం పర్యటన ఖరారు

నెల్లూరు(కలెక్టరేట్), జనవరి 4 : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం నెల్లూరుకు వస్తున్నారు. ఆయన పర్యటన ఖరారైంది. ఆ రోజు మధ్యాహ్నం 12 గంటలకు రేణిగుంటలో బయలుదేరి 12.30 గంటలకు నెల్లూరు చేరుకుంటారు. 12.30 నుంచి 1 గంట మధ్య వెంకటా చలం మండలంలోని కాకుటూరులో నిర్మించిన విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ భవనాలను ప్రారంభిస్తారు. అక్కడ నుంచి బయలుదేరి మధ్యాహ్నం 1.30 గంటలకు నెల్లూరు రూరల్ మండలంలోని కోడూరు పాడుకు చేరుకుంటారు. 1.30 నుంచి 2 గంటల మధ్య ఆ గ్రామంలో ఏర్పాటు చేసిన సంక్రాంతి సంబరాల స్టాల్స్‌ను పరిశీలిస్తారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి 4.30 గంటల మధ్య ఆ గ్రామంలో జన్మ భూమి-మా ఊరు కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 4.45 గంటలకు ఆ గ్రామం నుంచి రేణిగుంటకు బయలుదేరి వెళతారు. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

సంక్షేమ ఫలాలు అందిస్తుంటే విమర్శలా?

» జన్మభూమిలో మంత్రి సోమిరెడ్డి


తాళ్లపూడి సభలో మాట్లాడుతున్న మంత్రి సోమిరెడ్డి

ముత్తుకూరు, జనవరి4: రాష్ట్ర ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్నా ప్రతిపక్షం అర్థంలేని విమర్శలు చేయడం సరికాదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ముత్తుకూరు మండలం తాళ్లపూడి, మామిడిపూడిలో గురువారం జరిగిన జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ వైఖరిపై మండిపడ్డారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా ప్రజలకు మెరుగైన జీవనం కల్పించే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో టీడీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. యుద్ధ ప్రాతిపదికన ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు ప్రయోజనం కల్పించే దిశగా పనిచేస్తున్నామన్నారు. ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలను అందిస్తున్నా, ప్రతిపక్షం అవాస్తవ విమర్శలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం శోచనీయమన్నారు. సద్విమర్శలతో అభివృద్ధికి సహకరించాల్సిన ప్రతిపక్షం అభివృద్ధి నిరోధకులుగా మారుతున్నారని అసహనం వ్యక్తం చేశారు.

అభివృద్ధి పేరుతో సహజత్వాన్ని దెబ్బతీయొద్దు

» నేలపట్టును సందర్శించిన ఎమ్మెల్సీ విఠపు


పక్షులను వీక్షిస్తున్న ఎమ్మెల్సీ విఠపు

దొరవారిసత్రం, జనవరి 4: నేలపట్టు పక్షుల కేంద్రంలో సహజత్వం దెబ్బతినకుండా అభివృద్ధి పనులు చేపట్టాలని తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం కోరారు. గురువారం ఆయన నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రాన్ని సందర్శించారు. పక్షుల విడిది, అక్కడ పరిసరాలను సందర్శించిన ఆయన స్థానిక రేంజర్ రామకొండారెడ్డితో మాట్లాడారు. నేలపట్టుకు ఒకప్పుడు వేల సంఖ్యలో పక్షులు వచ్చేవని, ఇప్పుడు తగ్గినట్లు తెలిపారు. పక్షుల సంఖ్య ఏడాది కేడాది తగ్గడానికి అభివృద్ధి పేరుతో సహజత్వాన్ని దెబ్బతీయడమే అందుకు కారణమన్నారు. సహజ పర్యావరణం దెబ్బతినకుండా అభివృద్ధి చేయాలని అధికారులకు సూచించారు. అలాగే పులికాట్ ముఖద్వారాల పూడికతీత జరిగితే చేపల వృద్ధి విపరీతంగా పెరుగుతుందని, అప్పుడు పక్షులు రాక మరింత పెరుగుతుందన్నారు. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేయాల్సిన పరిస్థితి ఉందని పేర్కొన్నారు. ఆయన వెంట స్థానిక యూటీఎఫ్ నాయకులు కె.సుబ్బారావు, రాఘయ్య ఉన్నారు.

త్వరలో ముస్లింలకు తీపి కబురు

» రంజాన్ నాటికి షాదీఖానా నిర్మాణం పూర్తి
» పేదలందరికీ ఇళ్లు
» జన్మభూమి సభలో మంత్రి నారాయణ

నెల్లూరు, జనవరి 4 (ఆంధ్రజ్యోతి) : నెల్లూరులోని ముస్లింలకు ఏదైనా చేయాలని ఉందని, త్వరలోనే ఇందుకు కార్యాచరణను రూపొందించి అమలు చేస్తామని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ ప్రకటించారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ముస్లింల అభ్యున్నతి పెద్ద పీట వేస్తోందని తెలిపారు. నగరంలోని 43వ డివిజన్ కోటమిట్ట షాదీ మంజిల్‌లో గురువారం జన్మభూమి కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి నారాయణ మాట్లాడుతూ రంజాన్ నాటికి షాదీఖానా నిర్మాణాన్ని పూర్తి చేస్తామని చెప్పారు. ముస్లింలలో పేద పిల్లల చదువుల కోసం నెల్లూరులో ఓ హైస్కూల్, కాలేజిని ఏర్పాటు చేసే ఆలోచన చేస్తున్నట్లు మంత్రి నారాయణ వెల్లడించారు. జిల్లాకు అత్యధికంగా 74 వేల ఇళ్లు మంజూరు చేశామని,


ప్రసంగిస్తున్న మంత్రి పొంగూరు నారాయణ


మాట్లాడుతున్న మేయర్ అబ్దుల్ అజీజ్

అందులో ఒక్క నెల్లూరు నగరానికి 42 వేల ఇళ్ల కేటాయించినట్లు చెప్పారు. ఇళ్లు లేని పేదవాడు ఉండకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. రెండేళ్ల పట్టణాలన్నీ ఓడీఎఫ్‌గా చేయడం ఒక చరిత్ర అని ఆయన తెలిపారు. ఎమ్మెల్సీ టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నది తెలుగుదేశం ప్రభుత్వమని పేర్కొన్నారు. అనంతరం నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నగర ఇన్‌చార్జి ముంగమూరు శ్రీధర్‌కృష్ణారెడ్డి, మేయర్ అబ్దుల్ అజీజ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తాళ్లపాక అనురాధ, జీజీహెచ్ అభివృద్ధి కమిటీ చైర్మన్ చాట్ల నరసింహారావు తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా కొత్తగా నిర్మించబోయే షాదీఖానా నమూనాను మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ అలీంబాషా, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు, మైథిలి మనోహర్‌రెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మల్లి నిర్మల, జిల్లా మహిళా అధ్యక్షురాలు ముప్పాళ్ల విజేత, మైనారిటీ సెల్ అధ్యక్షుడు మెయినుద్దీన్, అంచూరు శ్రీనివాసులునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

పక్షుల పండుగను విజయవంతం చేయండి

» కవి సమ్మేళనంలో జేసీ ఇంతియాజ్

నెల్లూరు (సాంస్కృతిక ప్రతినిధి), జనవరి 4 : జిల్లాలో జరిగే పక్షుల పండుగను విజయవంతం చేసేందుకు సాహితీవేత్తలు, కవులు, కళాకారులు కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ ఇంతియాజ్ అహ్మద్ పిలుపునిచ్చారు. గురువారం జడ్పీ పాత సమావేశ మందిరంలో జిల్లా సాంస్కృతిక శాఖ, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో కవి సమ్మేళనం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జేసీ మాట్లాడుతూ కవుల వలనే ఈ కార్యక్రమం విస్తృతంగా పరాయి రాష్ట్రాలకు చేరుతుందన్నారు. సూళ్లూరుపేటలో కవితోత్సవం పేరుతో పలు భాషల కవులతో సమ్మేళనం ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ అధికారి నాగభూషణం, డాక్టర్ ఈదూరు సుధాకర్, ఆచార్య ఆదిత్య, పాటూరు అన్నపూర్ణ, చిన్ని నారాయణ రావు, గుండాల నరేంద్రబాబు, అవ్వారు శ్రీహరిబాబు, గోవిందరాజుల సుభద్రాదేవి, మోపూరు పెంచలనరసింహం, మాటేటి రత్నప్రసాద్, వేటూరి నాగేంద్ర, దగ్గుమాటి పద్మాకర్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు చేయాలి


మాట్లాడుతున్న శేఖర్‌రావు

నెల్లూరు(కలెక్టరేట్), జనవరి 4 : సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పింఛను పద్ధతి అమలు చేయాలని ఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శేఖర్‌రావు డిమాండ్ చేశారు. సీపీఎస్ రద్దు కోసం నెల్లూరులోని ఎన్జీవో భవన్‌లో గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సీపీఎస్ రద్దు కోరుతూ జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఫిబ్రవరి 10 నుంచి జిల్లా వ్యాప్తంగా ధర్నా, నిరసనలు జరుగుతాయని చెప్పారు. ఈ సమావేశంలో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి వై రమణారెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి మన్నేపల్లి పెంచలరావు తదితరులు పాల్గొన్నారు.

వేస్ట్ మేనేజ్‌మెంటు పరిశ్రమ స్థాపనకు వ్యతిరేకంగా ఆందోళన

» బొజ్జనపల్లిలో జన్మభూమి బహిష్కరణ

బొజ్జనపల్లి (రాపూరు) జనవరి 4: వేస్ట్ మేనేజ్‌మెంటు పరిశ్రమ ఏర్పాటు యత్నాలకు నిరసనగా బొజ్జనపల్లి గ్రామస్థులు జన్మభూమి గ్రామసభను బహిష్కరించారు. గురువారం కార్యక్రమం నిర్వహణకు తహసీల్దార్ తదితర అధికారులు గ్రామానికి వచ్చారన్న విషయం తెలుసుకున్న బొజ్జనపల్లి, రావిగుంటపల్లి, పులిగిలపాడు, వీరాయపాళెం గ్రామాలకు చెందిన ప్రజలు అక్కడికి చేరుకుని ప్రజల ప్రాణాలు తీసే పరిశ్రమ ఏర్పాటుచేయవద్దని చెబుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. గ్రామసభ వద్ద నిరసన తెలియజేస్తూ నినాదాలు చేశారు. దాంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు, అటవీ అధికారులు రంగ ప్రవేశం చేసి ప్రజలకు సర్దిచెప్పడంతో వారు శాంతించారు. అనంతరం అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు గ్రామసభ నిర్వహించారు. తహసీల్దార్ అనూరాధ, టీడీపీ మండల అధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర్లురెడ్డి, మండల వైస్ ప్రెసిడెంటు పి.రత్నం, ఏఎంసీ చైర్మన్ రమణయ్య, సర్పంచు పెంచల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.


జన్మభూమి-మా ఊరు గ్రామసభ బహిష్కరించి ఆందోళన చేస్తున్న గ్రామస్థులు


ప్రదర్శనలో ఏర్పాటు చేసిన నమూనాలు


నమూనాలను తిలకిస్తున్న జ్యూరీ కమిటీ సభ్యులు

వైజ్ఞానిక ప్రదర్శనకు అనూహ్య స్పందన

- ప్రదర్శన తిలకించేందుకు విద్యార్థుల బారులు
- జ్యూరీ కమిటీ నమూనాల పరిశీలన
- సైన్స్‌పై అవగాహన కల్పించిన శాస్త్రవేత్తలు
- నేటితో కార్యక్రమం ముగింపు



నెల్లూరు (క్యాంపస్), జనవరి 4: పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ రాష్ట్రస్థాయి బాలల వైజ్ఞానిక, గణిత , పర్యావరణ ప్రదర్శనకు అనూహ్య స్పందన లభించింది. నగరంలోని సెయింట్ జాన్స్ పాఠశాలలో జరుగుతున్న ఈ ప్రదర్శనను గురువారం వేలమంది విద్యార్థులు సందర్శించారు. నెల్లూరు తోపాటు కావలి డివిజన్‌కు చెందిన ప్రభుత్వ, ప్రైవేటు ప్రాథమిక, హైస్కూళ్ల విద్యార్థులు అధిక సంఖ్యలో ప్రదర్శనకు తరలి వచ్చి నమూనాలను పరిశీలించారు. వాటి గురించి క్షుణ్ణంగా తెలుసుకున్నారు. శుక్రవారంతో ఈ ప్రదర్శన ముగియనుంది.

● జ్యూరీ కమిటీ పరిశీలన

రాష్ట్ర వ్యాప్తంగా 11 జిల్లాల నుంచి తరలి వచ్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రదర్శనలో ఉంచిన 198 నమూనాలను రాష్ట్ర పరిశీలకులు మువ్వా రామలింగం, ఎంఈఎస్ లక్ష్మీహాట్స్, వనజాక్షిలతోపాటు 12 మందితో కూడిన జ్యూరీ కమిటీ సభ్యులు పరిశీలించారు. నమూనాలకు శాస్త్రీయ సూత్రం, సమాజానికి ఉపయోగపడేలా ఉందా.. లేదా ? తక్కువ ఖర్చుతో తయారు చేశారా..., నమూనాలో నాణ్యత ఉందా..? విద్యార్థి తన ప్రదర్శన గురించి ఏ విధంగా వివరిస్తున్నాడు..? ఇలా పలు విషయాలను దృష్టిలో ఉంచుకుని నమూనాలను పరిశీలించారు. జాతీయ స్థాయికి ఈ 198 నమూనాలలో నుంచి 50 నమూనాలను ఎంపిక చేయనున్నారు.

● సైన్స్ గురించి శాస్త్రవేత్తల బోధన

ప్రదర్శనలో ముఖ్య అతిథిగా ప్రముఖ శాస్త్రవేత్త, భారత రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ డైరెక్టర్ కంభంపాటి సుబ్బరాయవరప్రసాద్ పాల్గొన్నారు. ఆయన ప్రదర్శనను చూసేందుకు వచ్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులకు సైన్స్ గురించి వివరించారు. గతంలో ఇతర దేశాల నుంచి టెక్నాలజీలను దిగుమతి చేసుకునే వారమని, ఇప్పుడు ఇజ్రాయెల్ లాంటి దేశాలకు మన దేశం నుంచి టెక్నాలజీలను ఎగుమతి చేస్తున్నామన్నారు. సైన్స్ పట్ల దేశంలో విప్లవ మార్పులు చోటుచేసుకుంటున్నాయని, విద్యార్థులు సైన్స్ రంగంవైపు దృష్టి సారించాలని సూచించారు. మరో శాస్త్రవేత్త జగదీష్ మాట్లాడుతూ మనం చేసే ప్రయోగాల ప్రతిఫలం ప్రతి ఒక్కరికి అందేలా ఉండాలన్నారు. అనంతరం విద్యార్థులకు పలు పోటీలను నిర్వహించారు. ఉపాధ్యాయుల, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.


నమూనాలను తిలకించేందుకు బారులు తీరిన విద్యార్థులు

స్ఫూర్తి నింపుతున్న నమూనాలు

- ప్రదర్శన తర్వాత బోధనలో మార్పు
- విద్యార్థులకు ఎంతో ఉపయోగం

నెల్లూరు (క్యాంపస్), జనవరి 4 : నగరంలోని సెయింట్ జాన్స్ పాఠశాలలో రెండురోజులుగా జరుగుతున్న వైజ్ఞానిక ప్రదర్శన విద్యార్థుల్లో స్ఫూర్తి నింపింది. వారు నమూనాల వద్దకు వెళ్లి దాని గురించి క్షుణ్ణంగా తెలుసుకున్నప్పుడు మనం ఇలాంటి నమూనాలను తయారు చేయాలన్న ఆలోచన కలుగుతుంది. ఈ ప్రదర్శనలో జడ్పీ పాఠశాలల విద్యార్థులు అధికంగా ఉండడం, వారు తాము తయారు చేసిన నమూనాల గురించి క్షుణ్ణంగా వివరిస్తుండడాన్ని గమనిస్తున్న విద్యార్థులు తాము ఎందులోనూ తక్కువ కాదని వారిలో వారే స్ఫూర్తి నింపుకుంటున్నారు. ఈ ప్రదర్శనపై ఆంధ్రజ్యోతి పలువురిని పలకరించింది. వారేమన్నారో తెలుసుకుందాం..

ప్రదర్శన తర్వాత బోధనలో మార్పులు



ఈ ప్రదర్శనను చూసిన తర్వాత జిల్లాలో ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా విధానంలో మార్పులు తీసుకురావాలని నిర్ణయించుకున్నాం. హైస్కూళ్లలో ప్రధానంగా సైన్స్ పాఠాలు బోధించే సమయంలో తరగతి గదులకు పరిమితం కాకుండా బోధన చేయించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. బయటి ప్రాంతాలకు తీసుకెళ్లి ఉదాహరణలు చూపుతూ అర్థమయ్యేలా పాఠాలు బోధించేలా చూస్తాం.

- డీఈవో శామ్యూల్

సైన్స్ పట్ల ఆసక్తి కలుగుతుంది



ఈ ప్రదర్శనను చూస్తున్న విద్యార్థుల్లో సైన్స్‌పట్ల ఆసక్తి పెరిగింది. విద్యార్థులతో మాట్లాడుతున్న సమయంలో మేమూ ఇలాంటి ప్రదర్శనలు ఎందుకు చేయలేం అన్న ఆలోచన వారిలో కనిపించింది. ఇలాంటి ఆలోచన విద్యార్థుల్లో మొదలైతే సైన్స్ రంగంలో ఖచ్చితంగా వారు మంచి స్థితికి చేరుకుంటారు.

- జిల్లా సైన్స్ అధికారిణి రాధారాణి

ఎన్నో విషయాలు తెలుసుకున్నాం



ఈ ప్రదర్శనలో ఎన్నో నమూనాలను చూశాం. వాటి గురించి క్షుణ్ణంగా తెలుసుకున్నాం. వీటన్నింటిని చూసిన తర్వాత మనం నివసిస్తున్న ప్రపంచంలో ఇంత సైన్స్ ఉందా అని తెలుసుకున్నాం.

- ఆదిశంకర పాఠశాల విద్యార్థులు

మంచి శాస్త్రవేత్తలం కావాలని ఉంది



ఈ ప్రదర్శన చూసిన తర్వాత, విద్యార్థులు తమ నమూనాల గురించి తెలియజేసే విధానాన్ని గమనించాక మేమూ మంచి నమూనాలను తయారు చేయాలన్న ఆసక్తి పెరుగుతుంది. ఖచ్చితంగా మేము దేశానికి ఉపయోగపడే శాస్త్రవేత్తలు కావాలన్న లక్ష్యం ఏర్పాటు చేసుకుంటున్నాం.

- రాపూరు ఎస్‌బీటీ హైస్కూల్ విద్యార్థినులు

అబ్బో.. ఎన్ని ఆలోచనలో!

● ఆకట్టుకుంటున్న నమూనాలు

నెల్లూరు (క్యాంపస్), జనవరి 4 : రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పలు జిల్లాల నుంచి వచ్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రదర్శించిన నమూనాలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. కొన్ని నమూనాలపై సందర్శకులు ప్రత్యేక ఆసక్తి కనబరుస్తున్నారు. ఆ స్టాల్స్ వద్ద ఆగి మరీ వాటి గురించి తెలుసుకుంటున్నారు. అలాంటి వాటిలో కొన్ని చూద్దాం..

నాన్నకు ప్రేమతో... ఎకో ఫ్రెండ్లీ లైట్ అంబ్రెల్లా



గుంటూరు జిల్లా కాటరపాడు మండలం వడ్డిచెరుకూరు గ్రామం జడ్పీ పాఠశాల విద్యార్థులు చింతబత్తిన మేఘమాల, మంజుల కలసి నాన్నకు ప్రేమతో... అంటూ ఎకో ఫ్రెండ్లీ లైట్ అంబ్రెల్లా ఫర్ ఫార్మర్స్ నమూనాను ప్రదర్శించారు. వర్షాకాలంలో రాత్రి పూట పొలానికి వెళ్లే రైతులకు ఇది ఉపయోగకరం. వర్షాకాలంలో రైతులు ఓ చేతిలో గొడుగు, మరో చేతిలో టార్చ్‌లైట్ పట్టుకుని జారుతున్న లుంగీని ఎగకట్టుకోలేక ఇబ్బందులు పడుతుంటారు. ఈ క్రమంలో ఎల్‌ఈడీ బల్బులను గొడుగు కమ్ముల చివరిభాగంలో అమర్చి గొడుగుకు బజర్ ఏర్పాటు చేశారు. ఎల్‌ఈడీ బల్బుల వెలుగులో దారి స్పష్టంగా కనిపిస్తుంది. అలాగే, బజర్ నుంచి వచ్చే శబ్దంతో విష కీటకాలు రైతు దగ్గరకు రాకుండా దూరంగా వెళ్లేలా దీన్ని రూపొందించారు.

స్మార్ట్ అంబ్రెల్లా



గుంటూరు జిల్లా అత్తోట గ్రామంలోని జిల్లా పరిషత్‌హైస్కూలుకు చెందిన టీ వెంకటేశ్వర్లు స్మార్ట్ అంబ్రెల్లా నమూనాను ప్రదర్శించాడు. గొడుగుపై సోలార్ ప్యానల్‌ను ఏర్పాటు చేసి సూర్యరశ్మి ద్వారా వచ్చే విద్యుత్‌ను బ్యాటరీలలో నింపి రాత్రిపూట ఈ విద్యుత్‌ను ఉపయోగించుకోవడమే ఈ ప్రయోగం ముఖ్య ఉద్దేశం. దీని కోసం గొడుగుపై సోలార్ ప్యానల్, గొడుగు లోపల చిన్న ఫ్యాన్, బ్యాటరీ, చార్జింగ్ కేబుల్ తదితర వస్తువులను అమర్చారు.

సోలార్ పవర్ చార్జింగ్ స్టేషన్



పశ్చిమగోదావరి జిల్లా కైకరం గ్రామంలోని జడ్పీ హైస్కూలుకు చెందిన జీసీహెచ్‌ఎస్ విద్యాసాగర్, ఆర్‌హెచ్‌వీ సంతోష్‌లు సోలార్ పవర్ ఫర్ చార్జింగ్ స్టేషన్ ఫర్ ఎలక్ట్రిక్ వెహికల్స్ నమూనాను ప్రదర్శనలో ఉంచారు. విద్యుత్‌తో నడిచే వాహనాలకు ప్రత్యేక సోలార్ చార్జింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేసి ఆ స్టేషన్ నుంచి ఎలక్ట్రికల్ వాహనాలకు విద్యుత్ నింపడం ఈ నమూనా ముఖ్య ఉద్దేశం. ఇతర దేశాలలో ఉన్న ఈ స్టేషన్‌ను మనదేశంలోనూ నెలకొల్పితే ఉపయోగం ఉంటుందని విద్యార్థులు అంటున్నారు.

ఇంద్రజాలం ద్వారా సైన్స్‌పై అవగాహన



కాకినాడ గాజులూరు ప్రాంతంలోని జడ్పీహైస్కూలు ఉపాధ్యాయుడు వీఎస్‌వీ రమణమూర్తి సైన్స్ అండ్ ఆప్టికల్ ఇల్యూషన్స్ నమూనాను ప్రదర్శనలో ఉంచారు. మన దేశంలో సైన్స్ రోజు రోజుకీ అభివృద్ధి చెందుతున్నప్పటికీ మూఢనమ్మకాలతో ప్రజలు మోసపోతున్నారని, విద్యార్థి దశ నుంచే మూఢనమ్మకాలపై ఇంద్రజాలం ద్వారా అవగాహన కల్పిస్తూ సైన్స్ గురించి పరిచయం చేస్తున్నారు. విద్యార్థులు ఈ ప్రదర్శనను ఆసక్తిగా తిలకిస్తున్నారు.

ఆటోమేటిక్ రైల్వే గేట్ కంట్రోల్ సిస్టం



నెల్లూరులోని డాక్టర్ కిషోర్స్ రత్నం నైస్ ఫౌండేషన్ పాఠశాల విద్యార్థులు సీహెచ్ ఆరతి, ఆర్‌వీఎల్ ప్రసన్న కలసి ఆటోమేటిక్ రైల్వేగేట్ కంట్రోల్ సిస్టం నమూనాను ప్రదర్శించారు. గేట్‌మెన్ లేని రైల్వే గేటు వద్ద ప్రమాదాలను నివారించడమే ఈ నమూనా ఉద్దేశం. రైలు వచ్చే విషయాన్ని ముందుగానే వాహనదారులకు తెలియజేసి వారిని అప్రమత్తం చేస్తూ గేట్లు వాటంతట అవే పడిపోవడం, రైలు వెళ్లిన తర్వాత పైకి లేవడం జరుగుతాయి. సెన్సార్ వ్యవస్థ ద్వారా విద్యార్థులు ఈ నమూనాను ప్రదర్శించారు.

మాంసాహార వ్యర్థాల నుంచి డీజిల్ తయారీ



చిత్తూరు జిల్లా నక్కపల్లి జడ్పీ హైస్కూలుకు చెందిన గణేష్ కోడి వ్యర్థాల నుంచి బయోడీజిల్ తయారు చేసే నమూనాను ప్రదర్శించాడు. మాంసాహారంలోని కొవ్వు, చర్మం, ఎముకలను వృథాగా పడేస్తుంటారని, వీటితో డీజిల్ తయారు చేయవచ్చని ఈ నమూనాతో నిరూపించాడు. ఇథనాల్, మిథనాల్, పొటాషియం హైడ్రాక్సైడ్ వంటి రసాయనాలు ఉపయోగించి వ్యర్థాలను బాయిలర్‌లో వేడి చేయడం ద్వారా డీజిల్ తయారు చేసి చూపించాడు.

అందరి స్ఫూర్తి.. దేశానికి కీర్తి

అండర్-16 జాతీయ టెన్నిస్ క్రీడాకారుల మనోభావాలు



డబుల్స్ పోటీలో తలపడుతున్న బాలురు

కావలిటౌన్, జనవరి4: విభిన్న ప్రాంతాలు, వివిధ భాషలైన అందరి భావం ఒక్కటే. టెన్నిస్ ఆడి దేశకీర్తిని ప్రపంచ వ్యాప్తంగా చాటాలన్నదే వారి ఆశ యం. కావలిలో విశ్వోదయ టెక్నికల్ అకాడమీ ఆధ్వర్యంలో విట్స్ టెన్నిస్ క్రీడాప్రాంగణంలో అండర్-16 డీఆర్ మెమోరియల్ జాతీయ సీరిస్ టెన్నిస్ టోర్నమెంట్‌లో వివిధ రాష్ట్రాల సీడెడ్ క్రీడాకారులు పాల్గొని సత్తా చాటుతున్నారు. ఆంధ్రజ్యోతితో వారు మనోభావాలు ఈ విధంగా పంచుకున్నారు.

ప్రోత్సాహం అందిస్తే లక్ష్యాన్ని సాధిస్తా



ప్రభుత్వాలు టెన్నిస్ అసోసియేషన్‌లు స్పాన్సర్‌లు ప్రోత్సాహం అందిస్తే లక్ష్యాన్ని సాధిస్తా. మన దేశంలో టెన్నిస్‌కు ప్రోత్సాహం తక్కువ. యువ క్రీడాకారులకు మరింత ప్రోత్సాహం అందించాల్సి ఉంది. స్పాన్సర్లపైనే టెన్నిస్ క్రీడాకారులు ఆధారపడాల్సి వస్తుంది.

- లక్ష్మీసాహితీరెడ్డి (ఏపీ)

తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే..



తల్లిదండ్రుల ప్రోత్సాహంతో టెన్నిస్ ఆడుతూ ఈ స్థాయికి చేరుకున్నాను. ఖర్చుతో కూడుకున్న క్రీడ కావడంతో స్పాన్సర్‌ల సహకారం ఉంటేనే గాని టెన్నిస్ సాధన చేయలేం. తండ్రి రైల్వేలో క్లాస్-3 ఉద్యోగి. చెన్నైలోని రైల్వే క్వార్టర్స్‌లో ఉద్యోగులు, వారి పిల్లలతో టెన్నిస్ ఆడుతుంటాను. రోజు ఆసక్తిగా తిలకిస్తు బాల్ అందిస్తుండేవాడిని. క్రమేపీ ఆటపై ఆసక్తి పెరిగింది. దేశం గర్వించదగ్గ క్రీడాకారుడు అవ్వాలన్నదే ఆశయం.

- భూపతి శక్తియార్ (తమిళనాడు)

దేశానికి ప్రాతినిధ్యం వహిస్తా



జాతీయ స్థాయిలో అనేక విజయాలు సాధించాను. భవిష్యత్‌లో దేశం తరుపున ప్రాతినిధ్యం వహించి అంతర్జాతీయ స్థాయి టెన్నిస్ పోటీల్లో పాల్గొని కీర్తి తెస్తాను. చిన్నప్పటి నుంచి టెన్నిస్ అంటే మక్కువ. సోదరుడు టెన్నిస్ ప్లేయర్, అతని స్ఫూర్తితో టెన్నిస్ ప్లేయర్ అయ్యాను. మైసూర్‌లో రఘవీర్ స్వామి వద్ద శిక్షణ తీసుకుంటున్నాను. రోజర్‌ఫెడరర్ ఇష్టమైన క్రీడాకారుడు.

- అర్నల్ పతంగి (కర్ణాటక)

ప్రభుత్వ ప్రోత్సాహం అవసరం



అన్ని క్రీడలు వలె టెన్నిస్ సాధన చేయలేం. ప్రభుత్వ ప్రోత్సాహం లేనిదే ఈ ఆట ఆడలేం. ఎక్కడైతే ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయో అక్కడే టెన్నిస్ క్రీడాకారులు రాణిస్తున్నారు. దేశంలో మరిన్ని టెన్నిస్ అకాడమీలు ఏర్పాటు చేసి యువక్రీడాకారులకు శిక్షణ అందించాల్సి ఉంది. తగినప్రోత్సాహం లభిస్తే ఉన్నత శిఖరాలు అధిరోహించే అవకాశం ఉంది. దేశం తరుపున ప్రాతినిధ్యం వహించాలన్నది లక్ష్యం.

- మెహిత్ బాండేడీ (గుజరాత్)

టెన్నిస్ అంటే ప్రాణం



చిన్నప్పటి నుంచి టెన్నిస్ అంటే ప్రాణం. టీవీల్లో అంతర్జాతీయ పోటీలు తిలకిస్తూ ఆటపై ఆసక్తి పెరిగింది. మానఫిల్స్ ఇష్టమైన క్రీడాకారుడు. తండ్రి కుమార్ చిరు వ్యాపారి. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలంటే కఠోర సాధన చేయాల్సి ఉంది. అందుకు స్పాన్సర్లు ముందుకు రావాలి. సహకారం ఉంటే అద్భుతాలు సాధిస్తాను.

- అనిరుధ్‌కుమార్ (తమిళనాడు)

ఒలింపిక్స్‌లో ప్రాతినిధ్యం



తండ్రి రామకృష్ణ టెన్నిస్ క్రీడాకారుడు. ఆయన ప్రోత్సాహంతోనే చిన్నప్పటినుంచి ఈ ఆట ఆడుతున్నా. దేశం తరుపున ఒలింపిక్స్‌లో ప్రాతినిధ్యం వహించాలన్నదే లక్ష్యం. ఈ మేరకు కఠోర సాధన చేస్తున్నాను. రోజర్ ఫెడరర్ అభిమాన క్రీడాకారుడు.

- సంస్కృతి దమేరా (తెలంగాణ)

మంత్రి లోకేష్ పర్యటనకు ఏర్పాట్లు

కావలి రూరల్, జనవరి4: ఈనెల8వ తేది కావలిరూరల్ మండలం తుమ్మలపెంటలోని బాలికల గురుకుల పాఠశాల ఆవరణలో నిర్వహించనున్న జన్మభూమి కార్యక్రమానికి మంత్రి నారాలోకేష్ హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో ఏర్పాట్లను గురువారం ఎమెల్సీ బీద రవిచంద్ర, డ్వామా పీడి శ్రీనివాసరావు, ఆర్డీవో భక్తవత్సలరెడ్డి, డీఎస్పీ కే రఘు పరిశీలించారు. అన్ని శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటుచేసి మంత్రి పర్యటన విజయవంతం చేసేందుకు తగిన ప్రణాళికను రూపొందించారు. మంత్రిగా లోకేష్ జిల్లా పర్యటనకు మొదటిసారిగా కావలికి వస్తున్నారని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు, సిబ్బంది సహకరించాలని ఎమ్మెల్సీ బీద కోరారు. మంత్రిపర్యటన ద్వారా జిల్లా, నియోజకవర్గ అభివృద్ధికి వరాలజల్లు కురిపించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నుడా డైరెక్టర్ పాలడుగు రంగారావు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీపీవో శ్రీహరి, తహసీల్దారు కృష్ణారావు, ఎంపీడీవో ఎల్ జ్యోతి, జడ్పీటీసి పెంచలమ్మ, ఎంపీపీ పద్రిమహేశ్వరి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పీ అలేఖ్య, టీడీపీ పట్టణ అధ్యక్షుడు అమరా వేదగిరి, ఆవుల రామకృష్ణ, వాయిల శీనుబాబు, అన్నిశాఖల అధికారులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ రవిచంద్ర తదితరులు

ముఖ్యమంత్రి అపర భగీరథుడు

» జిల్లా కలెక్టర్ » డీఎం చానల్‌కు నీరు విడుదల



కాలువ వద్ద మాట్లాడుతున్న కలెక్టర్ ముత్యాలరాజు, (అంతర్‌చిత్రంలో) పూజలు చేస్తున్న బీద, తదితరులు

దగదర్తి, జనవరి4: జిల్లాలో ఒక్క ఎకరా కూడా ఎండకుండా నీరు అందేలా చూడడమే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశమని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అపరభగీరధుడు అని జిల్లా కలెక్టర్ ముత్యాలరాజు పేర్కొన్నారు. గురువారం దగదర్తిలో రూ. 1.29 కోట్లతో మరమ్మతు పనులు చేపట్టిన డీఎం ఛానల్‌కు కలెక్టర్ చేతుల మీదుగా నీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కాలువ కింద 17 చెరువులకు సాగునీరు అందించడంతో పాటు 16,200 ఎకరాలు సాగవుతుందన్నారు. ఈ కాలువ గుండా 100 క్యూసెక్కుల నీరు ప్రవహించేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కాలువ కింద దగదర్తి, బోగోలు, కావలి రూరల్ మండలాల రైతులకు ఉపయోగం చేకూరుతుందన్నారు. సీఆర్‌డీఏ సభ్యుడు బీద మస్తాన్‌రావు మాట్లాడుతూ టీడీపీ హయాంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్ర మాలు మరెప్పుడు జరగలేదన్నారు. రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ బోర్డు డైరెక్టర్ మాలేపాటి రవీంద్రనాయుడు మాట్లాడు తూ కలెక్టర్ ప్రత్యేక చొరవ వల్లే డీఎం చానల్ కింద నీరు ప్రవహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పెన్నాడెల్టా వైస్ చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు, ఆర్డీవో భక్తవ త్సలరెడ్డి, సోమశిల నీటిపారుదల శాఖ అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధు లు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



దివ్యాంగులకు ట్రైసైకిళ్లు అందిస్తున్న విజయేశ్వరీదేవి

పొగాకు, మద్యానికి దూరంగా ఉండండి

» రైతులు ప్రకృతి వ్యవసాయం చేపట్టాలి

» విజయేశ్వరీదేవి ఆధ్వర్యంలో వైద్య శిబిరం

రాపూరు, జనవరి 4: ఆరోగ్యమే మహాభాగ్యమన్న విషయాన్ని పేద ప్రజలు గుర్తించాలని పెంచలకోన విశ్వశాంతి ఆశ్రమ నిర్వాహకురాలు విజయేశ్వరీదేవి కోరారు. కరుణామయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో మూడు రోజుల పాటు నిర్వహించిన వైద్యశిబిరం, రక్తదాన శిబిరం, దివ్యాంగులకు చేయూత కార్యక్రమాల ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడారు. పొగాకు ఉత్పత్తులు, మద్యం, రసాయనిక ఎరువుల కారణంగా ఈ ప్రాంత ప్రజలు పలువురు రోగాల బారిన పడినట్లు ఈ శిబిరంలో వైద్యబృందం నిర్ధారించిందన్నారు. అందువల్ల రైతులు కూడా ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలన్నారు. ప్రకృతి వ్యవసాయంతో పండిన పంటలకు మంచి గిరాకీ ఉందన్న విషయాన్ని రైతులు గుర్తుంచుకోవాలని సూచించారు.

దివ్యాంగులపై చిన్నచూపు వద్దు

దివ్యాంగులను చిన్నచూపు చూడరాదని విజయేశ్వరీదేవి సూచించారు. 200మంది విద్యార్థులకు కంటి అద్దాలు, 30 మందికి వినికిడి యంత్రాలు, 100 మందికి ట్రైసైకిళ్లు, 50 మందికి వీల్‌చైర్లు, 50 మందికి చేతికర్రలు అందజేశారు. శిబిరంలో 51 మంది రక్తదానం చేసినట్లు వివరించారు. ఈ శిబిరంలో సేవలు అందించిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. ఎన్‌ఆర్‌ఐ వైద్యులు మాణిక్యం, అనిల్, నారాయణ వైద్యబృందం ప్రవీణ్, చందన, అనూహ్య, గంగాధర్, ప్రసన్న, కృష్ణకుమార్, జోషిత్, మానస, స్థానిక వైద్యులు రాజేష్, మురళి, మేనక వైద్యసేవలు అందించారు. ట్రస్టీలు రేవతమ్మ, విజయ సౌమ్య, విజయ భరత్ తదితరులు పాల్గొన్నారు.

What is Merchant Payment Limit?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. **'PSB Manthan' is relating to which of the following?**
a) Milk churning
b) Discussions about banks, and their competencies, opportunities to buy or swap loan assets etc. c) Sea Churning
d) Doubts clarification e) None of these

2. **Who are advised to strengthen 'cluster based lending'?**
a) insurance companies b) Banks
c) mutual funds d) NBFCs
e) None of these

3. **Which is called as (Pure) commodity money economy?**
a) where money consists of gold or silver or oxen b) Paper Notes
c) Promissory Notes d) Shares
e) Debentures

4. **'Credit-money economy' consists which of the following?**
a) negotiable debt certificates
b) promises to pay of financial intermediaries which are convertible only in the sense that they can be exchanged into other forms of debt
c) Both (a) and (b) d) Currency Notes
e) None of these

5. **Direct Benefit Transfer (DBT) is Government's major reform initiative to re-engineer the existing delivery processes, ensuring better and timely delivery of benefits using Information & Communication Technology (ICT).DBT focuses on which of the following?**
a) better targeting of beneficiary
b) timely disbursal of benefits
c) curbing of pilferage by de-duplication
d) elimination of ghost beneficiaries etc.
e) All the above

6. **What is the mandatory information required to make an RTGS & NEFT payment?**
a) Amount to be remitted.
b) Remitting customer's account number which is to be debited
c) Name of the beneficiary bank.;Name of the beneficiary.
d) Account number of the beneficiary; Sender to receiver information, if any&IFSC code of the destination bank branch e) All the above

7. **What is Merchant Payment Limit (MPL)?**
a) Merchant Payment Limit is merely a pre-authorization of payment limit where the Corporate can set a limit by pre-approving it for the purpose making payment to any Merchant (Utility bills/taxes) in a single session.
b) Actual payment can take place only if sufficient balance is available in the account. c) Both (a) and (b)
d) Payment to insurance companies
e) None of these

8. **Who are the whole-time members In SEBI?**
a) MadhabiPuriBuch b) G.Mahalingam
c) Sanjeev Kaushik d) All the above
e) None of these

9. **What is the role of Insolvency and Bankruptcy Code (IBC) in the present scenario?**
a) Encourage loans
b) to remove delays in the resolution process
c) promoting advertisements
d) encouraging industrialists
e) None of these

10. **Recenlty Central Government has released the much-required equity capital for which PSBs?**
a) BOI : Rs.2,257 Cr b) BoM : Rs.650 Cr
c) DB: Rs.243 Cr.
d) IDBI Bank: Rs.2729 Cr
e) All the above

11. **Banks are mandated to maintain how much Capital Adequacy Ratio (CAR) (plus a capital conservation buffer 2.5 %)?**
a) 9% b) 5% c) 4%
d) 3% e) 2 %

BANK PO/ CLERKS EXAM SPECIAL

12. **Recently RBI only sold Rs.4,000 Crore bonds and cancelled how much worth bonds?**
a) Rs.11,000 crores (i.e., Rs.3,000 crores in bonds due in 2022, Rs.8,000 crores in bonds due in 2031)
b) Rs.20,000 Crores c) Rs.15,000 Crores
d) Rs.25,000 Crores e) None of these

13. **Which of the following are called as paper - based instruments?**
a) Cheque b) Draft c) Both (a) and (b)
d)Share certificates e) None of these

14. **In India, the payment and settlement systems are regulated by which act?**
a) Banking Regulation Act, 1949
b) Payment and Settlement Systems Act, 2007
c) RBI Act,1934 d) ID Act
e) None of these

15. **Pre-paid payment instruments can be issued in which form?**
a) Smart card b) Magnetic stripe card
c) internet accounts d) internet wallets
e) All the above

16. **In the government securities market, which are introduced?**
a) zero coupon bonds
b) floating rate bonds
c) capital index bonds
d) All the above e) None of these

17. **Who brought out its 'Bankers' Fair Practice' code in June 2004?**
a) IRDAI
b) Indian Banks' Association (IBA)
c) PFRDA d) SEBI e) None of these

18. **Which of the following are credit information companies?**
a) CIBIL
b) Experian Credit Information Company (India) Pvt. Ltd.
c) Equifax Credit Information Services Pvt. Ltd.
d) High Mark Credit Information Company Ltd. e) All the above


19. **What is 'Credit Score'?**
a) It is a number statistically generated which indicates credit worthiness of an individual .
b) It indicates the probability that a person will be able to repay or not a debt extended to him / her on credit.
c) Both (a) & (b) d) Loan limit
e) None of these

20. **When Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act was, originally, enacted in India?**
a) 2000 b) 2002 c) 1999 d) 2006
e) None of these

21. **'Acquisition' of a company is also called as what?**
a) merger b) take over of a company
c) amalgamation d) strategic alliance
e) None of these

22. **How many types of mergers (of companies) are there?**
a) horizontal mergers
b) vertical mergers c) extension mergers
d) conglomerate mergers
e) All the above 4 types

23. **Tier- I capital of a bank consists which of the following?**
a) paid-up equity capital
b) issued and fully paid ordinary shares/



common stock and perpetual non-cumulative preference shares and disclosed reserves
c) authorized capital d) All the above
e) None of these

24. **How may pillars are there in the 'Basel II based Framework '?**
a) 4 b) 2 c) 3 d) 1
e) None of these

25. **Who released 'Basel III : A global regulatory framework for more resilient banks and banking systems (also known as Basel III : capital regulations) in December, 2010?**
a) WB b) Basel Committee on Banking Supervision(BCBS)
c) IMF d) ADB e) OECD

26. **What are the aims / objectives of the Basel III?**
a) Improve the banking sector's ability to absorb shocks arising from financial and economic stress, whenever the source.
b) Improve risk management and governance
c) Strengthen banks' transparency
d) All the above
e) None of these

27. **Tier - 2 capital includes which of the following?**
a) Undisclosed reserves
b) Revaluation reserves
c) General provisions/ general loan - loss reserves
d) Hybrid(debt/equity) capital instruments
e) All the above

28. **'Subordinated term debt' includes which of the following?**
a) conventional b) unsecured
c) subordinated debt capital instruments
d) All the above e) None of these

29. **'Guarantees' can be broadly classified into how manytypes?**
a) Performance guarantees
b) Deferred Payment guarantees
c) Financial Guarantees
d) All the above 3 types
e) None of these

30. **A mutual fund is set up in the form of _______ .**
a) a trust
b) a company incorporated under the Indian Companies Act
c) By an Act of parliament
d) partnership e) None of these

31. **Apart from its sponsors, a mutual fund will have which of the following?**
a) trustees
b) Asset Management company
c) custodian
d) All the above e) None of these

32. **What is the main function of an Asset Management Company (AMC)?**
a) hold the securities of various schemes
b) manage the funds by making investments in various types of securities
c) hold its property for the benefit of the unit holders
d) All the above e) None of these

33. **NAV is required to be disclosed by the mutual fund on which basis?**
a) once in 5 years
b) once in 15 years
c) depending on the type of scheme
d) for every 10 years e) None of these

34. **The aim of 'balanced funds' is to provide _______**
a) growth (capital appreciation)
b) regular income
c) both'growth and regular income'
d) lumpsum income e) None of these

35. **How many 'bancassurance models' are there?**
a) corporate agency model or distribution alliance model
b) Joint venture model
c) Merger between a bank and an insurer
d) Build or buy own insurance operation
e) All the above

Praturi Potayya Sarma

Answers

1) b	8) d	15) e	22) e	29) d
2) b	9) b	16) d	23) b	30) a
3) a	10) e	17) b	24) c	31) d
4) c	11) a	18) e	25) b	32) b
5) e	12) a	19) c	26) d	33) c
6) e	13) c	20) b	27) e	34) c
7) c	14) b	21) b	28) d	35) e

7న 'టైమ్' మోడల్ ఎంసెట్

పోటీ పరీక్షల ప్రముఖ కోచింగ్ సంస్థ 'టైమ్'.. ఎంసెట్‌కు సిద్ధమవుతున్న వారికోసం ఈ నెల 7న హైదరాబాద్‌లో ఉచిత ఆన్‌లైన్ మోడల్ ఎగ్జామ్‌ను నిర్వహించనున్నది. ఈ ఏడాది నుంచి తెలంగాణ ఎంసెట్ కూడా ఆన్‌లైన్‌లో నిర్వహించనున్న విషయం తెలిసిందే. అదే విధంగా విద్యార్థులు ఈ నెల 8న 'టైమ్' వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ మాక్ టెస్టులు కూడా ప్రాక్టీస్ చేసుకోవచ్చు. త్వరలో TIME4EAMCET పేరుతో ఒక మొబైల్ యాప్‌ను టైమ్ ప్రారంభించనుంది. ఆన్‌లైన్ మోడల్ ఎంసెట్‌ను రాయాలనుకునే వారు కింద ఇచ్చిన వెబ్‌సైట్ లింక్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.
వెబ్‌సైట్: https://www.time4education.com/local/articlecms/page.php?id=1319

జ్ఞానాత్మక రంగానికి చెందనిది ఏది?

2012 లో అడిగిన ప్రశ్నలు

1. శూన్య పరికల్పనకు ఉదాహరణ
   1) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉంది
   2) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉండే అకాశం అసలు లేదు
   3) నీటి లోతుకు పీడనానికి సంబంధం లేదు
   4) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉండవచ్చు.
2. కిందివానిలో ప్రయోగాత్మక జ్ఞానానికి ఉదాహరణ కానిది
   1) సాపేక్ష సిద్ధాంతం
   2) న్యూటన్ గమన నియమం
   3) బాయిల్ నియమం 4) అర్కిమెడిస్ సూత్రం
3. 'ద్రవరూపంలో లభించే లోహం పాదరసం'- ఇది ఒక?
   1) సిద్ధాంతం 2) సత్యం
   3) సాధారణీకరణం 4) పరికల్పన
4) చంద్రుని చలనాన్ని వివరించే 27 నక్షత్రాల గురించి వివరించిన వేదం?
   1) రుగ్వేదం 2) యజుర్వేదం
   3) అధర్వణ వేదం 4) సామవేదం
5. π విలువను కచ్చితంగా లెక్కించడాన్ని తెలియజేసిన శాస్త్రవేత్త?
   1) భాస్కరాచార్య 2) కోపర్నికస్
   3) ఆర్యభట్టు 4) అరిస్టాటిల్
6. ఏ నియమానికి ఐన్‌స్టీన్‌కు ప్రథమ నోబెల్ బహుమతి లభించింది?
   1) ద్రవ్యరాశి శక్తి సమతుల్యత
   2) రెలెటివిటి సిద్ధాంతం 3) ఫొటో ఎలక్ట్రిక్ ఎఫెక్ట్
   4) బ్రౌనియన్ నియమం
7. వినియోగదారునికి సౌఖ్యవంతమైన జీవనాన్ని అందించడానికి దోహదపడే విజ్ఞాన విలువ?
   1) ఔపయోగిక విలువ
   2) వృత్తి విలువ
   3) సౌందర్య విలువ
   4) ఉత్తేజాన్ని కలిగించే విలువ
8. సెక్స్‌టంట్ పరికరం పనిచేసే విధానాన్ని బోధించేటప్పుడు ఉపాధ్యాయుడు సహసంబంధాన్ని అవలంభించగల పాఠ్య విషయాలు
   1) రసాయన శాస్త్రం, రేఖాగణితం
   2) భౌతిక శాస్త్రం, భూగోళ శాస్త్రం
   3) రసాయన శాస్త్రం, భూగోళశాస్త్రం
   4) భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం
9. విద్యార్థులు 'ప్రయోగానికి కావల్సిన పరికరాలు సమర్థంగా వాడగలిగారు'. వారిలో కింది ఏ నైపుణ్యం పెంపొందుతుంది?
   1) పరిశీలన 2) హస్తలాఘవ
   3) నివేదన 4) చిత్ర లేఖన
10. కిందివానిలో జ్ఞానాత్మక రంగానికి చెందనిది?
    1) విశ్లేషణ 2) సంశ్లేషణ
    3) అభిరుచి 4) వినియోగం
11. ఒక విద్యార్థి 'పీడనానికి, ఘణపరిమాణానికి మధ్యగల సంబంధం చూపే గ్రాఫ్‌ను వ్యాఖ్యానం చేయును' అనే ప్రవర్తన మార్పు కింది ఏ లక్షణానికి సంబంధించింది?
    1) జ్ఞానం 2) వినియోగం
    3) నైపుణ్యం 4) అవగాహన
12. 'లక్ష్యాల సాధన కంటే విద్యార్థుల భాగస్వామ్యం ముఖ్యం' అనే వాదాన్ని లేవదీసిన వారు?
    1) ల్యాటమ్ 2) జుకోసన్ 3) కెల్లి 4) సాకట్
13. ఈ కింది పద్ధతిలో విద్యార్థి స్వయం ప్రతిపత్తి కలిగి ఉండడు.
    1) చారిత్రక పద్ధతి 2) ప్రయోగశాల పద్ధతి
    3) ప్రకల్పన పద్ధతి 4) సమస్యా పరిష్కార పద్ధతి
14. ఈ కింది పాఠంలో దేనిని వ్యక్తిగత ప్రయోగశాల పద్ధతి ద్వారా సమర్థంగా బోధించవచ్చు?
    1) నైట్రిక్ ఆమ్లం తయారు చేయుట
    2) ధ్వని రికార్డింగ్, పునరుత్పాదన
    3) సాపేక్ష సిద్ధాంతం
    4) కటకాల్లో ప్రతిబింబ లక్షణాలు
15. 'పాఠ్య విషయాన్ని విద్యార్థి తన సామర్థ్యానికి తగిన వేగంతో అభ్యసిస్తాడు అనేది కార్యక్రమయుత అభ్యసనానికి చెందిన ఈ కింది సూత్రం.
    1) క్రియాత్మక ప్రతిస్పందన సూత్రం
    2) తక్షణ పునశ్చరణ సూత్రం
    3) స్వీయగమన సూత్రం
    4) విద్యార్థి పరీక్షా సూత్రం
16. 'సూక్ష్మ బోధన తగ్గించిన బోధనా వ్యూహం'. కానీ దీనిలో ఈ కింది అంశం తగ్గించబడదు.
    1) లక్ష్యాత్మక పరిశీలన
    2) తరగతి కాలం
    3) పాఠ్యాంశ నిడివి
    4) తరగతి పరిమాణం
17. ఈ కిందివానిలో సమ్మిళిత కృత్యం కానిది
    1) సింహావలోకనం 2) ప్రదర్శన
    3) సామాన్యీకరణం 4) నియోజనం
18. ఈ కింది వానిలో ఒకటి పరోక్ష అనుభవం.
    1) విద్యార్థి ప్రదర్శనను పరిశీలించుట
    2) విద్యార్థి క్షేత్ర పర్యటనకు వెళ్లుట
    3) విద్యార్థి మ్యూజియాన్ని దర్శించుట
    4) విద్యార్థి దూరదర్శినిలో పాఠాన్ని చూడటం

టెట్ / డిఎస్సీ

ప్రత్యేకం



19. త్రిమితీయ ఉపకరణములను తెరపై ప్రతిక్షేపించడానికి ఏ పరికరాన్ని వినియోగిస్తారు?
    1) ఎల్‌సిడి ప్రొజెక్టరు 2) స్లైడ్ ప్రొజెక్టరు
    3) ఫిల్మ్ ప్రొజెక్టరు 4) అపార దర్శక ప్రొజెక్టరు
20. కిందివాటిలో ఒకటి గ్రాఫిక్ ఉపకరణము
    1) పోస్టర్ 2) డయేరియా
    3) మాక్ ఆఫ్ 4) రికార్డింగ్
21. ఈ కింది వాటిలో ఏ బోధనోపకరణం విద్యార్థి దృష్టిని ఆకట్టుకోవడంలో ఎక్కువ ఫలవంతంగా ఉంటుంది.
    1) చార్ట్ 2) చిత్రం
    3) నిజవస్తువు 4) నమూనా
22. ఈ కిందివానిలో ఏ ప్రయోగశాల రిజిష్టరులో విద్యార్థి సంతకం తప్పనిసరి?
    1) ఆర్డరు రిజిష్టరు 2) రిక్వయిర్‌మెంట్ రిజిష్టరు
    3) స్టాక్ రిజిష్టరు 4) ఇష్యూ రిజిష్టరు
23. ఒక విద్యార్థి ప్రమాదవశాత్తు గాఢ ఆమ్లము తాగినట్లయితే అధిక నీటితో పాటు అతనికి ఇవ్వాల్సిన ద్రావణం?
    1) నిమ్మరసం 2) మిల్క్ ఆఫ్ మెగ్నీషియా
    3) సోడియం బైకార్బోనేట్ 4) సోడియం క్లోరైడ్
24. రెండు దండయాస్కాంతాలు, ఇనుప రజను, సిల్క్ దారం ఉపయోగించి ఈ కింది భావనను ప్రదర్శించలేము
    1) విద్యుదయస్కాంతం 2) దిగ్దర్శక ధర్మం
    3) అయస్కాంత ధృవాల నియమం
    4) అయస్కాంత బలరేఖలు
25. పాఠశాల తన విద్యా లక్ష్యాలు సాధించడానికి విద్యార్థి నిర్వహించే కార్యకలాపాల సమాహార రూపమే పాఠ్య ప్రణాళిక అని ఎవరు అన్నారు?
    1) కన్నింగ్ హోమ్ 2) సామ్యూల్
    3) క్రో అండ్ క్రో 4) అల్బెర్టి అండ్ అల్బెర్టి
26. మనదేశ సంస్కృతి, సంప్రదాయాలను భద్రపరిచి ముందు తరాలకు అందించే పాఠ్య ప్రణాళికా సూత్రం?
    1) సమైక్యతా సూత్రం 2) కలిపి ఉంచే సూత్రం
    3) పరిరక్షణ సూత్రం 4) ఉపయోగితా సూత్రం
27. సైన్స్ పాఠంలోని ప్రదర్శన వస్తువులను మూల్యాంకనం చేయడానికి ఎన్‌సిఇఆర్‌టి వారి నియమావళి ప్రకారం ఈ కింది అంశానికి ఎక్కువ మార్కులు ఇచ్చారు.
    1) శాస్త్రీయ పద్ధతి 2) నవీన కల్పనా శక్తి
    3) క్షుణత 4) సాంకేతిక నైపుణ్యం
28. సెకండరీ విద్యార్థుల కోసం కేరళ శాస్త్ర సాహిత్య పరిషత్ ప్రచురించే మాసపత్రిక?
    1) యుణికా 2) శాస్త్ర కేరళం
    3) శాస్త్రగతి 4) పరిషత్ వార్త
29. రసాయన సమీకరణాలు రాయడం, గణించడంలో విద్యార్థులకు గల ప్రత్యేక అడ్డంకులను కనుగొనటానికి ఈ కింది మూల్యాంకనాన్ని వాడతారు?
    1) రూపన 2) సంకలన
    3) సమస్య నిర్ధారణ 4) స్థాన నిర్ధిష్టత
30. ఈ కిందివానిలో ఒకటి సరైన సమాధానాన్ని ఎంపిక చేసే రకం కాదు
    1) తప్పు ఒప్పు సమాధాన ప్రశ్నలు
    2) జతపరిచే ప్రశ్నలు 3) ఖాళీలను పూరించే ప్రశ్న
    4) బహుళైచ్చిక ప్రశ్నలు
31. పరిపుచ్ఛ నిర్వహించే వారు కొన్ని ప్రశ్నలను అడిగి వాటి స్పందనలను స్వయంగా కింది ఏ ఎంక్వయిరీ ఫారమ్‌లో నింపుతారు
    1) ప్రశ్నావళి 2) షెడ్యూల్
    3) చెక్‌లిస్ట్ 4) ఏదీకాదు
32. ఖాళీలను పూరించే ప్రశ్నలకు రాసే సరైన విధానం?
    1) బయోగ్యాస్---------శక్తి వనరు
    2) ------------తరగని శక్తి వనరు
    3) -----------గ్యాస్------శక్తి------
    4) -------గ్యాస్ తరగని-------

2014లో అడిగిన ప్రశ్నలు

33. ఎల్లప్పుడూ ఒక నిజమైన ప్రవచనము శాస్త్రీయ భావనను న్యాయపర్చే పాత్ర పాటిస్తుంది
    1) అవి విశ్వజనీనమైన నిత్య సత్యాలు
    2) అవి లక్ష్యాత్మకతను కలిగి ఉండవు
    3) వాటి హద్దు మీరకుండా స్థాపించిన సత్యాలకు లోబడి ఉంటాయి
    4) కాలగమనంలో మార్పులు చెందవు
34. సూర్య చంద్ర క్యాలెండరును రూపొందించిన ఖగోళ శాస్త్రవేత్తలు ఏ దేశస్థులు
    1) గ్రీసు 2) ఈజిప్టు
    3) ఇంగ్లాండ్ 4) ఇండియా
35. 'జ్ఞానం మరింత జ్ఞాన సముపార్జన కోసం' అనే భావాన్ని సాధించడానికి ప్రధానంగా ఉపయోగపడే విలువ?
    1) నైతిక 2) బౌద్ధిక
    3) సాంస్కృతిక
    4) వృత్తిపరమైన




శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

36. 'విలువల వర్గీకరణ అంత సంతృప్తికరంగా లేదు' అని బ్లూమ్ విద్యాలక్ష్యాల వర్గీకరణను విమర్శించిన వారు?
    1) సాకెట్ 2) జాక్సన్
    3) ల్యూటన్ 4) ఆర్నెల్
37. 'కంపించే ప్రతి వస్తువు ధ్వనిని ఉత్పత్తి చేస్తుంది' అనే భావనాభ్యసనంలో అభివృద్ధి అయ్యే ముఖ్య స్పష్టీకరణ
    1) సాధారణీకరించును
    2) సరైన ప్రయోగ విధానం సూచించును
    3) కారణాలు తెలుపును 4) ప్రాగుక్తీకరించును
38. విద్యార్థులు వివిధ రకాల దారాల మందాలను కనుగొనడానికి చేసే ప్రాజెక్టు?
    1) అధ్యయన 2) అన్వేషణ
    3) పరిశీలన 4) సృజనాత్మకత
39. రెండు వేర్వేరు పదార్థాలతో తయారు చేసిన రెండు ఏకరీతి కాఫీ కప్పుల్లో ఉష్ణ నిల్వ ధర్మాన్ని పోల్చే ప్రయోగం రకం?
    1) ఉదాహరణ 2) ఉత్పాదన3) పరిమాణాత్మక ఫలితాలు కనుగొనడం 4) నిరూపణ
40. అనుకూల శాబ్దిక పునర్బలనం ఎంపిక చేయండి
    1) తల ఊపడం 2) ముఖ కవళికలు మార్చడం
    3) బహుమానం
    4) మాటల ద్వారా ప్రశంసించడం
41. కిందివానిలో అధ్యయన పర్యటనల కన్నా మూర్త అనుభవాన్ని ఇచ్చేవి?
    1) ప్రదర్శనలు 2) నాటకీకరణాలు
    3) టీవీ కార్యక్రమాలు 4) నిశ్చల చిత్రాలు

సమాధానాలు

1) 3	10) 3	19) 1	28) 2	37) 1
2) 1	11) 4	20) 1	29) 3	38) 3
3) 2	12) 2	21) 3	30) 3	39) 4
4) 2	13) 1	22) 4	31) 3	40) 4
5) 3	14) 4	23) 2	32) 1	41) 2
6) 3	15) 3	24) 1	33) 3	
7) 1	16) 1	25) 4	34) 2	
8) 2	17) 2	26) 3	35) 2	
9) 2	18) 4	27) 1	36) 4	

అడ్మిషన్స్



వామ్నికామ్

పుణెలోని వైకుంఠ మెహతా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కో-ఆపరేటివ్ మేనేజ్‌మెంట్(వామ్నికామ్) పీజీ డిప్లొమా కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

పీజీ డిప్లొమా కోర్సు - అగ్రి బిజినెస్ & మేనేజ్‌మెంట్

అర్హత: డిగ్రీ. క్యాట్/మ్యాట్/గ్జాట్/సీమ్యాట్/ఎటిఎంఎ ఉత్తీర్ణత. **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 2018 మార్చి 31
వెబ్‌సైట్: https://vamnicom.gov.in/content/post-graduatediplomamanagement

షిప్పింగ్ కార్పొరేషన్

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్ కోర్సులో ప్రవేశానికి అవివాహితుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.
సీట్ల సంఖ్య: 40. **అర్హత:** బిఇ, బిటెక్(మెకానికల్)
వయోపరిమితి: 28 సంవత్సరాలు
ఎంపిక: ఆన్‌లైన్ రాత పరీక్ష
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 2018 జనవరి 20
హార్డ్‌కాపీల సమర్పణకు చివరి తేదీ: 2018 జనవరి 23
రాత పరీక్ష తేదీ: 2018 ఫిబ్రవరి 4
వెబ్‌సైట్: http://www.shipindia.com/careers/fleet-personnel.aspx

ఎన్‌పిటిఐ

నైవేలీలోని నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌పిటిఐ)లో గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ కోర్సు

అర్హత: బిఇ(మెకానికల్/ఎలక్ట్రికల్/ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్/ప్రొడక్షన్/కంట్రోల్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్)
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 19
చిరునామా: The Director / Head of Institute National Power Training Institute, Southern Region, Block-14 Neyveli- 607 803, Tamilnadu.

సర్వేపల్లి



ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డి వినియోగించాలి

మనుబోలు, జనవరి 4: మరుగుదొడ్డి నిర్మించుకున్న ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఉపయోగించాలని వీఆర్వో నాగార్జున రెడ్డి అన్నారు. ఆత్మగౌరవదీక్షలో భాగంగా గురువారం విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాల నుంచి విద్యార్థులు ర్యాలీగా వైఎస్ విగ్రహం వరకు వెళ్ళి మానవహారంగా ఏర్పడ్డారు.

సంక్షిప్తం

సీఎం కోసం వీఎస్‌యూలో ముమ్మర ఏర్పాట్లు

వెంకటాచలం, జనవరి 4: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాక కోసం విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో ఏర్పాట్లు ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం ఉదయం హెలికాప్టర్ ద్వారా నేరుగా వీఎస్‌యూలో దిగనున్నారు. అందువల్ల జిల్లా యంత్రాంగం వీఎస్‌యూలో హెలిపాడ్‌ను తయారు చేస్తున్నారు. పార్కింగ్, సభా వేదిక తదితర ఏర్పాట్లలో అధికారులు తలమునకలై ఉన్నారు. ఈ క్రమంలో గురువారం ఎస్పీ రామకృష్ణ వీఎస్‌యూకు వచ్చి ఏర్పాట్లు పరిశీలించి నెల్లూరు రూరల్ సీఐ శ్రీనివాసులు రెడ్డికి పలు సూచనలు చేశారు.

నేడు దుగ్గుంటలో 'కాకాణి' పల్లెనిద్ర

పొదలకూరు, జనవరి 4: మండలంలోని దుగ్గుంట పంచాయతీలో శుక్రవారం రాత్రి సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్ రెడ్డి పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహిస్తారని వైఎస్సీపీ మండల కన్వీనర్ పెదమల్లు రమణారెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. తొలుత దుగ్గుంట పంచాయతీ పరిధిలోని కొనగలూరులో పర్యటించి రచ్చబండ వద్ద ప్రజల సమస్యల తెలుసుకుంటారని పేర్కొన్నారు.

చిన్నారులకు పలకలు, ప్లేట్లు పంపిణీ

మనుబోలు, జనవరి 4: కాగితాలపూరు గ్రామంలోని రెండు అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు గురువారం తహసీల్దార్ బీ లీలారాణి చేతుల మీదుగా పలకలు,ప్లేట్లు, గ్లాసులు, కుర్చీలు అందజేశారు. గ్రామానికి చెందిన ప్రవాసాంధ్రుడు గోను శ్రీనువాసులు తండ్రి వెంకటరమణయ్య 45మందికి పలకలు, గ్లాసులు,ప్లేట్లు అందించారు. సర్పంచు భర్త గోను దశయ్య రెండు కేంద్రాలకు నాలుగు కుర్చీలు, జన్మభూమి కార్యక్రమంలో ముగ్గుల పోటీలలో పాల్గొని విజేతలైన 32మంది మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గోను సోదరులు, సర్పంచు గోను శైలజ పాల్గొన్నారు.

జగనన్నకోసం సదస్సుకు తరలిరండి

మనుబోలు, జనవరి 4: నేడు నెల్లూరు టౌన్‌హాలులో వైసీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జగనన్నకోసం సదస్సుకు యువత తరలిరావాలని వైసీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. ఆయన గురువారం మనుబోలులో మాట్లాడుతూ జగనన్న కోసం సదస్సుకు వైసీపీ నాయకురాలు, ఎమ్మెల్యే రోజా, జక్కంపూడి రాజా, ఎంపీలు వై.వి. సుబ్బారెడ్డి, మేకపాటి రాజమోహన్‌రెడ్డి, వరప్రసాద్ రావు, జిల్లాలోని ఎమ్మెల్యేలు, జిల్లా పార్టీ అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి రానున్నారని చెప్పారు.

టీడీపీతోనే సిమెంటు రోడ్లకు శ్రీకారం



తోటపల్లి గూడూరు: రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న మంత్రి సోమిరెడ్డి



ముత్తుకూరు: తాళ్లపూడిలో సిమెంటు రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి సోమిరెడ్డి

తోటపల్లిగూడూరు, జనవరి 4 : రాష్ట్రంలో మొట్టమొదట సిమెంటు రోడ్లకు శ్రీకారం చుట్టింది తెలుగుదేశం ప్రభుత్వమేనని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి చెప్పారు. మండలంలోని మల్లికార్జునపురం గ్రామంలో గురువారం జరిగిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సమస్యలను గ్రామల్లోనే పరిష్కరించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారులను పంపి జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మట్టి రోడ్డు ఉండకూడదనే సంకల్పంతో మొట్టమొదట సీసీరోడ్లు నిర్మించడం జరిగిందన్నారు. గడిచిన నాలుగేళ్ల కాలంలో మల్లికార్జునపురంలో 37 రోడ్లను రూ.1.60కోట్ల నిధులతో సీసీ రోడ్లుగా మార్చడం జరిగిందన్నారు. తోటపల్లి గూడూరు మండలంలో స్వచ్ఛభారత్ కింద 6వేల మరుగుదొడ్లు ఇప్పటికే పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు బొమ్మి సురేంద్ర, చినబాబిరెడ్డి, చిల్లకూరు ప్రవీణ్‌రెడ్డి, గంగాధర్, కావలిరెడ్డి సురేంద్రరెడ్డి, మహేష్‌రెడ్డి, బైనబోయిన శీనయ్య, తాళ్లూరు వెంకటరమణయ్య, పాకం వెంకయ్య, రఘుబాబు, ఎంపీడీవో హేమలత, డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంఎవో జ్యోత్స్న, పీఆర్ఏఈ శ్రీనివాసులు, హౌసింగ్ ఏఈ వెంకటేశ్వర్లు, వెలుగు ఏపీఎం సూరిబాబు పాల్గొన్నారు.

ముత్తుకూరు: రైతులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా తక్షణం పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. ముత్తుకూరు మండలం తాళ్లపూడి, మామిడిపూడిలో గురువారం జరిగిన జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలో పార్టీ రహితంగా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. పతి పక్ష ఎమ్మెల్యే గ్రామమైన తోడేరుకు సాగునీరు పంపిణీ చేశామని గుర్తు చేశారు. జన్మభూమి ద్వారా ప్రతి ఇంటికీ ప్రభుత్వ పథకాలను

▸▸ జన్మభూమిలో మంత్రి సోమిరెడ్డి

తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామన్నారు. మామిడిపూడి సభలో టీడీపీ వారికే పింఛన్లు ఇస్తున్నారన్న ఆరోపణ చేసిన కాకి రవిపై మంత్రి మండిపడ్డారు. అర్హత ఉంటే దరఖాస్తు చేసుకోండి.. అంతే తప్ప అర్థంలేని విమర్శలు మానమంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు రుణమాఫీ, ఉచిత విద్యుత్, రేషన్‌కార్డులు, పింఛన్లు వంటి హామీలను నెరవేర్చడంతో పాటు పేదలకు బతుకు దీమా కల్పించే చంద్రన్న బీమా, అన్ని మతాల వారికి పండుగ కానుకల పంపిణీ వంటి కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. అనంతరం ఆయన తాళ్లపూడిలో ఎన్టీఆర్ గృహాలకు శంకుస్థాపన, సిమెంట్ రోడ్లకు ప్రారంభోత్సవం చేశారు. ఉచిత పశువైద్య శిబిరాన్ని ప్రారంభించి లేగదూడలకు వాక్సిన్లు వేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, నాయకులు వేణుంబాక వెంకటశేషారెడ్డి, ఈదూరు రామ్మోహన్‌రెడ్డి, మునుకూరు రవికుమార్ రెడ్డి, దువ్వూరు విశ్వమోహన్‌రెడ్డి, కొత్తపల్లి రమేష్, ఈదూరు రామ్‌ప్రదీప్‌రెడ్డి, నీలం మల్లికార్జునయాదవ్, యల్లంగారి రమణయ్య, ఎంపీటీసీలు ఉష, ప్రసాద్‌శర్మ, సర్పంచులు సుభాషిణి, మొలకమ్మ, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రశాంతి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవ చేయడమే చిన్మయ మిషన్ లక్ష్యం



రంగవల్లులను తీర్చిదిద్దుతున్న మహిళలు

పొదలకూరు, జనవరి 4: ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా చిన్మయ మిషన్‌ను ఏర్పాటు చేసినట్లు మిషన్ వ్యవస్థాపకుడు కుమార్‌స్వామిరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని సాయిబాబా మందిరంలో గురువారం చిన్మయ మిషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. పట్టణంలోని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగవల్లులను తీర్చిదిద్దారు. వివిధ ఆకృతుల్లో రంగులతో తీర్చిదిద్దిన రంగవల్లులు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కుమార్‌స్వామిరెడ్డి మాట్లాడుతూ చిన్మయ మిషన్ మహిళలకు తోలిప్రాధాన్యమిస్తుందన్నారు. అందులో భాగంగా ప్రతి ఏటా సంక్రాంతి సందర్భంగా ఈ రంగవల్లుల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజేతలకు సాయి బాబా మందిరం పాలకవర్గం ఆధ్వర్యంలో మెమెంటోలను అందజేశారు. ముగ్గులపోటీల న్యాయనిర్ణేతలుగా లక్ష్మీప్రశాంతి, పద్మజారాణి, సుజాత, ఉమాశర్మ, చిన్మయ మిషన్ నిర్వాహకులు డాక్టర్ చీమకుర్తి వెంకటేశ్వరరావు, ఎం వెంకటరెడ్డి, ప్రేమశంకర్, జద్మయ్య నాయుడు, రాంప్రసాద్, బాలభవన్ డైరెక్టర్ సుభద్రాదేవి, షిరిడీ సాయి సేవా సమితి పాలకవర్గం చీమకుర్తి కృష్ణయ్య, నాగిశెట్టి దామోదర్‌రావు, తరుగు ప్రభాకర్, అక్కాకుల ఆనందరావు, పంగులూరు సుబ్బానాయుడు తదితరులు పాల్గొన్నారు. అనంతరం చిన్మయ మిషన్ ఆధ్వర్యంలో 500మందికి అన్నవితరణ చేశారు.

సమాజ వికాసమే ప్రభుత్వ లక్ష్యం : ఈవోపీఆర్డీ



మర్రిపల్లిలో సంక్రాంతి కానుకలు అందజేస్తున్న సర్పంచు అంకమ్మ

పొదలకూరు, జనవరి 4: సమాజ వికాసమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నట్లు పొదలకూరు ఈవోపీఆర్డీ నారాయణరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని మర్రిపల్లిలో గురువారం జన్మభూమి - మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క కుటుంబం ఆర్థికంగా బాగుండాలనే ఆలోచనతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కాపు కార్పొరేషన్ల ద్వారా కోట్లాది రూపాయలు రాయితీ రుణాలు అందజేస్తున్నట్లు వివరించారు. అనంతరం అన్ని ప్రభుత్వశాఖల ద్వారా పేదలకు అందుతున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా గర్భిణులకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచు కోసూరు అంకమ్మ, ఏఎంసీ డైరెక్టర్ వెంపులూరు పుల్లయ్య గౌడ్, గ్రామస్థులు కోసూరు సుబ్రహ్మణ్యం, వెంపులూరు పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు. విరువూరులో సర్పంచు బచ్చల సురేష్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో జన్మభూమి - మా ఊరు కార్యక్రమం నిర్వహించి లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేశారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి

మనుబోలు, జనవరి 4: పేదల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమపథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గూడూరు డీఎల్‌పీవో వీరయ్య చౌదరి అన్నారు. మండలంలోని కాగితాలపూరు, చెర్లోపల్లి పంచాయతీల్లో గురువారం జన్మభూమి-మా ఊరు గ్రామసభలను అధికారులు నిర్వహించారు. కాగితాలపూరు జన్మభూమి కార్యక్రమానికి ప్రత్యేకాధికారిగా వచ్చిన డీఎల్‌పీవో జన్మభూమి జరుగుతున్న తీరును పరిశీలించారు. పథకాల ప్రగతి నివేదికలు చదివి వినిపించిన తరువాత ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణీలకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలను తహసీల్దార్ బి. లీలారాణి, మహిళా ప్రజాప్రతినిధులు నిర్వహించారు. అనంతరం అర్హులకు రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచు గోను శైలజ, ఎంపీటీసీ రమాదేవి, జన్మభూమి కమిటీ సభ్యురాళ్ళు పద్మ,లీలావతి, టీడీపీ నాయకులు వెడిచెర్ల వెంకటరమణారెడ్డి, కార్యదర్శి కృష్ణవేణి, వీఆర్వో సప్తగిరి పాల్గొన్నారు.

జన్మభూమి ద్వారా సమస్యల పరిష్కారం

వెంకటాచలం,జనవరి 4 : జన్మభూమి-మా ఊరు కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారమవుతాయని ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు చాట్ల వెంకటసుబ్బయ్య అన్నారు. పాలిచెర్లపాడు గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన జన్మభూమి గ్రామ సభలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ విస్తరణాధికారి రవీంద్రబాబు, మండల విద్యాధికారి కొండయ్య, మండల వ్యవసాయాధికారి చక్రవర్తి, జన్మభూమి కమిటీ అధ్యక్షులు కొండయ్య, గ్రామ కార్యదర్శి పేరయ్య, వీఆర్వో రామయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య

వెంకటగిరి

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

వెంకటగిరి, జనవరి 4: వెంకటగిరి పట్టణంలోని రైల్వే స్టేషన్ నుంచి కైవల్యా నది వంతెన వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా , విద్యుత్ స్తంభాల మార్పులు, లైన్ల మరమ్మతుల కారణంగా శుక్రవారం ఏపీటీఎఫ్ కాలనీ, కోళ్ల ఫారం, రైల్వే స్టేషన్ ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు డిస్కం ఏఈ జయకృష్ణ తెలిపారు. ఆయా ప్రాంత ప్రజలు సహకరించవలసిందిగా ఆయన కోరారు.



వెంకటగిరి: జన్మభూమి సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే



డక్కిలి: మాట్లాడుతున్న చెలికం శంకరరెడ్డి



రాపూరు: సంక్రాంతి కానుక అందజేస్తున్న వెంకటేశ్వర్లు రెడ్డి

సంక్షిప్తం

ఆటల పోటీలు



ఆటల పోటీలో విద్యార్థినులు

డక్కిలి, జనవరి 4 : జన్మభూమి - మాఊరు, సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని గురువారం కందలవారిపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయురాలు ఉప్పల సరళకుమారి తెలిపారు. విజేతలకు జన్మభూమి - మా ఊరు గ్రామ సభల్లో బహుమతులు అందజేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

వెంకటగిరి(టౌన్): జనవరి 4: పట్టణంలోని మల్లమ్మగుడి వీధికి చెందిన చేనేత కార్మికురాలు కొడవల నిర్మలమ్మ గురువారం మృతి చెందడంతో ఆమె కుటుంబానికి ఎన్‌వీఆర్ ఛారిటబుల్ ట్రస్టు అధినేత నక్కా వెంకటేశ్వర్లరావు రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా చేనేత కార్మికులను ఆదుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాడా జానకి రామయ్య, రొంటల చిన్నా, కసరు వెంకట సుబ్బయ్య, గాజుల సుబ్రమణ్యం, పాల కృష్ణప్ప, తదితరులు పాల్గొన్నారు.

వెంకటగిరి, జనవరి 4: వెంకటగిరి పట్టణ పరిధిలోని 12 వార్డు మల్లమ్మ గుడి వీధికి చెందిన కొడవలి నిర్మల గురువారం మృతి చెందారు. మృతురాలికి నివాళులర్పించిన మున్సిపల్ ఛైర్‌పర్సన్, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంత్యక్రియల నిమిత్తం రూ 3వేలు ఆర్థిక సాయం అందజేశారు.

విద్యార్థుల ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

రాపూరు, జనవరి 4: రాపూరులో జూనియర్ కళాశాల విద్యార్థులు గురువారం ర్యాలీ చేపట్టారు. ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డి నిర్మించుకోవాలని, తప్పని సరిగా వినియోగించుకోవాలంటూ నినాదాలు చేశారు. ర్యాలీని ప్రిన్సిపాల్ సుచరిత ప్రారంభించారు. రాపూరు మండలంలోని అన్ని పాఠశాలల్లో గురువారం ఆత్మగౌరవ ర్యాలీలు నిర్వహించినట్లు ఎంఈవో శ్రీనివాసులు తెలిపారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరూ ఇంటి కొక మరుగుదొడ్డి నిర్మించుకోవాలని, ఆరుబయట మలవిసర్జన విడనాడాలంటూ విద్యార్థులు నినాదాలు చేసినట్లు వివరించారు.

రూ.45 కోట్లతో వెంకటగిరి అభివృద్ధి

» ఎమ్మెల్యే కురుగొండ్ల

వెంకటగిరి, జనవరి 4: వెంకటగిరి పట్టణంలో ఫ్రాంఛైజ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ప్లాన్ కింద రాష్ట్ర ప్రభుత్వం రూ .45 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. గురువారం పట్టణంలోని 7,8,9 వార్డుల్లో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమాల్లో మున్సిపల్ ఛైర్‌పర్సన్ దొంతు శారద, ఆయా వార్డుల కౌన్సిలర్లు పట్టమనేని మునిలక్ష్మి, కందాటి కల్యాణిలతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ పనులకు త్వరలో టెండర్లు ఆహ్వానించనున్నట్లు తెలిపారు. 2019 నాటికి పట్టణమంతా సీసీ రోడ్లు వేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. వార్డు కౌన్సిలర్ మచ్చల శంకరయ్య మృతికి సంతాపం తెలియచేశారు. ఎన్‌టీఆర్ సుజలధార పథకం కింద ఏర్పాటు చేయనున్న మినరల్ వాటర్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేశారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారి శ్రీమన్నారాయణ, మున్సిపల్ కమిషనర్ నరేంద్రకుమార్ ఏఎంసీ ఛైర్మన్ పులికొల్లు రాజేశ్వరరావు, నాయకులు బీరం రాజేశ్వరరావు, మంకు ఆనంద్, కౌన్సిలర్లు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

చంద్రబాబు పాలన స్వర్ణయుగం

డక్కిలి,జనవరి 4 :ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో ప్రజలు స్వర్ణయుగం చూస్తున్నారని విక్రమసింహపురి ఆర్టీసీ రీజియన్ మాజీ ఛైర్మన్ చెలికం శంకరరెడ్డి అన్నారు. గురువారం మాదవాయపాళెంలో నిర్వహించిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ రాబోవు తరాలకు చంద్రబాబు పాలన దిక్సూచిగా నిలుస్తుందన్నారు. మాదవాయపాళెంలో దళితులకు కేటాయించిన 300 ఎకరాల భూములకు హద్దులు చూపిస్తే వారి జీవన స్థితిగతుల్లో మార్పు తీసుకువచ్చిన వారమవుతామన్నారు. ఎమ్మెల్యే రామకృష్ణ సహకారంతో వెలికంటేరు ఆనకట్ట నిర్మాణం చేపడతామన్నారు. అనంతరం రేషన్‌కార్డులు, పింఛన్లు, ఎన్‌టీఆర్ గృహ పత్రాలు, చంద్రన్న కానుకలు అందచేశారు. ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. దగ్గవోలు, అముదూరులో గ్రామ సభలు ప్రశాంతంగా జరిగాయి. ఎంపీపీ పోలంరెడ్డి వెంకటరెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు ఏలేశ్వరం రామచంద్రయ్య నాయుడు, మాదవాయపాళెం గ్రామ సర్పంచు కోటయ్య, దేవులపల్లి ఎంపీటీసీ సభ్యుడు గద్దం రాఘవరెడ్డి, తహసీల్దార్ మునీర్‌బాషా, ఎంపీడీవో విజయలక్ష్మి, ఏవో సుజాత, డిప్యూటీ తహసీల్దార్ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వడ్డీ రాయితీ అందడం లేదు

కలువాయి, జనవరి 4 : పంట రుణాలు సక్రమంగా చెల్లించినా, మూడేళ్లుగా వడ్డీ రాయితీ అందడం లేదని రైతులు తోపుగుంట, బాలాజీరావుపేట గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమి మాఊరు గ్రామసభల్లో అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. బ్యాంకర్లతో మాట్లాడి వడ్డీ రాయితీ అందేలా చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. అనంతరం రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. ఎంపీడీవో సుగుణమ్మ, తహసీల్దారు రవీంద్రనాథ్, సర్పంచులు రమణయ్య నాయుడు, జి. వెంకటేశ్వర్లు నాయుడు, అధికారులు పాల్గొన్నారు.

పేదవాని బాగే ప్రభుత్వ లక్ష్యం

శానాయపాళెం (రాపూరు) జనవరి 4: పేదవాని బాగే ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ మండల అధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర్లురెడ్డి అన్నారు. శానాయపాళెంలో జన్మభూమి - మా ఊరు గ్రామసభలో మాట్లాడారు. చంద్రన్న సంక్రాంతికానుక, రేషన్‌కార్డులు అందజేశారు. ఎంపీటీసీ రాధయ్య, సర్పంచు రాజేశ్వరమ్మ, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, సీడీపీవో పాల్గొన్నారు.

వెంకటగిరి(టౌన్), జనవరి 4: జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో నాగమణి అన్నారు. వల్లవేడులో ఎంపీడీవో, మొగిలిగుంటలో తహసీల్దారు రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సమస్యలు జన్మభూమిలోనే పరిష్కరమవుతాయన్నారు. రేషన్‌కార్డులు, పింఛన్లు రానివారు అర్జీలు అందజేయాలన్నారు. అనంతరం రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికీ ఉపాధి ప్రభుత్వ లక్ష్యం

వెంకటగిరి,జనవరి 4: ప్రతి కుటుంబం నెలకు రూ. 10 వేలు సంపాదించుకునేలా ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో మహిళా ప్రాంగణం ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ పూర్తి చేసిన కాపు మహిళలకు కాపు కార్పోరేషన్ అందించిన కుట్టు మిషన్లు మున్సిపల్ ఛైర్‌పర్సన్ దొంతు శారదతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు స్వయం సాధికారత సాధించేందుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందన్నారు. సంచార జాతుల వారికి కూడా ప్రభుత్వం ఆర్థిక తోడ్పాటును అందిస్తుందన్నారు. వెంకటగిరి పట్టణ పరిధిలో సంచార జాతులకు చెందిన 81 మంది దరఖాస్తు చేసుకున్నారని, తొలి విడతగా 30 మందికి ఆర్థిక సాయం అందించనున్నట్లు వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లే బాధ్యత మహిళలదేనన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ప్రాంగణం జిల్లా అధ్యక్షురాలు మల్లి నిర్మల, ఏఎంసీ ఛైర్మన్ పులికొల్లు రాజేశ్వరరావు, బీరం రాజేశ్వరరావు, మంకు ఆనంద్, ఎంపీడీవో నాగమణి తదితరులు పాల్గొన్నారు.



కుట్టుమెషీన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

సిమెంటు రోడ్డుకు భూమిపూజ



భూమిపూజ చేస్తున్న మధుసూదనరావు

నవాబుపేట(రాపూరు)జనవరి 4: రాపూరు మేజర్ పంచాయతీ పరిధిలోని నవాబుపేట కాలనీలో సిమెంటు రోడ్డు పనులకు టీడీపీ నాయకుడు తుమ్మలపల్లి మధుసూదనరావు గురువారం భూమిపూజ చేశారు. రూ.10లక్షల గ్రామ పంచాయతీ, ఉపాధి నిధులతో ఈ పనులు చేపడుతున్నామన్నారు.

డక్కిలిలో నేడు ఎమ్మెల్యే పర్యటన

డక్కిలి, జనవరి 4 : మండలంలోని తీర్థంపాడు, చాపలపల్లి, దందవోలు గ్రామాల్లో శుక్రవారం నిర్వహించే జన్మభూమి - మాఊరు గ్రామ సభలకు ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ హాజరు అవుతారని మండల టీడీపీ అధ్యక్షుడు పోలంరెడ్డి కోటేశ్వరరెడ్డి తెలిపారు. జన్మభూమి - మా ఊరు సభల్లో ప్రజలందరూ పాల్గొని తమ సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని కోరారు.

స్థాయి మించి మాట్లాడితే మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది

» బొమ్మిరెడ్డికి టీడీపీ నేతల హెచ్చరిక



విలేఖరులతో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

వెంకటగిరి,జనవరి 4: స్థాయి మించి మాట్లాడితే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని టీడీపీ నాయకులు జడ్పీ ఛైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డిని హెచ్చరించారు. గురువారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. బొమ్మిరెడ్డి కేవలం జడ్పీటీసీ సభ్యుడు మాత్రమేనని, టీడీపీ జడ్పీటీసీ సభ్యుడితో పోటీ చేసి గెలిచిన తర్వాత ఆయన మాట్లాడాలని సవాల్ విసిరారు. అధికారం కోసం పార్టీలు మార్చే నైజం తమ ఎమ్మెల్యేకు లేదన్నారు. అభివృద్ధి కనపడలేదంటే ఆయన కళ్ళుండీ గుడ్డివాడైనట్లేనని ఎద్దేవా చేశారు. ఇక నైనా స్థాయి తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ దొంతు శారద, ఏఎంసీ ఛైర్మన్ పులికొల్లు రాజేశ్వరరావు, నాయకులు ఏలేశ్వరం రామచంద్రయ్య, పోలంరెడ్డి వెంకటరెడ్డి, బీరం రాజేశ్వరరావు, దొంతు బాలకృష్ణ, కేవీకే ప్రసాద్ నాయుడు, మగ్గం వెంకటాచలం పాల్గొన్నారు.

మద్యం స్వాధీనం

రాపూరు, జనవరి 4: రాపూరులో ఎస్‌టీఎఫ్ అధికారులు దాడులు నిర్వహించి మద్దెలమడుగు సెంటరు వద్ద 20 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. ఏపూరు గ్రామానికి చెందిన కింంరెడ్డిని గురువారం అరెస్టు చేసినట్లు ఇన్‌చార్జి సీఐ మల్లికార్జునరావు తెలిపారు.



నిందితుడితో పోలీసులు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 5, 6, 8



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రకటనలు, బోధన రంగాల వారికి అనుకూలం. చిన్నారుల విషయంలో బాధ్యతను నిర్వర్తిస్తారు. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతములు, చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రయాణాల్లో అసౌకర్యం కలుగుతుంది. వేడుకలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. కుటుంబ సభ్యుల వైఖరి ఆవేదన కలిగిస్తుంది. రియల్ ఎస్టేట్, గృహ నిర్మాణ రంగాల వారికి ఉత్సాహం కలిగించే సమాచారం అందుతుంది. సంకల్పం ఫలిస్తుంది.



మిథునరాశి: (మే21-జూన్21): సన్నిహితుల ఆరోగ్యం కలవరపెడుతుంది. విద్య, ప్రయాణాలు, కాంట్రాక్టు వ్యవహారాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రవాణా, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): బహుమతులు అందుకుంటారు. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో ఆర్థికంగా లాభిస్తుంది. పెట్టుబడుల్లో నిదానం అవసరం. విలువైన వస్తువులు సేకరిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలుఫలిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఉద్యోగం, నూతన వ్యాపార విషయాల్లో ప్రోత్సాహకరం. ఆరోగ్యంపై దృష్టి సారిస్తారు. పట్టుదలతో పనిచేసి లక్ష్యాలు సాధిస్తారు. విందు, వినోదాల్లో పరిమితి పాటించాలి. వ్యాపార వ్యవహారాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం. సినీ, రాజకీయ రంగాల వారికి శుభప్రదం. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ఆటంకాలు ఎదురవుతాయి. దూరంలో ఉన్న ప్రియతముల కలయిక ఆనందం కలిగిస్తుంది.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. గృహ రుణాలు మంజూరవుతాయి. సహకార సంఘాలు, కాలనీ సమావేశాల్లో అసౌకర్యం కలుగుతుంది. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. వేడుకలు, శుభకార్యాలకు ఏర్పాట్లు చేస్తారు.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. ఇంటర్వ్యూలలో ఆశించిన ఫలితాలు రాకపోవచ్చు. ప్రముఖులతో సమావేశాలు సత్ఫలితాలనిస్తాయి. పెద్దల సహకారంతో విద్యా సంస్థలతో పనులు పూర్తిచేస్తారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అంచనాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో బంధుమిత్రుల సహకారం లభిస్తుంది. సంకల్పం ఫలిస్తుంది. ఆర్థికపరమైన సమావేశాలు, చర్చల్లో నిరాశ తప్పకపోవచ్చు. దూర ప్రయాణాలకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): రుణ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. సంస్మరణలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. పాత వస్తువుల విక్రయంపై దృష్టి సారిస్తారు. లక్ష్య సాధనలో గత అనుభవం తోడ్పడుతుంది. పెట్టుబడులపై దృష్టి పెడతారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రత్యర్థులపై కన్నేయండి. బృంద కార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. న్యాయ పోరాటాల్లో విజయం దోబూచులాడే అవకాశం ఉంది. దూరంలో ఉన్న బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): కొత్త పనుల ప్రారంభానికి అనుకూల సమయం కాదు. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. సహోద్యోగుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. వృత్తిపరమైన శిక్షణకు అనుకూలం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

రుణ సమస్యల పరిష్కారానికి
కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం

నెల్లూరు(కలెక్టరేట్), జనవరి 4 : వివిధ సంక్షేమ కార్పొరేషన్లకు సంబంధించి రుణాల గ్రౌండింగ్, పెండింగ్ సమస్యల పరిష్కారానికి కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్లో కంట్రోల్ రూంను గురువారం ఏర్పాటు చేశారు. ఈ కంట్రోల్ రూంను జేసీ-2 వీ వెంకటసుబ్బారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ల అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. కంట్రోల్ రూంలో ఈనెల 11వ తేదీ వరకు ఆయా కార్పొరేషన్ల అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. లబ్ధిదారులు ఆయా బ్యాంకులకు వెళ్లి యూనిట్ల గ్రౌండ్ చేయడానికి కావాల్సిన డాక్యుమెంటేషన్ పూర్తి చేయాలన్నారు. లబ్ధిదారులకు ఏమైనా సమస్యలు ఉంటే ఫోన్ ద్వారా ఈ క్రింది అధికారులకు తెలియ చేయవచ్చన్నారు.



కంట్రోల్‌రూం ప్రారంభం అనంతరం అధికారులతో మాట్లాడుతున్న జేసీ-2 వెంకటసుబ్బారెడ్డి

అధికారి పేరు	కార్యాలయం	ఫోన్ నెంబరు
కె. శ్రావణి, డీఈవో	ఎస్సీ కార్పొరేషన్	8074019535
శిల్ప, డీఈవో	ఎస్సీ కార్పొరేషన్	9000097330
జి. సౌజన్య, డీఈవో	సొసైటీ-కాపు కార్పొరేషన్	8555856155
కె. ఆదినారాయణ	కాపు కార్పొరేషన్	9440203000
పి. సరస్వతి	బీసీ కార్పొరేషన్	9949881280
కె. కిషోర్‌బాబు	ఐటీడీఏ	7036670251
పి. శాంతిస్వరూప్	ఐటీడీఏ	9848832817

స్వర్ణభారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీ

వెంకటాచలం, జనవరి 4 : స్వర్ణభారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీ వివేకానందుడి జయంతిని పురస్కరించుకుని పలు అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ కోటేశ్వరరావు ఓ ప్రకటనలో తెలిపారు. నెల్లూరు సర్వోదయ కళాశాలలో 7 వ తేదీ ఉదయం 10 నుంచి 12గంటల వరకు పోటీలు నిర్వహిస్తామన్నారు. పోటీలు మూడు విభాగాలుగా ఉంటాయన్నారు. మొదటి విభాగంలో 6 వ తరగతి నుంచి ఇంటర్ వరకు చదివే వారు అర్హులని, వీరు భిన్నత్వంలో ఏకత్వం అనే అంశంపై వ్యాసం రాయాల్సి ఉంటుందన్నారు. అదే విధంగా రెండో విభాగంలో అంకుర భారతం-అభ్యుదయ భారతం అనే అంశంపై వ్యాసం రాయాల్సి ఉంటుందని అందుకు డిగ్రీ కానీ పీజీ చదివే వారు అర్హులన్నారు. మూడో విభాగంలో నగదురహిత భారతం అనే అంశంపై వ్యాసం రాయాల్సి ఉంటుందని అందుకు 25 నుంచి 40 లోపు వయస్సు కలిగిన వారు అర్హులన్నారు. ఈ మూడు విభాగాల్లోనూ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఉంటాయన్నారు. మొదటి బహుమతిగా రూ.6000, ద్వితీయ బహుమతిగా రూ.4000, తృతీయ బహుమతిగా రూ.3000 లను అందజేస్తామన్నారు. బహుమతులను ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు చేతుల మీదుగా ఈ నెల 12 న జరిగే కార్యక్రమంలో అందజేస్తామని ఆయన వివరించారు.

గొట్టిప్రోలులో 10 నుంచి జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు

నాయుడుపేటరూరల్, జనవరి 4: మండలంలోని గొట్టిప్రోలులో ఈనెల 10 నుంచి 12వతేదీ వరకు పరసా పొండయ్య, రోశమ్మ మెమోరియల్ సౌజన్యంతో జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించనున్నారు. ఈ మేరకు గురువారం గొట్టిప్రోలులో నిర్వాహకులతో కలసి ఆహ్వాన పత్రికను మాజీ మంత్రి పరసా రత్నం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం లభిస్తుందని పేర్కొన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే మహిళలకు ముగ్గుల పోటీలు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందచేస్తామని తెలిపారు.



ఆహ్వానపత్రిక విడుదల చేస్తున్న పరసా రత్నం

రేపటి నుంచి అంతర్ జిల్లాల
క్రికెట్ పోటీలు

ఉదయగిరి, జనవరి 4: ఉదయగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో శనివారం నుంచి మూడు జిల్లాల స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గురువారం తెలిపారు. దిలావర్ డ్రీం డెవిల్స్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ పోటీల్లో నెల్లూరు, కడప, ప్రకాశం జిల్లాలకు చెందిన జట్లు పాల్గొంటాయని చెప్పారు. విజేతలకు ప్రథమ బహుమతి రూ.17,116, ద్వితీయ బహుమతి రూ.12,116 అందచేస్తామన్నారు. 83320 75441, 94407 17431కు సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

7న ఎస్టీయూ
జిల్లా కార్యవర్గ సమావేశం

నెల్లూరు (క్యాంపస్), జనవరి 4 : ఎస్టీయూ జిల్లా కౌన్సిల్ సమావేశం ఈనెల 7వతేదీ నెల్లూరులో జరుగుతుందని యూనియన్ రాష్ట్ర బాధ్యుడు రాజమనోహర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆ రోజు ఉదయం 10గంటలకు సుంకు చెంగన్న మున్సిపల్ హైస్కూలులో కార్యక్రమం జరుగుతుందన్నారు. యూనియన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ జోసఫ్ సుధీర్‌బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆదినారాయణ తదితరులు పాల్గొంటారని, ఉపాధ్యాయులు తరలిరావాలని కోరారు.

11 నుంచి జిల్లాస్థాయి
వాలీబాల్ పోటీలు

సంగం, జనవరి 4: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీఎస్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వింజం శ్రీహరి జ్ఞాపకార్థం జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నామని తెలుగునాడు విద్యార్థి సంఘం మండల శాఖ అధ్యక్షుడు తేజానాయుడు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలు ఈ నెల 11, 12 తేదీల్లో ఉంటాయని, గెలిచిన మొదటి ఐదు బృందాలకు వరుసగా రూ.7000, 5000, 3000, 2000, 1000ల వంతున నగదు బహుమతి అందజేస్తామన్నారు. ఆసక్తి ఉన్నవారు ఈ నెల 9వ తేదీలోపు నెం. 9160622713, 8639036698ల్లో సంప్రదించి బృంద పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

రేపు రెడ్డి వివాహ పరిచయ వేదిక

నెల్లూరు (సాంస్కృతికం), జనవరి 4 : జిల్లాలోని రెడ్డి వధూవరులకు వివాహ పరిచయ వేదికను శనివారం ఉచితంగా నిర్వహిస్తున్నట్లు 25 కళా సంఘాల గౌరవాధ్యక్షుడు అమరావతి కృష్ణారెడ్డి తెలిపారు. గురువారం నెల్లూరులోని అమరావతి హోటల్ చాంబర్‌లో ఈ కార్యక్రమ కరపత్రాలు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ పరిచయ వేదిక ఉదయం 10గంటలకు టౌనుహాలు రీడింగ్ రూమ్‌లో జరుగుతుందని చెప్పారు. తల్లిదండ్రులు వధూవరుల పోస్టు కార్డుసైజు ఫొటో, పూర్తి బయోడేటాతో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బండి శ్రీనివాసులురెడ్డి, డేగా రామచంద్రారెడ్డి, గళం రవీంద్రరెడ్డి, పీ చంద్రమోహన్ రెడ్డి, బీ మధుసూదన్‌రెడ్డి, అమీర్‌జాన్ తదితరులు పాల్గొన్నారు.



కరపత్రం ఆవిష్కరిస్తున్న కృష్ణారెడ్డి

చికెన్ ధరలు

వెన్‌కాబ్..

బాయిలర్ రైతు ధర	88
లేయర్	56
స్కిన్ చికెన్	160
స్కిన్‌లెస్ చికెన్	182
లేయర్ మాంసం	95

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్..

బాయిలర్ లైవ్	96
లేయర్ లైవ్	60
స్కిన్ చికెన్	156
స్కిన్‌లెస్	182
లేయర్	102

జలాశయాల్లో నీటిమట్టాలు

సోమశిల

పూర్తి సామర్థ్యం:	78 టీఎంసీలు
ప్రస్తుత నీటినిల్వ:	37.820 టీఎంసీలు
ఇన్‌ఫ్లో :	426 క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో :	3,200 క్యూసెక్కులు
ఆవిరి :	108 క్యూసెక్కులు

సంగం ఆనకట్ట

నీటిమట్టం	: 10.6 అడుగులు
కనిగిరి కాలువ	:1575 క్యూసెక్కులు
ఎడమ కాలువ	: 850 క్యూసెక్కులు
కనుపూరు కాలువ:	500 క్యూసెక్కులు
బీపీఆర్ కాలువ	: 780 క్యూసెక్కులు
నెల్లూరుచెరువుకాలువ :	30 క్యూసెక్కులు

బంగారం, వెండి ధరలు

22 క్యారెట్స్ బంగారం

గ్రాము ధర	- 2,806
సవర (8 గ్రాములు)	- 22,448
వెండి కిలో ధర	- 41,900
వెండి గ్రాము ధర	- 41.90

నిమ్మ ధరలు (బస్తా) గూడూరు

పచ్చివి: రూ.800 నుంచి రూ.1400 వరకు

పండ్లు: రూ.600 నుంచి రూ. 800 వరకు

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న వాటిని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.బఠాని

2. PEAS

3. मटर



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. hoscol ▶..............
2. mptele ▶..............
3. lyeolw ▶..............
4. inbraow ▶..............
5. lihodya ▶..............

పద్యం

మిరపగింజచూడ మీద నల్లగనుండు
కొరికిచూడ లోనజురుకు మనును
సజ్జనులగువారి సారమిట్లుండురా!
విశ్వదాభిరామ వినురవేమ.

భావం : మిరపకాయ నల్లగా ఉన్నా కొరికితే ఎంత కారంగా ఉంటుందో సజ్జనుల ప్రభావం అలాగే ఉంటుంది. దుర్జనులను మార్చే శక్తి వారికి ఉంటుంది.



ఒరటిల్వే ఎజేహ్లోంగ వానే... దక్షిణాఫ్రికాకు చెందిన ఈ బుడతడి వయసు ఐదేళ్లు. ఇతను ప్రపంచంలోనే అతి చిన్న క్లబ్ డీజేగా చరిత్ర సృష్టించాడు. ఏదో పేరుకు కాదు, అతని బుజ్జి చేతుల్లో డీజే చరిత్రలోని పలు రికార్డులు బద్దలవుతున్నాయి.

డీజే బుడతడు!

ఒరటిల్వే(డీజేఆర్చ్‌జూనియర్)ప్రపంచంలోనే అతి చిన్న వయస్సు డీజేగా గుర్తింపు పొందాడు అతనికి చిన్నతనంలో అతని తండ్రి ఆడుకోవటానికి ఐపాడ్ మిని ఇచ్చాడు. అందులో ఉన్న డీజే యాప్‌లతో ఆడుకోవటం ప్రారంభించాడు. క్రమంక్రమంగా అతనికి డీజే నైపుణ్యాలు అలా చిన్నతనంలోనే అలవాటయ్యాయి. ఆ తరువాత క్లబ్‌ల్లో నేరుగా వేదికలపైనే డీజేను ప్రాక్టీసు చేయటం ప్రారంభించాడు. అలా మూడేళ్ల వయసులోనే పోటీల్లో పాల్గొని పలు బహుమతులు సాధించాడు. అతనికి ప్రేక్షకుల గుంపులు ముందు డీజే ప్రదర్శన చేయటం అంటే చాలా ఇష్టం. కేవలం డీజేగా మాత్రమే కాదు తనదైన స్టైల్స్‌తోనూ ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తాడు. జొహన్నెస్‌బర్గ్‌లోని ఓ బార్‌లో గంటసేపు డీజేగా ప్రదర్శన కొనసాగించి ప్రపంచంలోనే అతి చిన్న వయుస్సు డీజేగా ఘనతను సాధించాడు. ఇంతకు ముందు ఈ రికార్డు జపాన్ బాలుడు ఆరేళ్ల బాలుడు త్సుకి మొరిటా పేరు మీద ఉంది. ఒరటిల్వే తండ్రి అతని గొప్పతనానికి మురిసిపోతున్నాడు.





సూక్తి

అద్దమే నా మంచి మిత్రుడు. ఎందుకంటే నేను ఏడ్చినప్పుడు అది తిరిగి నవ్వదు కనుక!!

- చార్లీ చాప్లిన్




చుక్కలు కలపండి





బొమ్మ గీయండి



నోరు తిరుగుతోందా?

I Have got a date at a quarter to eight, i will see you at the gate, so don't be late.



పొడుపు కథ

దాస్తే పిడికిలిలో దాగుతుంది.... తీస్తే ఇల్లంతా జారుతుంది.

అవునా?

నాలుకపై సుమారు 9వేల రుచి గ్రంథులుంటాయి.

సామెత

అందరికీ శకునం చెప్పే బల్లి తాను పోయి కుడితిలో పడ్డట్టు!


జవాబులు

జంబ్లింగ్‌వర్డ్స్:1. school 2. temple 3. yellow 4. rainbow 5. holiday పొడుపుకథ : దీపం వెలుగు జనరల్ నాలెడ్జ్ : న్యూయార్క్, నీడను గుర్తించండి:4

జనరల్ నాలెడ్జ్

ఐక్యరాజ్యసమితి ప్రధాన కేంద్ర ఎక్కడ ఉంది?

నీడను గుర్తించండి



హోరా హోరీ!

- జాతీయ టెన్నిస్ పోటీల్లో ముగిసిన క్వార్టర్స్
- నేడు సెమీ ఫైనల్స్

కావలిటౌన్, జనవరి 4: డీఆర్ మెమోరియల్ జాతీయ టెన్నిస్ టోర్నమెంట్ (అండర్-16)లో భాగంగా గురువారం క్వార్టర్ ఫైనల్స్ పోటీలు హోరాహోరీగా సాగాయి. స్థానిక విశ్వోదయ టెక్నికల్ అకాడమీ ఆధ్వర్యంలో విట్స్ ఇంజనీరింగ్ కళాశాల టెన్నిస్ క్రీడా ప్రాంగణంలో ఈ పోటీలు జరిగాయి. విశ్వోదయ టెక్నికల్ అకాడమీ చైర్మన్ దొడ్డ విద్యాధర్‌కుమార్‌రెడ్డి పోటీలను పర్యవేక్షించారు. బాల బాలికల విభాగాల్లో క్వార్టర్ ఫైనల్స్ సింగిల్స్, డబుల్స్ పోటీలు జరిగాయి. ఆలిండియా టెన్నిస్ అసోసియేషన్ నుంచి బెంగాల్‌కు చెందిన సోమనాథన్ చీఫ్ రెఫరీగా వ్యవహరించారు టోర్నమెంట్ కమిటీ డైరెక్టర్ దొడ్ల లిఖిత్‌రెడ్డి మాట్లాడుతూ శుక్రవారం సెమీఫైనల్స్, శనివారం ఫైనల్స్‌తో టోర్నమెంట్ ముగుస్తుందన్నారు. దేశంలోని 14 రాష్ట్రాలనుంచి 150 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో సత్తాచాటారన్నారు. ఆర్గనైజర్ అనుమాలశెట్టి రామక్రిష్ణ, పీడీలు మాల్యాద్రి, కోటేశ్వరమ్మ, ప్రసాద్‌రెడ్డి, విట్స్ రామకృష్ణలు పోటీలను పర్యవేక్షించారు.



బాలుర డబుల్స్ పోటీలో తలపడుతున్న క్రీడాకారులు

క్వార్టర్ ఫైనల్స్ విజేతలు వీరే...

బాలికల సింగిల్స్ కార్టర్ ఫైనల్స్‌లో తెలంగాణాకు చెందిన పావనిపాఠక్, సంజన సిరిమల్ల పై 6-4, 6-2 స్కోర్‌తో గెలుపొందింది. అదేవిధంగా ఏపికి చెందిన లక్ష్మీసాహితీ రెడ్డి 6-1, 6-4 స్కోరుతో జ్ఞానిత అసుపుపై గెలుపొందగా, తెలంగాణాకు చెందిన స్మృతి భాసిని తమిళనాడుకు చెందిన కిరణ్‌రాణిపై 6-3, 6-2 స్కోరుతో, తెలంగాణాకు చెందిన సంస్కృతి దమేరా6-3,6-3 స్కోరుతో సృజన రాయలుపై విజయం సాధించి సెమీఫైనల్స్‌కు ప్రవేశించారు.

● బాలుర సింగిల్స్ క్వార్టర్ ఫైనల్స్‌తో తమిళనాడుకు చెందిన భూపతి శక్తివేల్, తెలంగాణాకు చెందిన శశిధర్‌కోటాపై 6-0, 6-0 స్కోరుతో విజయం సాధించారు. హర్యానాకు చెందిన అమన్ దహియా, తమిళనాడుకు చెందిన ఆదిత్య కుమరన్‌పై 6-0, 6-0 స్కోర్‌తో, గుజరాత్‌కు చెందిన మోహిత్ బిన్‌దిడే, మహారాష్ట్రకు చెందిన రాహుల్‌గాంధీపై 6-3,6-2 స్కోరుతో, కర్ణాటకకు చెందిన అరనవ్ పతంగి తమిళనాడుకు చెందిన అనిరుధ్‌కుమార్‌పై 6-4, 5-7, 6-3 స్కోరుతో విజయం సాధించి సెమీఫైనల్స్‌కు ప్రవేశించారు.



బాలికల డబుల్స్ విజేతలతో బాల్‌బాయిస్

● బాలికల డబుల్స్ క్వార్టర్ ఫైనల్స్‌లో తెలంగాణాకు చెందిన సంస్కృతి దమేరా, స్మృతివాసిని జట్టు తమిళనాడుకు చెందిన కుందన, అదితి జట్టుపై 6-3,6-3 స్కోరుతో గెలుపొందారు. ఏపీకి చెందిన లక్ష్మిసాహితీరెడ్డి, జ్ఞానితఅసుపు జట్టు శ్రీచంద్రకళ, సంజనసిరిమల జట్టుపై 4-6, 6-4, 10-2 స్కోరుతో విజయం సాధించి సెమీఫైనల్స్‌కు ప్రవేశించారు

● బాలుర డబుల్స్‌లో అరనవ్‌పతంగి, హితేష్ జట్టు మోహిత్ ఫయాజ్, రాహుల్‌గాంధీ జట్టుపై 5-7, 6-1, స్కోరుతో విజయం సాధించి సెమీస్‌లోకి ప్రవేశించారు.

సంక్షిప్తం

ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు

బిట్రగుంట, జనవరి4: అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వఫలాలు అందేలా చూడటమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని కావలి మాజీ ఏఎంసీ చైర్మన్ దేవరాల సుబ్రహ్మణ్యం అన్నారు. బోగోలు మండలం అల్లిమడుగు పంచాయతీ కడనూతలలో గురువారం తహసీల్దార్ హరిబాబు అధ్యక్షతన జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి ఆయన హాజరయి గర్భిణులకు సీమంతం కార్యక్రమంలో భాగంగా పసుపు, కుంకుమ అందజేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ నీలిమ, టీడీపీ మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు, పైడి శ్రీహర్ష, ప్రసాద్‌రావు తదితరులు పాల్గొన్నారు. జువ్వలదిన్నె పంచాయతీలో ఎంపీడీవో వీ శేషయ్య ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమం జరిగింది.

పాఠశాలలో చిత్రపటాల ఏర్పాటుకు వితరణ

కొండాపురం, జనవరి4: మండలంలోని గొట్టిగుండాల ప్రాథమికోన్నత పాఠశాలలో జాతీయనాయకుల చిత్రపటాల ఏర్పాటుకు దాత నగదు సహాయం చేశారు. తూర్పు ఎర్రబల్లి గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ బసిరెడ్డి చినరాఘవరెడ్డి ఉపాధ్యాయుడు ఏ.బ్రహ్మయ్య విజ్ఞప్తిమేరకు రూ 10 వేల నగదును పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏ.సుబ్బారావుకు అందజేశారు. రాఘవరెడ్డి స్వగ్రామం తూర్పుఎర్రబల్లి అయినప్పటికీ గొట్టిగుండాల పాఠశాలకు నగదు అందజేయడంపై వారు అభినందించారు.

పాఠశాల తనిఖీ

ఉదయగిరి, జనవరి 4: మండల పరిధిలోని కోటాయపల్లి ప్రాథమిక పాఠశాలను గురువారం ఎంఈవో పి.మోహన్‌రావు తనిఖీ చేశారు. రికార్డులు, విద్యార్థుల హాజరు శాతం, మధ్యాహ్న భోజన పథకాలను పరిశీలించి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రిసోర్సుపర్సన్ బాబు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ శిక్షణ తరగతులకు తరలిరండి

సీతారామపురం, జనవరి 4: ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లో ఈనెల 6, 7వ తేదీల్లో నిర్వహించ తలపెట్టిన రెండు తెలుగు రాష్ట్రాల రాజకీయ శిక్షణ తరగతులకు మండలంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ కిరణ్ గురువారం పిలుపునిచ్చారు.

ఫ్లెమింగో ఫెస్టివల్‌కు ప్రత్యేక బస్సులు

ఉదయగిరిరూరల్, జనవరి 4: ఈనెల 7వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఫ్లెమింగో ఫెస్టివల్‌కు ఉదయగిరి డిపో నుంచి నేలపట్టు, అటకానితిప్ప భీములవారిపాళెంకు ప్రత్యేక బస్సు సర్వీసులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ ప్రతాప్ గురువారం తెలిపారు. పాఠశాల, కళాశాల యాజామాన్యలు కోరినట్లు బస్సులు ఏర్పాటు చేస్తామని, రానుపోను ఒకరికి రూ.400 చార్జీ చెల్లించాల్సి ఉంటుందన్నారు. అలాగే ప్రతినెల అమవాస్య రోజు వేనాడు దర్గాకు భక్తుల సౌకర్యార్థం అద్దె ప్రాతిపదికన బస్సులు నడుపుతామన్నారు.

సమస్యల పరిష్కారానికే జన్మభూమి



పొదుపు మహిళలకు రుణపత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే బొల్లినేని

జలదంకి, జనవరి4: ఐదోవిడత జన్మభూమిలో భాగంగా బుధవారం జలదంకి మండలం చోడవరం, రామవరప్పాడులో గ్రామసభలు జరిగాయి. చోడవరం సభలో ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు పాల్గొని ప్రజలు సమస్యలపై ఇచ్చిన అర్జీలను స్వీకరించారు. అనంతరం పొదుపుమహిళలకు రుణపత్రాలు, రైతులకు రుణమాఫీ పత్రాలు అందించారు. సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. అనంతరం ప్రజలనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికే ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మభూమి కార్యక్రమం ప్రవేశపెట్టారన్నారు. ఈ సభలో సర్పంచ్ నాగవేణి. టీడీపీ మండల కన్వీనర్ భాస్కర్‌రెడ్డి, నాయకులు గువ్వల వెంకట్రామిరెడ్డి, ఎం మాలకొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

కొండాపురం: మండలంలోని గొట్టిగుండాల, గొట్టిగుండాలపాలెం గ్రామాల్లో గురువారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా గొట్టిగుండాల సర్పంచ్ తిరుపాల్‌రెడ్డి, అధికారులు నూతన రేషన్‌కార్డులు, చంద్రన్నసంక్రాంతికానుకలు, పింఛన్లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ ప్రమీల, ఎంపీడీవో జీ.పిచ్చిబాబు, మండల టీడీపీ కన్వీనర్ బొట్లగుంట హరిబాబు, సెంట్రల్‌బ్యాంకు డైరెక్టర్ వై.క్రిష్ణయ్య, టీడీపీ ప్రధానకార్యదర్శి తిమోతి, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

శ్రీవారి బ్రహ్మోత్సవ దుకాణాలు వేలం



వేలం పాటలలో పాల్గొన్న చైర్మన్ పాశం, ఈవో వెంకటేశ్వర్లు

బిట్రగుంట, జనవరి4: బోగోలు మండలం కొండబిట్రగుంట శ్రీప్రసన్న వేంకటేశ్వర స్వామి ఫిబ్రవరిలో జరగనున్న బ్రహ్మోత్సవ వేలంపాటలు గురువారం ఈవో వెంకటేశ్వర్లు, ట్రస్ట్‌బోర్డు చైర్మన్ పాశం రవీంద్రబాబు ఆ్వధ్వర్యంలో గురువారం జరిగాయి. కొబ్బరికాయలు, పూజాద్రవ్యాలు, కొబ్బరిచిప్పలు పోగు చేసుకునే హక్కు గతేడాది రూ3.80 లక్షలు కాగా ఈసంవత్సరం రూ 3.85 లక్షలకు పెరిగింది. గతేడాది చెరుకు అమ్ముకునేందుకు వేలం పాట రూ 3.22 లక్షలు కాగా ఈఏడాది రూ 3.80 లక్షలకు పెరిగింది. అదేవిధంగా రంగులరాట్నం గతేడాది రూ 2.80 లక్షలుకాగా ఈఏడాది రూ 3.33 లక్షలకు పెరిగింది. శ్రీవారికి భక్తులు ఇచ్చినబియ్యం వేలంపాటలు నిలిపినట్లు వారు తెలియజేశారు. ఈకార్యక్రమంలో అల్లూరు గ్రూప్ టెంపుల్ అధికారి రవీంద్రారెడ్డి, పాలకమండలి సభ్యులు గాదంశెట్టి వేణుగోపాల్, అంజిరెడ్డి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

కావలిలో యువత రక్తదానం



రక్తదానం చేస్తున్న యువత

కావలి, జనవరి4: రీచ్ టు అన్‌రీచ్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం కావలి రెడ్ క్రాస్‌భవనంలో యువత రక్తదాన శిబిరం నిర్వహించారు. కావలిరూరల్ మండలం తుమ్మలపెంటకు చెందిన యువత, చిరువ్యాపారులు సామాజిక సేవచేయాలనే ఉద్దేశ్యంతో రీచ్ టు రీచ్ అనే స్వచ్ఛందసంస్థను నెలకొల్పారు. ఆ సంస్థ తొలి కార్యక్రమంగా రక్తదానం యొక్కఆవశ్యకతను గుర్తించి సాటి మనిషికి ఆపద సమయంలో రక్తదానం ద్వారా ప్రాణాలు నిలబడుతాయని భావించి రక్తదానం చేయటం జరిగిందన్నారు. రెడ్‌క్రాస్ జిల్లాకమిటీ సభ్యుడు గంధం ప్రసన్నాంజనేయులు మాట్లాడుతూ సంస్థ సభ్యులు రక్తదానం చేయటం అభినందనీయమన్నారు. సంస్థ అధ్యక్షుడు పరమేశ్వర్ మాట్లాడుతూ మారుమూల గ్రామంలో ఉండే ప్రతిఒక్కరికి సేవలందించాలనే ఉద్దేశ్యంతోనే ఈ సంస్థను స్థాపించి యువతను భాగస్వామ్యం చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు శ్రీమంత్, శశిధర్, రాజశేఖర్, కే శ్రీనివాసులు, ఎ. రామారావు, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

కొమ్మిలో స్వచ్ఛభారత్

కొండాపురం, జనవరి4: మండలంలోని కొమ్మి గ్రామంలో గురువారం అధికారులు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఆత్మగౌరవదీక్షలో భాగంగా ప్రత్యేకాధికారి నాగశంకర్ సింగ్ ఆధ్వర్యంలో వీదులలోని చెత్తను శుభ్రంచేశారు. ఈకార్యక్రమంలో టీడీపీ మండల మాజీ కన్వీనర్ చెరుకూరు వెంకటాద్రి, దేవినేని వెంకటసుబ్బయ్య, పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

డంపింగ్‌యార్డుకు శంకుస్థాపన

దుత్తలూరు, జనవరి 4: మండలంలోని కొత్తపేట గ్రామంలో డంపింంగ్ యార్డు నిర్మాణానికి గురువారం ఉదయగిరి వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ వైస్‌చైర్మన్ వెలగపూడి వెంకటరత్నం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెటింగ్ యార్డు ద్వారా రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుక చర్యలు తీసుకొంటామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు శ్రీరామకృష్ణ, పంచాయతీరాజ్ ఏఈ శివరామకృష్ణయ్య, సర్పంచు కాకర్ల చిన్నయ్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



డంపింగ్ యార్డుకు శంకుస్థాపన చేస్తున్న ఏఎంసీ వైస్ చైర్మన్



భవనాన్ని ప్రారంభించి పిల్లలతో ముచ్చటిస్తున్న అధికారులు

అంగన్‌వాడీ భవనం ప్రారంభం

సీతారామపురం, జనవరి 4: మండలంలోని పబ్బులేటిపల్లి గ్రామంలో డీఎంఎఫ్ నిధులు 3 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రం భవనాన్ని గురువారం అధికారులు, పాలకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. అనంతరం నూతన భవనంలో గోడలపై వేసిన చిత్రాలను అసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు శ్రీనివాసులు, ఎంపీడీవో కిరణ్‌కుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మావతి, ఈవోపీఆర్డీ రంగారెడ్డి, పంచాయతీ కార్యదర్శి జయకుమార్, అంగన్‌వాడీ కార్యకర్తలు షాను, లక్ష్మి, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో

వింజమూరు, జనవరి 4: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగను వెంటనే విడుదల చేయాలని, అఖిలపక్షాన్ని ఢిల్లీకి పంపాలనే డిమాండ్‌తో రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు స్థానిక బంగ్లాసెంటర్‌లో గురువారం ఎమ్మార్పీఎస్ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వాహన రాకపోకలను అడ్డుకొన్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు అంబేద్కర్ మాట్లాడుతూ తమ హక్కుల కోసం పోరాడుతున్న మంద కృష్ణ మాదిగను అక్రమంగా అరెస్టు చేయడం దారుణమన్నారు. ఇప్పటికైనా వెంటనే విడుదల చేయాలని, లేనిచో మాదిగల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య, కొండస్వామి, నరసింహులు, నాగరాజు, వెంకటయ్య, మస్తాన్, ప్రేమ్‌కుమార్, నరేష్, చినమాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

96వ గ్రిగ్ పోటీల్లో విజేతలకు అభినందన

వింజమూరు, జనవరి 4: ఇటీవల జరిగిన 96వ గ్రిగ్ మెమోరియల్ టోర్నమెంట్‌లో ప్రతిభ చాటిన వింజమూరు బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులను గురువారం ఉపాధ్యాయులు పాఠశాల ఆవరణలో అభినందించారు. తమ పాఠశాల విద్యార్థులు వివిధ విభాగంలో విజేతలుగా నిలిచారని పాఠశాల ఉపాధ్యాయ బృందం పేర్కొంది.



విజేతలతో ఉపాధ్యాయులు

విద్యార్థినులకు నగదు ప్రోత్సాహక బహుమతులు



విద్యార్థినులకు చెక్కులు అందచేస్తున్న జమీర్

ఉదయగిరి రూరల్, జనవరి 4: పదో తరగతిలో 2016-17 విద్యా సంవత్సరంలో ప్రతిభ కనపర్చిన విద్యార్థినులకు గురువారం హైదరాబాదు జకాత్ చారిటబుల్‌ట్రస్టు ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి రూ.10 వేల నగదు ప్రోత్సాహక బహుమతులు సంస్థ ప్రతినిధి షేక్ జమీర్ అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థినులను విద్యాపరంగా ప్రోత్సహించేందుకు ట్రస్టు చైర్మన్ గయాజుద్దీన్ బాబు ఖాన్ ఈ నగదు ప్రోత్సాహకాలు అందచేస్తున్నట్లు తెలిపారు. అలాగే హైదరాబాదు కేంద్రంగా నడుస్తున్న ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్య సంస్థలో బాలురకు ఇంటర్‌లో ఉచిత ప్రవేశాలకు ఈనెల 28న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున ఆసక్తి గలవారు 9490323251కు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ఆయన వెంట పలువురు నిర్వాహకులు ఉన్నారు.

ఉదయగిరి

'మెరిట్స్'లో యూత్ ఫెస్టివల్

ఉదయగిరి, జనవరి 4: స్థానిక మెరిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో యూత్ ఫెస్టివల్ వేడుకలు గురువారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ మనోజ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రంగోళి, డిబెట్, గ్రూప్ డ్యాన్స్, సింగింగ్, వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేస్తాన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఆన్‌లైన్‌లో గ్రామసభల నివేదిక

ఉదయగిరి, జనవరి 4: ప్రతి రోజు జరిగే గ్రామసభల నివేదికలు తప్పనిసరిగా తయా రు చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని మం డల ప్రత్యేకాధికారి కె.నారాయణ సూచించారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జన్మభూమి గ్రామ, మండల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు జన్మభూమి గ్రామసభలు అయిన తరువాత తహసీల్దారు కార్యాలయంలో జరిగే వీడియో కాన్ఫరెన్స్‌కు అందరూ తప్పక హాజరు కావాలన్నారు. ఉత్తమ పంచాయతీగా ఎంపిక చేసేందుకు మరుగుదొడ్లు, పక్కాగృహాలు, రుణాలు, రూ.10 వేలు ఆదాయం కలిగిన కుటుంబాలు, ముఖ్యమంత్రి ప్రసంగం తదితర ఫొటోలను ఆన్‌లైన్ నమోదు చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఫణిపవన్‌కుమార్, తహసీల్దారు టి.వెంకటసునీల్, ఏపీఎం కాంతారావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభలను సద్వినియోగం చేసుకోండి

ఉదయగిరి రూరల్, జనవరి 4: జన్మభూమి-మాఊరు గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి నారాయణ పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఆర్లపడియ పంచాయతీ సర్పంచు వాడకొప్పు రమణమ్మ అధ్యక్షతన జరిగిన జన్మభూమి గ్రామసభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం చంద్రన్న సం క్రాంతి కానుకలు, రేషన్‌కార్డులు, ఉపకార వేతనాలు, పొదుపు రుణాలు, రుణమాఫీ పత్రాలు లబ్ధిదారులకు అందచేశారు. గర్భిణులకు సీమంతాలు నిర్వహించి పసుపు కుంకుమ అందజేశారు. ఈ కార్యక్రమంలో కొట్టాలపల్లి సొసైటీ డైరెక్టర్ వాడకొప్పు మాల్యాద్రి, తహసీల్దారు వెంకటసునీల్, ఎంపీడీవో ఫణిపవన్‌కుమార్, ఏఈలు వెంకటేశ్వరరాజు, మాల్యాద్రి, ఏపీవో కాంతారావు, వైద్యాధికారిణి శ్రీకళ, ఎంఈవో మోహన్‌రావు, వెంకటసుబ్బయ్య, రియాజ్, వెంకటేశ్వర్లు, సుధీర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దుత్తలూరు, జనవరి 4: మండలంలోని పాపంపల్లి, కొత్తపేట గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ శ్రీకుర్తి రవీంద్రబాబు, జడ్పీటీసీ చీదర్ల మల్లికార్జున, ఏఎంసీ వైస్ చైర్మన్ వెంకటరత్నం, సొసైటీ అధ్యక్షుడు కనసాని సుబ్బారెడ్డి, బండారు సుశీల, సర్పంచులు చిన్నయ్య, సాయమ్మ, తహసీల్దారు రామకృష్ణ, ఎంపీడీవో నరసింహారావు పాల్గొన్నారు.

సీతారామపురం, జనవరి 4: మండలంలోని దేవిశెట్టిపల్లి, పబ్బులేటిపల్లి గ్రామాల్లో సర్పంచుల ఆధ్వర్యాన నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు రేనాటి సుధాకర్, శ్రీనివాసులు, తహసీల్దారు కోటేశ్వరరావు, ఎంపీడీవో కిరణ్‌కుమార్, ఎంఈవో మస్తాన్‌వలి, అన్ని శాఖల అధికారులు, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వరికుంటపాడు, జనవరి 4: మండ లంలోని నార్త్‌కృష్ణంరాజుపల్లి, నార్త్‌కొండాయపాళెం గ్రామాల్లో జన్మభూమి-మాఊరు గ్రామ సభలు జరిగాయి. ఈ కార్యక్రమాల్లో టీడీపీ మండల కన్వీనర్ యర్రా చినబ్రహ్మయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ చంద్ర మధుసూదన్‌రావు పాల్గొని చంద్రన్న సంక్రాంతి కానుకలు, ఉపకార వేతనాల పత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కీర్తిపాటి విమల, చిందె పెదవెంకయ్య, ఎంపీడీవో గోపినాథ్, తహసీల్దారు శ్రీనివాసులు, చంద్ర వెంకయ్య, ఎంపీటీసీ కొనిగిపోగు నారాయణమ్మ, కాకి ప్రసాద్, ముజ్జే లక్ష్మీనారాయణ, నూనె ప్రసాద్, లోకసాని రవికుమార్, పావులూరి రవీంద్రబాబు, కొనిగిపోగు వెంగయ్య, కాకొల్లు వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు. కాగా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్న అధికారుల తీరుపై టీడీపీ మాజీ మండల కన్వీనర్ చంద్ర వెంకయ్య అగ్రహం వ్యక్తం చేశారు.



ఉదయగిరి: మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి నారాయణ

వింజమూరు, జనవరి 4: మండలంలోని నందిగుంట, రావిపాడు గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమం ఎంపీడీవో ఆర్.పద్మ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమాల్లో ఏపీడీ శ్రీహరిరెడ్డి, సర్పంచు ఎం.శ్రీవాణి, మండల ప్రత్యేకాధికారి జీవీ రామిరెడ్డి, గీర్వాణి, పద్మజ, ఎం.చంద్రమోహన్‌రెడ్డి, మాలకొండారావు, మాలకొండయ్య, సుబ్రహ్మణ్యం, ఏపీవో ఎం.శ్రీనివాసరావు, సీహెచ్ వెంకటరెడ్డి, మాల్యాద్రిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

వైభవంగా గంధమహోత్సవం



గంధం ఊరేగింపు

ఉదయగిరి, జనవరి 4: పట్టణంలోని వీధుల్లో గురువారం గంధమహోత్సవం వైభవంగా నిర్వహించారు. పీరాన్‌పీర్ మహబూబ్ సుభహాని గంధం స్థానిక ఖాదిరియాఆస్తాన్ నుంచి అహమ్మద్‌బాషఖాలిది ఆధ్వర్యంలో పీర్‌భాయ్‌లు గంధాన్ని ఊరేగింపుగా సోంపల్లి వీధి, మెయిన్‌బజార్, యూనియన్‌రోడ్డు, దేవలాలగడ్డ తదితర ప్రాంతాల్లో ఊరేగింపుగా కొనసాగించారు. గంధం ఆస్తాన్‌కు చేరుకొన్న అ నంతరం భక్తులకు పంచిపెట్టారు. భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గంధమహోత్సవంలో ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎస్టీయూ సభ్యత్వ నమోదు

సీతారామపురం, జనవరి 4: మండలంలోని పలు పాఠశాలల్లో ఉపాధ్యాయ సభ్యత్వ నమోదుకు ఎస్టీయూ మండల శాఖ గురువారం శ్రీకారం చుట్టింది. నూతనంగా ఎన్నికైన మండల కమిటీ 105 మంది ఉపాధ్యాయులను ఎస్టీయూలో సభ్యులగా నమోదు చేసింది. సీపీఎస్ విధానం రద్దు, ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయుల జీతాలను 010 పద్దు కింద చెల్లించాలని, హెల్త్‌కార్డుల అమలుతో అసమానతలు తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ మండల అధ్యక్షులు రాజు, ప్రధాన కార్యదర్శి ఏడుకొండలు, నాయకులు సుందరం, శ్రీనివాసరాజు, బాలచంద్రుడు, సురేష్, ఖాసింపీరా, వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఆత్మగౌరవ దీక్ష అవగాహన ర్యాలీ

ఉదయగిరిరూరల్, జనవరి 4: మండల పరిధిలోని గండిపాళెం గ్రామంలో గురువారం ఆత్మగౌరవ దీక్షలో భాగంగా అధికారులు, విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రతిఒక్కరు అరుబయట మలవిసర్జన మాని వ్యక్తిగత మరుగుదొడ్లను ఉపయోగించుకోవాలన్నారు. ఆరుబయట మలవిసర్జన వల్ల కలిగే అనర్థాలను వివరించారు. వ్యక్తిగత మరుగుదొడ్లకై దరఖాస్తు చేసుకోవాలన్నారు. బిల్లులు రాని లబ్ధిదారులు సంబంధిత అధికారులను కలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచు రెడ్డిబత్తిన నరసింహారావు, పంచాయతీ కార్యదర్శి అమర్నాథ్‌రెడ్డి, రెడ్డిబత్తిన అంకయ్య, గురుకుల పాఠశాల అసిస్టెంట్ ప్రిన్సిపాల్ మురళి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదిరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి ఆనంకు ఘన సన్మానం

వింజమూరు, జనవరి 4: మాజీ ఆర్థికమంత్రి ఆనం రామనారాయణరెడ్డిని గురువారం మండల పరిధిలోని గుండెమడగల, శంకవరం గ్రామస్తులు గజమాలతో ఘన సన్మానం చేపట్టారు. బొటికర్లపాడు నుంచి గుండెమడగల రోడ్డు వరకు రూ.3.20 కోట్లతో తారురోడ్డు మంజూరు చేయించినందుకు విశ్వాసంగా పడకండ్లలో జరిగిన కార్యక్రమంలో ఈ సన్మానం చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎఫ్‌సీఐ డైరెక్టర్ అంకినపల్లి ఓబులరెడ్డి మాట్లాడుతూ ఇంతవరకు ఈ ప్రాంత వాసులకు లేని సౌకర్యం ఆనం చొరవతో నెరవేరిందన్నారు. ఈ కార్యక్రమంలో పెంచలరెడ్డి, హజరత్‌రెడ్డి, వి.పెంచలరెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆనంను గజమాలతో సత్కరిస్తున్న గ్రామస్థులు

విద్యార్థినుల స్వచ్ఛత ర్యాలీ

వింజమూరు, జనవరి 4: జన్మభూమి కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు స్వచ్ఛత ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని రాష్ట్ర పరిశీలకుడు జీ.రాముడు పర్యవేక్షించారు. మరుగుదొడ్ల వాడకం వల్ల ప్రయోజనాలు, వినియోగించే విధానం, చేతుల శుభ్రత గురించి అగాహన కల్పించాచరు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని సునందమ్మ, ఓడీఎఫ్ సమన్వయకర్త కొండారెడ్డి పాల్గొన్నారు.

నందిగుంటలో..

మండలంలోని నందిగుంట ప్రాథమి క పాఠశాల విద్యార్థులు ఆత్మగౌరవ దీక్ష ర్యాలీ నిర్వహించారు. బహిరంగ మలవిసర్జనతో కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ప్రతిఒక్కరు పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆర్.పద్మ, సర్పంచు ఎం.శ్రీవాణి, ప్రత్యేకాధికారి బాలకృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ

వింజమూరు, జనవరి 4: మండలంలోని గుండెమడగలలో గురువారం చంద్రన్న సంక్రాంతి కానుకలు అందచేశారు. ఈ కార్యక్రమంలో జీ.నరసింహానాయుడు, రామ్మోహన్‌రావు, శ్రీనివాసులయాదవ్ పాల్గొన్నారు.

రైతు రథాలను సద్వినియోగం చేసుకోండి



రైతు రథం అందిస్తున్న ఏవో వెంకటసుబ్బయ్య

సీతారామపురం, జనవరి 4: రైతు రథాల పేరిట ప్రభుత్వం అందించిన ట్రాక్టర్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. ఆయన గురువారం మండలంలోని పబ్బులేటిపల్లి గ్రామంలో పీ.లక్ష్మయ్య, సుబ్బమ్మ అనే రైతులకు ట్రాక్టర్లను అందచేశారు. ఒక్కో రైతు రథంతో లబ్ధిదారుడికి రూ.2 లక్షల సబ్సిడీ వర్తిస్తుందన్నారు. మండలంలో ఏడుగురికి రైతు రథాలు మంజూరు కాగా వాటిలో నలుగురికి అందించామని, మిగిలిన ముగ్గురు కూడా డీడీలు కట్టిన వెంటనే రైతు రథాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కిరణ్‌కుమార్, ఏపీవో రమణయ్య, ఈవోపీఆర్డీ రంగారెడ్డి, సర్పంచ్ శ్రీనివాసులు, ఏఈవో రాజశేఖర్‌రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీల్లో గెలుపోటములు సహజం

ఉదయగిరి, జనవరి 4: క్రీడల్లో గెలుపోటములు సహజమని మండల ప్రత్యేకాధికారి కె.నారాయణ అన్నారు. మండల పరిధిలోని ఆర్లపడియ గ్రామంలో సంక్రాంతి సందర్భంగా సర్పంచు వాడకొప్పు రమణమ్మ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. పంచాయతీ పరిధిలో నిర్వహించిన ఈ పోటీల్లో నాలుగు జట్లు పాల్గొని ఆర్లపడియ హరిజనవాడ కింగ్స్ జట్టు ప్రథమ బహుమతి రూ.2500లు అందుకొంది. రెండో బహుమతి కోటాయలపల్లి లైన్స్ రూ.1500లు బహుమతిని గెలుపొందాయి. బహుమతులు అందచేసి ఆయన మాట్లాడుతూ క్రీడా పోటీల్లో యువకులు సోదరభావంతో మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఫణిపవన్‌కుమార్, సొసైటీ డైరెక్టర్ వాడకొప్పు మాల్యాద్రి, గురవయ్య, సలోమాన్, అబ్రహం, ఆనందబాబు, మార్క్ తదితరులు పాల్గొన్నారు.



బహుమతులు అందుకొంటున్న విజేత జట్టు

గూడూరు టౌన్

వాస్తవాలు వెల్లడించకపోతే ఉద్యమిస్తాం

కోట,జనవరి 04 : కృష్ణపట్నం ఇంటర్నేషనల్ లెదర్‌కాంప్లెక్స్‌పై అనుమానాలు నివృత్తి చేయకపోతే ఉద్యమాలు చేపడతామని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పసుపాక కోటేశ్వరరావు హెచ్చరించారు. కోటలో గురువారం ఆయన మాట్లాడుతూ కొత్తపట్నంలో నిర్మించబోయేది తోళ్ల శుద్ధి కర్మాగారమా? లేక బూట్ల తయారీ పరిశ్రమా అన్న విషయం ఏపీఐఐసీ అధికారులు స్పష్టం చేయడం లేదన్నారు. ఇప్పటికైనా వాస్తవాలు వెల్లడించకపోతే, ప్రజలు, రైతులతో ఉద్యమాలు చేయక తప్పదని హెచ్చరించారు.

సంక్షిప్తం

విద్యార్థుల ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

గూడూరు(రూరల్), జనవరి 4: స్వర్ణాంధ్రభారతి డిగ్రీ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో ఓడీఎఫ్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ మల్లి శంకర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం మన అందరి బాధ్యత అన్నారు. బహిరంగ మలమూత్ర విసర్జన ద్వారా అనారోగ్యాల పాలవుతారన్నారు. ప్రజలలో మరుగుదొడ్ల వాడకంపై అవగాహన కల్పించేందుకు ర్యాలీ చేపట్టామన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలకు ఆటల పోటీలు



ఆటల పోటీల్లో మహిళలు

గూడూరు(రూరల్), జనవరి 04: స్థానిక సునీతా సేవా సంస్థ కార్యాలయంలో గురువారం సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రధాన కార్యదర్శి సారంగం సులక్షి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలు ఉల్లాసంగా ఉండేందుకు ఈ పోటీలు నిర్వహించామన్నారు. తమ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృత్తివిద్యా కోర్సులలో శిక్షణ పొందుతున్న మహిళలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశామన్నారు.

ఇసుక అక్రమ తవ్వకాల అడ్డగింత



తవ్వకాలు అడ్డుకుంటున్న గ్రామస్థులు

చిల్లకూరు,జనవరి 4: మండల పరిధిలోని ఏరూరు గ్రామంలో ఇసుక అక్రమ తవ్వకాలను గురువారం స్థానికులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇసుక తవ్వకాల కారణంగా భూగర్భ జలాలు అడుగంటిపోయి సాగు, తాగునీటి తీవ్ర అవస్థలు పడుతున్నామన్నారు. యంత్రాలతో తవ్వకాలు చేయరాదని నిబంధనలు ఉన్నా విస్మరించారన్నారు. అక్రమ తవ్వకాలపై అధికారులు చర్యలు తీసుకోకపోతే భవిష్యత్‌లో తీవ్ర ఇబ్బందులు తప్పవన్నారు.



చిల్లకూరులో ప్రజాసమస్యలు వింటున్న ఎమ్మెల్యే పాశం



గూడూరు: పౌష్టికాహారం అందజేస్తున్న ఎమ్మెల్యే, చైర్‌పర్సన్



వాకాడు: వినతిపత్రం సమర్పిస్తున్న రైతులు

జన్మభూమి - మాఊరుతో

ప్రజల ముందుకు ప్రభుత్వం

చిల్లకూరు, జనవరి 4: అధికారులను ప్రజల ముందుకు తీసుకువచ్చి ప్రజల సమస్యలను పరిష్కరించే వేదిక జన్మభూమి-మాఊరు కార్యక్రమం అని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని ముత్యాలపాడు, కడివేడు, బూదనం, ఏగువవరుపు పాళెం గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ముత్యాలపాడులో కార్యక్రమానికి ఎమ్మెల్యే పాశం హాజరై మాట్లాడారు. పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడంతోపాటు, వారి సమస్యలను పరిష్కరించేందుకే సీఎం చంద్రబాబునాయుడు జన్మభూమి- మాఊరు కార్యక్రమన్ని ప్రవేశపెట్టారన్నారు. గతంలో రెండు వందల రూపాయలు పించను ఇచ్చేవారు దేవుడైతే ఆ మొత్తాన్ని ఐదురెట్లు పెంచిన సీఎం చంద్రబాబునాయుడు దేవుడికంటే గొప్పవాడన్నారు. నియోజకవర్గంలో సీసీ రోడ్లకు రూ. 8కోట్లు మంజూరయ్యాయన్నారు. చిల్లకూరు మండలంలో సీసీ రోడ్ల ఏర్పాటుకు రూ.1.65 కోట్లు మంజూరయ్యాయన్నారు. రైటాసత్రం నుంచి ముత్యాలపాడు, నాంచారమ్మపేట గ్రామం వరకు రూ.2.30 కోట్లుతో సీసీ రోడ్డు ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపామన్నారు. ముత్యాలపాడు పంచాయితీలో పాఠశాలల అభివృద్ధికి రూ.5.36 లక్షలతో ప్రతిపాదనలు పంపామన్నారు. గ్రామంలో ఇల్లులేనివారు బేస్‌మెంట్ వేసుకుంటే ప్రతిఒక్కరికి ఇల్లు మంజూరు చేయిస్తామన్నారు. అనంతరం సీమంతాలు నిర్వహించి, ప్రజలకు రేషన్‌కార్డులు, చంద్రన్న కానుక, చంద్రన్నబీమా బాండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దారు రమణయ్య, ఎంపీడీవో విజయేంద్రకుమార్, ఏఈలు మునిరత్నం, చిన్నస్వామినాయక్ ఎంపీపీ వీరబోయిన రమాదేవి, పెనుబోలు జానకిరామిరెడ్డి, మన్నెం శీనయ్య, పజ్జూరు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, పారిచెర్ల శ్రీరామచంద్రయ్య, పట్టాభిరామిరెడ్డి, కర్తిపాటి రాంసుబ్బమ్మ, కోటేశ్వరరాజు, సురేష్ నాయుడు, శ్రీనివాసులు, నాగేశ్వరరావునాయుడు, పిచ్చయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

గూడూరు,. జనవరి 4: ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జన్మభూమి - మా ఊరు కార్యక్రమం నిలుస్తుందని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని 8,9,10,11 వార్డులలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించగా, 10,11 వార్డులలో ఎమ్మెల్యే హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో వంద శాతం వితంతువులకు పింఛన్లు అందజేస్తామన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పొనకా దేవసేన మాట్లాడుతూ స్వచ్ఛసర్వేక్షన్ సర్వేలో గుర్తింపు సాధించి అవార్డు సొంతం చేసుకునేలా పట్టణ ప్రజలు మున్సిపల్ శాఖకు సహకరించాలన్నారు. అనంతరం లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుక రేషన్‌కార్డులను అందజేశారు. గర్భిణీలకు సామూహిక సీమంతాలు నిర్వహించి పౌష్టికాహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి శ్రీకంఠనాధరెడ్డి, మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లు పులిమి శ్రీనివాసులు, బైనా భానుప్రకాష్, రాజేశ్వరమ్మ, భారతి, వాటంబేడు శివకుమార్, నాయకుడు కొండూరు కోదండరామయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గూడూరురూరల్‌లో....

మండల పరిధిలోని సంతదాసుపల్లి, కాంద్ర, రామలింగాపురం గ్రామాల్లో గురువారం రేషన్ కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేశారు. అధికారులు శైలకుమారి, కరీముల్లా, మండల టీడీపీ అధ్యక్షుడు కొండూరు వెంకటేశ్వర్లురాజు, ఇనుకుర్తి మల్లికార్జున నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వాకాడు: ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని అందులో భాగంగానే జన్మభూమి - మాఊరు కార్యక్రమం చేపట్టిందని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు దువ్వూరు మధుసూదనరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని కొండూరు పంచాయితీలో ఏర్పాటు చేసిన గ్రామ సభల్లో ఆయన పాల్గొని ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. మండలంలో తాగునీటి సరఫరా విషయమై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మాట్లాడుతుండగా స్థానికులు తమ గ్రామంలో తాగునీరు పూర్తిగా అందడం లేదని, తాగునీటి సౌకర్యం కల్పనకు లక్షలాది రూపాయలు ఖర్చు చేసినట్లు అధికారులు చూపుతున్న లెక్కల్లో వాస్తవం లేదని ఆరోపించారు. వాకాడు బ్యారేజికి సాగునీరు వస్తాయన్న ఆశతో వరి సాగు చేశామని, ఇప్పటిదాకా బ్యారేజికి నీరురాకపోవడంతో పొలాలు ఎండిపోతున్నాయని రైతులు తహసీల్దారు లావణ్యకు వినతిపత్రం అందించారు. అనంతరం అధికారులు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు, బాలికా సంరక్షణ బాండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నిడిగుర్తి ఎంపీటీసీ సభ్యుడు కడూరు భాస్కర్, సర్పంచు మునెమ్మ, సాగునీటి సంఘం అధ్యక్షుడు తిరుమూరు శ్రీనివాసులురెడ్డి, మండల ప్రత్యేకాధికారి సుబ్రమణ్యం పాల్గొన్నారు. జువ్వినట్టు పంచాయితీలో సర్పంచ్ ద్వారకనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీడీవో ప్రమీలరాణి జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.సమస్యలను గుర్తించాలి

నెల్లూరుపల్లికొత్తపాళెం(కోట),జనవరి 4 : గ్రామాల్లో అపరిష్కృతంగా వున్న సమస్యలను గుర్తించి గ్రామ సభ దృష్టికి తీసుకు రావాలని తహసీల్దార్ కోసూరు రాజ్యలక్ష్మీ, ఎంపీడీవో బ్రహ్మయ్య కోరారు. నెల్లూరుపల్లి కొత్తపాళెం, పుచ్చలపల్లి గ్రామాల్లో గురువారం జన్మభూమి మన ఊరు కార్యక్రమం సందర్భంగా ఆయా గ్రామాల్లో పలు సమస్యలపై అధికారులు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. అనంతరం ఆయా అధికారులు మాట్లాడుతూ గ్రామాలకు అధికారులు వచ్చి వారి సమస్యలను అడిగి తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కార మార్గం చూపడమే జన్మభూమి లక్ష్యమన్నారు. అలాంటి బృహత్తర కార్యక్రమంపై ప్రజలు శ్రద్ధ తీసుకోవాలన్నారు. సమస్యలను సభల దృష్టికి తీసుకొచ్చే ముందు గ్రామాల్లో చర్చించుకొని రావాలన్నారు. అంతకు ముందు ఆయా గ్రామ సభల్లో అధికారులు జన్మభూమి ప్రతిజ్ఞ చేశారు. ఆర్ఐలు వేణుగోపాల్, రమ్యస్వామి, ఆర్డబ్ల్యూఎస్, పీఆర్, హౌసింగ్, ట్రాన్స్‌కో ఏఈలు భావనారాయణ, రామయ్య, షబ్బీర్, మాధవ్, వెలుగు, ఐసీడీఎస్ అధికారులు పాల్గొన్నారు.



కోట: గ్రామ సభలో మాట్లాడుతున్న జన్మభూమి అధికారిణి

పక్షుల పండుగను విజయవంతం చేయాలి

గూడూరు, జనవరి 4: ఫ్లెమింగో ఫెస్టివల్‌ను విజయవంతం చేయాలని ఆర్డీవో అరుణ్‌బాబు అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఫ్లెమింగో ఫెస్టివల్‌పై అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 7, 8, 9 తేదీల్లో సూళ్ళూరుపేటలో ఫ్లెమింగో ఫెస్టివల్ నిర్వహిస్తున్నామన్నారు. విదేశాల నుంచి వివిధ రకాల పక్షులు పెద్ద సంఖ్యలో నేలపట్టు, బీవీ పాళెం తదితర ప్రాంతాలకు వలస వస్తుంటాయన్నారు. ఈ పక్షులను వీక్షించేందుకు ప్రభుత్వం ఫ్లెమింగో ఫెస్టివల్ నిర్వహిస్తోందన్నారు. ప్రజలు ఈ ప్రాంతాలలోని విదేశీ పక్షులను చూసేందుకు తరలిరావాలన్నారు. వీటిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ రాంబాబు, పర్యాటక శాఖ అధికారి నాగభూషణం, ఎంఈవో సూర్యనారాయణ, పీఈటీ సుబ్రమణ్యం, మోహన్‌రాజు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న ఆర్డీవో అరుణ్‌బాబు, డీఎస్పీ రాంబాబు

నాణ్యత లోపిస్తే ఉద్యమిస్తాం



సిమెంటు రోడ్డును పరిశీలిస్తున్న ఎంపీపీ నల్లపరెడ్డి వినోద్‌రెడ్డి

చిట్టేడు(కోట), జనవరి 04 : దుగరాజపట్నం-గూడూరు రోడ్డు వెడల్పు పనుల్లో నాణ్యత లోపించిందని, ఇదే పరిస్థితి కొనసాగితే ఉద్యమాలు చేస్తామని ఎంపీపీ నల్లపరెడ్డి వినోద్‌రెడ్డి హెచ్చరించారు. చిట్టేడులో సిమెంటు రోడ్డు పనులను గురువారం ఆయన పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. రూ. 38 కోట్ల వ్యయంతో చేస్తున్న రోడ్డు పనుల్లో నాణ్యత లోపించిందని విమర్శించారు. నాసిరకం మెటీరియల్ వాడుతున్నట్లు స్థానికులు తన దృష్టికి తీసుకువచ్చారన్నారు. దీంతో పనులు పరిశీలించినట్లు తెలిపారు. దీనిపై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు, జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తానని, వైసీపీ నాయకులు గ్రామస్థుల ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. వైసీపీ కన్వీనర్ పలగాటి సంపత్‌కుమార్‌రెడ్డి,స్థానిక నాయకులు రఘురామయ్య వున్నారు.



అసిస్టెంట్ ప్రొఫెసర్ హరినాథ్‌కు డాక్టరేట్

గూడూరు, జనవరి 4: ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న హరినాథ్‌కు రాయలసీమ విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసిందని కళాశాల ఏవో జె రామయ్య తెలిపారు. ఎస్వీయూ ప్రొఫెసర్ డాక్టర్ సుధాకరయ్య పర్యవేక్షణలో దహీట్ అండ్ మాస్ ట్రాన్స్‌పర్ ఎఫెక్ట్స్ ఆన్ సమ్ ఎన్‌హెచ్‌డీ ఫ్లోస్ త్రూ పోరస్ మీడియం ఏ న్యూమరికల్ స్టడీ అనే అంశంపై పరిశోధన చేశారని తెలిపారు.

గమ్యం చేరాలని ఆరాటం

ప్రాణాలతో చెలగాటం!

» కిక్కిరిసిన ఆటోలతో తరచూ ప్రమాదాలు » గాలిలో కలుస్తున్న ప్రాణాలు

గూడూరు, జనవరి 4: తొందరగా గమ్యం చేరుకోవాలనే ఆరాటం ప్రాణం మీదకు తెస్తోంది. ఆత్రుతతో రద్దీగా ఉన్న ఆటోలలో వేలాడుతూ వెళ్లి ప్రమాదాల పాలవుతున్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించకున్న డ్రైవర్లు వాహనాన్ని అదుపు చేయలేక రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నారు.

గూడూరు, పరిసర ప్రాంతాల్లో సుమారు 5 వేలకు ఆటోలు తిరుగుతున్నాయి. ఈ ఆటోల డ్రైవర్లెవరూ నిబంధనలు పాటించడం లేదు. నడిరోడ్డులో ఆటోలు నిలపడం, పాదచారులను రాసుకుంటూ వెళుతున్నా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తురు. పట్టణంలో వన్‌వే ట్రాఫిక్ ఏర్పాటు చేసినా ఆటో డ్రైవర్లు పాటించడం లేదు. దగ్గరి మార్గం, త్వరగా గమ్యం చేరుకోవాలనే తపన తప్ప, రోడ్డు నిబంధనలు పాటించడం లేదు. దీంతో కూరగాయల మార్కెట్, రాజావీధి, పాత బస్టాండు, ఆర్టీసీ డిపో సెంటర్, శాంతినగర్ అండర్‌బ్రిడ్జి ప్రాంతాల్లో గంటల కొద్దీ ట్రాఫిక్ నిలిచిపోతోంది.



చిల్లకూరులో కిక్కిరిసిన ఆటోలో వెనుక కూర్చుని వెళుతున్న ప్రయాణికులు

బస్సుల కోసం వేచియుండే ఓపిక లేని గ్రామీణులు పలువురు ఎప్పుడు పడితే అప్పుడు బయలుదేరే ఆటోలనే అధికంగా ఆశ్రయిస్తున్నారు. ఇదే అదనుగా నలుగురు ఎక్కాల్సిన ఆటోలో సుమారు 12 మందికి పైగా తరలిస్తున్నారు. భవన నిర్మాణాలకు, పొలం పనులకు కూలీలను తరలించే మేస్త్రీలు సైతం ఖర్చు కలిసి వస్తుందని, 15 మందిని ఒకే ఆటోలో కుక్కేస్తున్నారు. దీంతో ఏ మాత్రం వాహనం అదుపు తప్పినా ప్రాణాలు గాల్లో కలిసి పోతున్నాయి. ట్రక్కు ఆటోలను ప్రయాణికులను తరలించేందుకు వినియోగించడం కూడా ప్రమాదాలకు కారణమవుతోంది.



డక్కిలిలో ఆటోలో వేలాడుతూ ప్రయాణిస్తున్న మహిళలు

రవాణా, ఆర్టీసీ ,పోలీసు శాఖలు ఎన్ని అవగాహన సదస్సులు నిర్వహించినా ఫలితం లేకుండా పోతోంది. కుటుంబపోషణకు అటో నడుపుతున్న వారు కొందరైతే, మద్యం సేవించి ఆటోలను ఇష్టమొచ్చినట్లు నడిపేవారు అధికంగా ఉన్నారు. నిబంధనలు పాటించకుండా నడుపుతున్న వాహనాలపై చర్యలు తీసుకోవడం, అన్ని ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులు నడిపితే ఈ ప్రమాదాలను కొంతవరకైనా నివారించే అవకాశం ఉంటుంది. ఈ దిశగా పోలీస్, రవాణా, ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది.

సంక్షిప్తం

సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి



ముళ్ల చెట్లను తొలగిస్తున్న విద్యార్థులు

గూడూరు(రూరల్), జనవరి 4: విద్యార్థి దశ నుంచే సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమార్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక కళాశాలలో విద్యార్థులు పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర టీమ్ పథకంలో భాగంగా విద్యార్థులు తరగతి గదులు, ల్యాబ్‌లు, మైదానంలోని ముళ్ల చెట్లను శుభ్రం చేశారని తెలిపారు. తమ కళాశాలకు చెందిన ఐదు విద్యార్థి బృందాలు జన్మభూమి కార్యక్రమంలో భాగంగా కొండాగుంట, కాంద్ర, వెడిచెర్ల, గాంధీనగర్, చవటపాళెం ప్రాంతాల్లో ఓడీఎఫ్‌పై గ్రామస్థులకు అవగాహన కల్పించారన్నారు. కార్యక్రమంలో కల్యాణ్, హేమంత్‌కుమార్, రాంప్రసాద్, జేసుదాసు, భవాని శంకర్, మేజర్ పొనకా శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మగౌరవంపై ర్యాలీ



పట్టణంలో ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థినులు

కోట, జనవరి 4 : ప్రతి ఇంటా మరుగుదొడ్డి నిర్మించుకుని స్వచ్ఛ గ్రామాలు సాధించాలంటూ విద్యార్థినులు, ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించారు .కోట పట్టణంలోని ఎస్టీ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినుల ఆధ్వర్యంలో గురువారం ఆత్మగౌరవంపై భారీ ప్రదర్శన నిర్వహించారు .పాఠశాల ప్రిన్సిపాల్ ఖజానా ప్రసాద్ ఆధ్వర్యంలో ప్లకార్డులు పట్టుకుని స్థానిక పాఠశాల నుంచి గాంధీ బొమ్మ సెంటర్ బజార్ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు.బహిరంగ మల విసర్జన వద్దు - రోగాల బారిన పడొద్దు అంటూ నినాదాలు చేశారు. మరుగుదొడ్ల ప్రాముఖ్యతను పట్టణ మహిళలకు అవగాహన కల్పించారు. సీఎం చంద్రబాబు నాయుడు, ఎస్టీ గురుకులాల రాష్ట్ర కార్యదర్శి దేవర వాసు పిలుపు మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఖజానా ప్రసాద్ తెలిపారు. అనంతరం ఆత్మగౌరవం కరపత్రాలనుపంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉమా మహేశ్వరరావు, స్థానిక పాఠశాల ఉపాధ్యాయురాలు అమరావతి, సుప్రజ, ఏఎన్ఎం సురేఖ, గ్రామస్థులు పాల్గొన్నారు.

జలమా.. గరళమా?

» రంగు మారిన నీటితో ఇబ్బందులు » ఆందోళనలో వీరారెడ్డిసత్రం గ్రామస్థులు



రంగు మారిన తాగు నీరు



అలంకారప్రాయంగా బోరు

వీరారెడ్డిసత్రం(కోట), జనవరి 4 : గ్రామ పంచాయతీ కొళాయిల్లో అరకొరగా వచ్చే నీరు, కొద్ది రోజులుగా రంగు మారి వస్తుండడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆ నీరు తాగలేక వ్యవసాయ మోటార్ల వద్దకు పరుగులు తీస్తున్నారు. కోట మండలం వెంకనపాళెం పంచాయతీ పరిధిలోని వీరారెడ్డి సత్రం గ్రామంలో సుమారు 200 కుటుంబాలకు పైగా నివసిస్తున్నాయి. తిన్నెలపూడి క్రాస్ రోడ్డు సమీపంలోని ఫిల్టర్ పాయింట్ నుంచి పైప్‌లైన్ల ద్వారా గ్రామానికి తాగునీరు సరఫరా అవుతోంది. ఈ పైప్‌లైన్ ద్వారా వచ్చే నీరు కొంత కాలంగా పసుపు రంగులో ఉంటోంది. విధిలేని పరిస్థితుల్లో ఆ నీటినే తేర్చుకుని తాగుతున్నామని, కొన్ని సార్లు ఆ నీరు కూడా సకాలంలో రావడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విధిలేని పరిస్థితుల్లో తిన్నెలపూడి, వెంకనపాళెం పొలాల్లోని వ్యవసాయ మోటర్ల వద్దకు వెళ్లి నీరు తెచ్చుకుంటున్నామంటున్నారు. నీటికోసం వెళితే కూలి పనులకు వెళ్లలేక జీవనోపాధి కోల్పోతున్నామని చెబుతున్నారు. గ్రామంలో మూడు చేతి బోర్లు ఉన్నా, అవి ఆరు నెలలుగా పనిచేయకపోవడంతో అలంకారప్రాయంగా మిగిలిపోయాయని అంటున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి తాగు నీటిని సరఫరా చేయాలని కోరుతున్నారు.

తాగు నీరు సరఫరా చేయాలి



స్వచ్ఛమైన తాగు నీటిని సరఫరా చేయాలి. ప్రతి రోజు రంగు నీళ్ల తాగలేక పోతున్నాం. వ్యవసాయ మోటార్ల వద్దకు వెళితే జీవనోపాధి కోల్పోతున్నాం.

- జయమ్మ

చర్యలు తీసుకుంటాం

చిన్నచిన్న లోపాల వల్ల నీరు రంగు మారి వుండచ్చు. భయపడాల్సిన అవసరం లేదు.తక్షణం చర్యలు తీసుకొంటున్నాం.పంచాయతీ మోటారు కాలిపోయిన కారణంగానే త్రాగు నీటి సరఫరాలో కొంత జాప్యం జరిగింది.

- భావనారాయణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

వివాదాల నిలయం వాకాడు గురుకులం

» పది రోజుల్లో రెండుసార్లు డీసీవో విచారణ

వాకాడు జనవరి 4: వాకాడు గురుకులంలో నెల రోజులుగా వివాదాలు తారాస్థాయికి చేరుకుంటున్నాయి. గతంలో ఇక్కడ వైస్ ప్రిన్సిపాల్‌గా పనిచేసిన తెలుగు లెక్చరర్‌ను టార్గెట్ చేస్తూ కుల సంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులు సోషల్ మీడియాలో తరచూ సందేశాలు పెడుతుండటంతో ఆయన ప్రవర్తనపై పలు పత్రికల్లో కథనాలు వెలువడ్డాయి. దీంతో గురుకులాల జిల్లా కోఆర్డినేటర్ హేమలత గత వారంలో విచారణ చేసి ఆయనను వైస్ ప్రిన్సిపాల్ పదవి నుంచి తప్పించారు. అయినా మళ్లీ ఆయనపై ఆరోపణలు వెల్లువెత్తడంతో గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ రెండవ సారి ఆమె విచారణ చేపట్టారు. విద్యార్థులతోను, సిబ్బందితోను విడివిడిగా సమావేశమయ్యారు. సిబ్బందితో సమావేశం జరుగుతుండగా ఓ కాంట్రాక్టు టీచరు తెలుగు లెక్చరర్ తమను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఫిర్యాదు చేయడంతో వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని వసతి గృహాల్లో నివసించరాదని డీసీవో సూచించారు. వివాదాలకు కారణమవుతున్న తెలుగు లెక్చరర్ పై తగు చర్యలు తీసుకుంటే ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా ఉంటాయని, ఆ దిశగా ఉన్నతాధికారులు ఎందుకు చర్యలు చేపట్టడంలేదని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పనబాక కోటేశ్వరరావు ఈ సందర్భంగా ప్రశ్నించారు. .విచారణాధికారులు నామమాత్రంగా విచారణలు చేసి వెంకటేశ్వర్లుకు అండగా నిలుస్తుండడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. వెంటనే వెంకటేశ్వర్లును విధుల నుంచి తప్పించాలని ఆయన డిమాండ్ చేశారు.



కావలి టౌన్



లూయీస్ బ్రెయిలీ జయంతి

కావలిటౌన్, జనవరి4: అంధుల ఆరాధ్య దైవం, లూయీస్ బ్రెయిలీ 209 జయంతిని గురువారం దివ్యాంగుల సేవా సంస్థ ఆధ్వర్యంలో వెంగళరావునగర్, విశ్వశాంతి పాఠశాలలో జరిగాయి. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు టీసీ మాల్యాద్రి నాయుడు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో రెండో పట్టణ ఎస్ఐ చల్లా వాసు బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

సమాచారం

కూరగాయల ధరలు

కూరగాయ	కిలో ధర(రూ.లలో)
టమోటా	9.00
వంకాయలు	23.00
బెండకాయలు	20.00
బీరకాయలు	38.00
సొరకాయలు (ఒరటి)	13.00
బీన్స్	28.00
కాకరకాయలు	25.00
దోసకాయలు	20.00
మునగకాయలు	---
దొండకాయలు	16.00
పచ్చిమిర్చి	20.00
ఉర్లగడ్డలు	17.00
చామగడ్డలు	35.00
క్యారెట్	50.00
బీట్రూట్	27.00
ముల్లంగి	17.00
క్యాబేజీ	32.00
గోరుచిక్కుడు	22.00
అల్లం	40.00
చిక్కుడు	40.00

ముఖ్యమైన ఫోన్ నెంబర్లు

ఆర్డీవో	- 9849904054
తహసీల్దార్	-9849904063
ఆర్టీవో	-9848528360
డీఎస్పీ	-9440796333
ఒకటో పట్టణ సీఐ	-9440796312
రెండో పట్టణ సీఐ	-9440796336
రూరల్ సీఐ	-9440796334
ఎక్సైజ్‌సీఐ	-9440902521
మున్సిపల్ కమిషనర్	-9849907342
మున్సిపల్ డీఈ	-9849908033
అగ్నిమాపక అధికారి	-08626243101
పట్టణప్రణాళిక అధికారి	-9849908662
ఎంపీడీవో	-9849911737
ఎంఈవో	-9440634143
వాణిజ్య పన్నుల శాఖ	-8008111354
విద్యుత్ శాఖ డీఈ	-9440811989.
ఏడీఈ	-9440812008
వెంగళరావునగర్ సబ్‌స్టేషన్	-9490615328
పుల్లారెడ్డినగర్ సబ్‌స్టేషన్	-9490615329
మద్దూరుపాడు సబ్‌స్టేషన్	-9490615330
ముసునూరు సబ్‌స్టేషన్	-8331011824

సినిమా గైడ్

కావలి

లత ఏ/సీ :	మిడిల్ క్లాస్ అబ్బాయి
స్రవంతి:	2 కంట్రీస్
ఎస్పీ వెంకటేశ్వర:	హలో

పేలవంగా 'జన్మభూమి'



పడమరగుడ్లదొనలో 12గంటలకే ఖాళీ అయిన కుర్చీలు



చిన్నారి నృత్యప్రదర్శనకు బహుమతి అందిస్తున్న అధికారులు

కలిగిరి, జనవరి4: మండలంలో జరుగుతున్న జన్మభూమి-మా ఊరు కార్యక్రమాలు పేలవంగా జరుగుతున్నాయి. 10 రోజుల పాటు ఉదయం నుండి సాయంత్రం వరకు వివిధ అంశాలపై కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామసభలు నిర్వహించాల్సి ఉండగా ప్రజలు ఆసక్తి కనబరచకపోవడంతో మధ్యాహ్నం 12 గంటలకే సభలు బోసిపోయి కుర్చీలు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. గురువారం పడమర గుడ్లదొనలో నూతన రేషనుకార్డులు, ఫింఛను మంజూరు పత్రాలు చేతికి అందుతాయన్న ఆశతో వచ్చిన ప్రజలకు కేవలం ఇద్దరికి మాత్రమే నూతన రేషనుకార్డులు అందించడంతో పలువురు నిరాశతో వెనుతిరిగారు. రెండేళ్ల నుంచి ఎదురుచూస్తున్నా నేటికి కూడా రేషనుకార్డు అందలేదంటూ పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తూ కార్యక్రమం మధ్యలోనే ఇళ్లకు వెళ్లిపోయారు. అధికారులు మాత్రం షెడ్యూలు ప్రకారం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు అందజేశారు. గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమంపై ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు జమూనాభాష, మాజీ సర్పంచు కొండప నాయుడు, అధికారులు ఈవోపీఆర్‌డీ సురేష్, డీటీ నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా పరికోట, క్రాకుటూరు గ్రామాల్లో జరిగిన జన్మభూమి- మా ఊరు కార్యక్రమాల్లో తహసీల్దారు పీ జనార్ధనరావు, ఎంపీడీవో కే నర్మద, ఎంపీపీ మద్దసాని వెంకటేశ్వరరావు, మండల కన్వీనర్ బాసిం నరసింహనాయుడు, టీడీపీ జిల్లా తెలుగు రైతుసంఘ అధ్యక్షుడు బీవీ రామారావు, ఎఫ్‌సీఐ డైరెక్టర్ వేళ్ల నరేంద్రబాబు, సుబ్బరామనాయుడు, శ్రీనివాసులునాయుడు తదితరులు పాల్గొన్నారు.

కలిగిరి పట్టణంలో పంచాయతీ కార్యదర్శి వెలుగోటి మధు ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది మరుగుదొడ్డివాడకంపై ఇంటింటికి తిరిగి ప్రజలకు అవగాహన కల్పించారు. స్థానిక పవిత్ర ఇంగ్లీషుమీడియం విద్యార్థులు మరుగుదొడ్డివాడండి, అనారోగ్యాలకు దూరంగా ఉండండి అంటూ నినాదాలు చేస్తూ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.

జన్మభూమిని బహిష్కరిస్తున్నాం

కౌన్సిలర్ శ్రీలత



కౌన్సిలర్ శ్రీలత

కావలిటౌన్, జనవరి 4: ప్రజల సంక్షేమం పట్టని జన్మభూమి కార్యక్రమం శుక్రవారం తమ వార్డులో జరుగనున్నందున దానిని బహిష్కరిస్తున్నామని 21వ వార్డు కౌన్సిలర్ కేతిరెడ్డి శ్రీలత పేర్కొన్నారు. గురువారం ఆమె విలేఖర్లతో మాట్లాడుతూ గతంలో జరిగిన నాలుగు జన్మభూమి కార్యక్రమాలలో వార్డు ప్రజల కనీససౌకర్యాలు, సమస్యలు గురించి ఎన్ని అర్జీలు ఇచ్చినా ఫలితం లేదన్నారు. మున్సిపల్ సాధారణ నిధుల నుంచి వార్డు అభివృద్ధి పనులకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదన్నారు. ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి చొరవతో ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి మంజూరు చేసిన రూ. 10 లక్షల నిధులతో చేసిన పనులు తప్ప వార్డులో ఎలాంటి అభివృద్ధి చేపట్టలేదన్నారు. ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల నుంచి ఒక్కరూపాయి పనులు జరగలేదన్నారు. అర్హులైన వారికి ఫింఛన్లు మంజూరు చేయకుండా టీడీపీ ప్రచార ఆర్భాటంగా జన్మభూమి కార్యక్రమం నిర్వహించుకుంటున్నందున దానిని బహిష్కరిస్తున్నామన్నారు. ఆమెతో పాటు వైసీపీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి కేతిరెడ్డి జగదీశ్వర్ రెడ్డి ఉన్నారు.

పార్టీలకు అతీతంగా అభివృద్ధి



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అలేఖ్య



రేషన్‌కార్డు అందిస్తున్న కౌన్సిలర్ సునీత, తదితరులు

కావలిటౌన్, జనవరి4: పార్టీలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందరికి అందాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని చేపట్టిందని మున్సిపల్ చైర్‌పర్సన్ అలేఖ్య పేర్కొన్నారు. గురువారం జడ్పీబాలుర ఉన్నతపాఠశాల ఆవరణంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో కౌన్సిలర్ మొలతాటి శేషమ్మ అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమం జరిగింది. అలేఖ్య మాట్లాడుతూ అభివృద్ధి అనేది అన్ని వర్గాలు, అన్ని ప్రాంతాలకు సంబంధించిందన్నారు. పట్టణంలో కోట్లాది రూపాయలతో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా స్వచ్ఛ కావలి రూపుదిద్దుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఉన్నత లక్ష్యం సాధించాలంటే ధృఢ సంకల్పంతో ముందుకు పోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పట్టణ జన్మభూమి కమిటీ సభ్యుడు జ్యోతి బాబురావు మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వ పాలనలో జరిగిన అబివృద్ధి సంక్షేమం గతంలో ఎప్పుడు జరగలేదన్నారు. హౌసింగ్, రాయితీ రుణాలు, పింఛనులు పార్టీలకు అతీతంగా అర్హులందరికి అందేలా కృషి చేశామన్నారు. స్థానిక కౌన్సిలర్ శేషమ్మ సోదరుడు ఎల్లంటి ప్రభాకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు చేసిన అభివృద్ధి, సంక్షేమం తెలుసుకోకుండా టీడీపీ నాయకులు మాట్లాడడం సరికాదన్నారు. దీంతో అక్కడ కొంత సేపు వైసీపీ, టీడీపీ నేతల మధ్య వాగ్వివాదం జరిగింది. 10వ వార్డు జన్మభూమి కార్యక్రమం తుమ్మలపెంట రోడ్డులోని అంబేద్కర్ మున్సిపల్ పాఠశాలలో కౌన్సిలర్ కుందుర్తి సునీత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రజల వద్ద పలు అర్జీలు స్వీకరించి రేషన్‌కార్డులు, చంద్రన్నకానులు పంపిణీ చేశారు. 8వ వార్డు జన్మభూమి కార్యక్రమం వివేకానంద పార్కులో కౌన్సిలర్ ఆయేషా అధ్యక్షతన జరిగింది. 12వ వార్డు జన్మభూమి కార్యక్రమం దంతం వారి వీధిలోని మున్సిపల్ పాఠశాలలో కౌన్సిలర్ చేవూరు తిరుపాలు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కనమర్లపూడి వెంకట నారాయణ, జన్మభూమి కమిటీ సభ్యులు అమరా వేదగిరి, జ్యోతి బాబురావు, కౌన్సిలర్ డేగా రాము, టీడీపీ నేతలు ఆత్మకూరి బ్రహ్మయ్య, డీఆర్‌యూసీసీ సభ్యులు కుందుర్తి కామయ్య, దావులూరి దేవకుమార్, మేడికొండ సుకుమార్, జెట్టి శేషారెడ్డి, భాను, అక్కిలిగుంట సూరి, బొమ్మా శీను, రవ్వా సుబ్బారావు, కమర్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

ఉలవపాళ్లలో ఆత్మగౌరవ దీక్ష ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

దగదర్తి, జనవరి4: మండలంలోని ఉలవపాళ్ల గ్రామంలో ఏడబ్ల్యూ ప్రాథమిక పాఠశాల ఆవరణంలో ఆత్మగౌరవ దీక్ష ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. బహిరంగ మలవిసర్జన వల్ల వచ్చే రోగాలపై ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఆదిశేషయ్య, పంచాయతీ కార్యదర్శి విజయదుర్గా, అంగన్‌వాడీ కార్యకర్త వసంత, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రిగ్ పోటీల్లో సత్తా చాటిన దగదర్తి విద్యార్థులు

దగదర్తి, జనవరి4: నియోజకవర్గ స్థాయిలో జరిగిన 96వ గ్రిగ్స్ మెమోరియల్ పోటీల్లో దగదర్తి విద్యార్థులు సత్తా చాటారు. వివిధ విభాగాల్లో ప్రతిభ చూపిన కే మనోహర్, ఐ అర్చన, డీ వినయ్, ఐ ఆదిత్యను పాఠశాల చైర్మన్ కంచర్ల వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయుడు వెంకటసుబ్బయ్య గురువారం అభినందించారు. ఈకార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు మహేష్‌తో పాటు బోధన, భోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది

'జగనన్న కోసం' కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

కావలిటౌన్, జనవరి4: నెల్లూరుటౌన్‌హాల్‌లో శుక్రవారం ఉదయం వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు పి.రూప్‌కుమార్ యాదవ్ అధ్యక్షతన జరగనున్న జగనన్నకోసం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. కావలి నియోజకవర్గంలోని యువత పైసదస్సులో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఆత్మగౌరవ దీక్ష ర్యాలీ

అల్లూరు, జనవరి4 : స్థానిక రామకృష్ణ జూనియర్ కళాశాల విద్యార్థులు గురువారం ఆత్మగౌరవ దీక్ష ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ద్వారా గ్రామంలో అవగాహన కల్పిస్తున్నామని ప్రిన్సిపాల్ వెంకటరావు తెలిపారు. ఈకార్యక్రమంలో హెచ్‌ఎం గంగిరెడ్డి, ఉపాధ్యాయులు కొప్పు శ్రీనివాసులు, సుబ్బారెడ్డి, శ్రీధర్‌రావు పాల్గొన్నారు.



సంక్షిప్తం

నేటి నుంచి కేజీబీవీలో జిల్లా స్థాయి ఆటల పోటీ

కలిగిరి, జనవరి4: సర్వశిక్ష అభియాన్ ఆధ్వర్యంలో జిల్లాలోని 10 కస్తూర్భావిద్యాలయాల విద్యార్థినులకు స్థానిక కేజీబీవీలో శుక్రవారం నుంచి మూడురోజులపాటు క్రీడాపోటీలు జరుగనున్నట్లు ప్రత్యేకాధికారిణి బీ లక్ష్మమ్మ తెలిపారు. ఖోఖో, కబడ్డీ, టెన్నికాయిట్, షటిల్, జావెలింగ్‌త్రో, డిస్క్‌త్రో, షాట్‌పుట్ లాంగ్‌జంప్, హైజంప్‌లతో పాటు 100, 200, 800, 1500,3కే విభాగాలలో పరుగుపందేల పోటీలు జరుగుతాయన్నారు. పోటీలు నిర్వహించడానికి విద్యాలయం క్రీడామైదానంలో అన్ని ఏర్పాట్లు పూర్తిచేయడం జరిగిందన్నారు. ప్రారంభ కార్యక్రమానికి జిల్లా ఉన్నతాధికారులతోపాటు స్థానిక ప్రజాప్రతినిధులు హాజరవుతారని క్రీడాభిమానులుపై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నామన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

కలిగిరి, జనవరి4: పట్టణంలో విద్యుత్‌స్తంభాల మార్పిడి కారణంగా శుక్రవారం ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ సునీల్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఆటంకంపై ప్రజలు సహకరించాలని కోరారు.

పక్షుల పండుగపై అవగాహన ర్యాలీ

కావలి, జనవరి 4: ఫ్లెమింగో ఫెస్టివల్‌ను విజయవంతం చేయాలని కోరుతూ గురువారం కావలి పట్టణంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. స్థానిక జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల నుంచి తుమ్మలపెంట రోడ్డు, ట్రంకురోడ్డు, వివేకానంద పార్కురోడ్డు, శివాలయం రోడ్డుల మీదుగా తిరిగి జిల్లాపరిషత్ ఉన్నతపాఠవాల వరకు ఈ ర్యాలీ సాగింది. ఈనెల 7 నుంచి 9వ తేదీ వరకు నేలపట్టు, సూళ్లూరుపేటలలో జరుగు ఫ్లెమింగో ఫెస్టివల్స్‌ను జయప్రదం చేయాలనే నినాదాలతోపాటు ఆ పెస్టివల్స్ ఆవశ్యకతను తెలియచేస్తూ ర్యాలీ కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఫ్లెమింగో ఫెస్టివల్ ర్యాలీలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఆరేళ్ల ఆవేదన!

▸▸ సాగునీరు లేక ఎండుతున్న పంటలు

బీడుగా మారుతున్న పంట



బిట్రగుంట, జనవరి 4: సాగునీరు లేక పంటపొలాలు బీడు భూములుగా మారుతున్నాయి. అరకొర కురిసిన వర్షాలతో నాట్లు వేసుకున్న రైతుకు సాగునీరు అందక పంట ఎండుతుంటే రైతు అయోమయ పరిస్థితుల్లో కాలువలు, అధికారుల చుట్టూ పడిగాపులు కాస్తున్న పరిస్థితి బోగోలు మండలంలో ఏర్పడింది. ఇది ఈ సంవత్సం ఎదుర్కొన్న కష్టం కాదు.. ఆరేళ్లుగా స్థానిక రైతులు అనుభవిస్తున్న ఆవేదన. రెండు నెలల క్రితం కురిసిన వర్షాలతో రైతులు సాగు చేయగా ప్రస్తుతం నీటి జాడ లేకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు.

ఎస్వీపీఎం కాలువ కింద దాదాపు 680 ఎకరాలు ఏటా సాగుబడి చేసేశారు. వర్షాలు మెండుగా కురవకపోవడంతో చెరువుల్లో నీరు లేక కాలువలపై ఆధారపడి ఉన్న రైతులు సాగునీటి కోసం పరితపిస్తున్నారు. ఒక్క పాతబిట్రగుంట పంచాయతీలోనే పడమర చెరువు కింద దాదాపు 360 ఎకరాలు, తూర్పు చెరువు కింద 480 ఎకరాలు ఆధారపడి ఉన్నాయి. గతంలో ఎస్వీపీఎం కాలువ కింద సాగునీటితో కొంత మేరకు పంటలు పండించే రైతు నేడు కాలువకు నీరు రాకపోవడంతో వేసిన పంటకు నీరు అందక దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. డీఎం ఛానల్ మరమ్మతులు చేయడం వల్ల ఎస్వీపీఎం కాలువకు గత నెల నీరు విడుదల చేశారే తప్ప ఇంత వరకు సాగునీరు రాకపోవడంతో వేసిన పంటలు ఎండబెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. సోమశిల నీరు విడుదల చేసిన పట్టుమని పది రోజులు మాత్రమే వదిలినా, ఎండిన కాలువలు సాగునీరు పీల్చుకోవడంతో ముందుకు సాగక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కాలువ నుంచి సాగునీరు పొలాలకు అందించే యత్నంలో రైతులు రోజుకు రూ. 800 చొప్పున డీజల్ మోటార్లు ఏర్పాటు చేసుకున్న కాలువకు నీరు రాకపోవడంతో ఆయిల్ ఇంజన్ల అద్దె అదనపు బరువు అయింది. కొండబిట్రగుంట వద్ద ఎస్వీపీఎం చీలు కాలువ మరమ్మతులు దాదాపు రూ. 40 వేల రూపాయల ఖర్చుతో స్థానిక రైతు రావి విజయయాదవ్ చేసిన కృషి కూడ నిష్ప్రయోజనంగా మారింది. డీఎం చానల్ పూడికతీత మరమ్మతు పనులు చేసి సాగునీరు అందించే విషయంలో ఆలస్యం జరుగుతున్న రైతులకు ఎస్వీపీఎం కాలువ గుండా సాగునీరు అందించి పంట నష్టపోకుండా చూడాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారు. రెండు నెలల క్రితం పంటలు వేసి అధిక పెట్టుబడులు పెట్టిన రైతు పంటలు ఎండడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో దిగాలుపడుతున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి రైతు సమస్యలను దృష్టిలో ఉంచుకుని డీఎం ఛానల్ మరమ్మతులు పూర్తయ్యే లోపు ప్రత్యామ్నాయంగా చెరువులకు కాలువలకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవాల్సిన పరిస్థితి ఎంతైన ఉంది.

ప్రత్యామ్నాయం లేదు



కొండబిట్రగుంట ప్రాంతంలోని రైతులు వర్షాభావం, కాలువపై ఆధారపడి పంటలు పండిస్తుంటారు. వర్షాలు లేకపోవడంతో కాలువకు నీరు రాకపోవడంతో పంట వేసుకుని కొందరు, దుక్కిదున్ని సాగునీటికై మరి కొందరు రైతులు ఎదురు చూస్తున్నారు.

- నారికొండయ్య కొండబిట్రగుంట రైతు

భూములు అమ్ముకోవాల్సిన పరిస్థితి



వ్యవ సాయంతో కుటుంబం పోషించాలంటే కష్టంగా ఉంది. ఆరేళ్లుగా పంటలు పండక 5 ఎకరాల భూమిలో ఒక ఎకరా అమ్ముకున్నాను. పిల్లల పోషణ భారమై ఆర్థికంగా అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాను.

- కాకు వెంకటేశ్వర్లు, కొండబిట్రగుంట రైతు

ముందే పూడిక తీస్తే నష్టం ఉండేది కాదు



ఏటా సాగునీటికి రైతులు పడుతున్న కష్టాలు గుర్తెరిగి ముందస్తుగా కాలువల పూడిక తీసి ఉంటే రైతు కష్టాలబారిన పడకుండా ఉంటారు. అధికారులు, పాలకులు ఈ విషయంపై ఆలోచించాలి.

- పందిటి వెంకటకృష్ణారెడ్డి, పాతబిట్రగుంట రైతు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

కావలిరూరల్, జనవరి4: అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందచేస్తుందని తహసీ ల్దారు కృష్ణారావు పేర్కొన్నారు. కావలి రూరల్ మండలం లోని చెంచుగానిపాలెం, చౌదరిపాలెం గ్రామాల్లో గురు వారం జన్మభూమి- మాఊరు కార్యక్రమం జరిగింది. సర్పంచ్‌లు నాసిన రమాదేవి, శెట్టిపల్లి లత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీపీ పద్రిమహేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసీల్దారు మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందన్నారు. తహసీల్దారు కృష్ణారావు, ఎంపీడీవో ఎల్‌జ్యోతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ ఆదినారాయణ, నేతలు నాశిన జాలరావు, హరి తదితరులు పాల్గొన్నారు.



చెంచుగానిపాలెంలో చంద్రన్న కానుక పంపిణీ చేస్తున్న తహసీల్దారు, ప్రజాప్రతినిధులు

విద్యతో పాటు దేశ సంస్కృతిని పెంపొందించాలి

బిట్రగుంట,జనవరి4: విద్యతో పాటు తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను పెంపొందేలా ప్రతి ఒక్కరు మద్దులూరి ప్రసాద్‌రావును ఆదర్శంగా తీసుకోవాలని దాత అంజలి అన్నారు. బోగోలు మండలం పాతబిట్రగుంట పంచాయతీ దళితవాడలోని ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో దాత ప్రవాస భారతీయురాలు అంజలి రూ. 20 వేల వితరణతో పాఠశాల అబివృద్ధి కమిటీ చైర్మన్ మద్దులూరి ప్రసాద్‌రావు ఆధ్వర్యంలో నిర్మించిన కళావేదికను గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రసాద్‌రావు ఉత్తమ విద్య అందించడమే కాకుండా విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహించే విధానం వాటాప్స్ మెసేజ్ ద్వారా గుర్తించి ఈ కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో జయంతిబాబు, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వేణుగోపాల్, ఇంజనీర్ డాక్టర్ లోకేష్‌రావు, రాష్ట్ర యువకాపు నాయుడు మహిళా అధ్యక్షురాలు మెతుకు రాజేశ్వరి తదితరులు అతిథులను శాలువాలలతో పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర్‌రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుగుణావతి, ఉపాధ్యాయులు, ప్రమీల, గ్రామస్థులు పాల్గొన్నారు.



విచిత్ర వేషధారణ చిన్నారులతో దాత అంజలి, తదితరులు

పార్టీలకతీతంగా పింఛన్లు, రేషన్ కార్డులు : బీద గిరిధర్

అల్లూరు, జనవరి 4 : రాష్ట్ర ప్రభుత్వం పార్టీలకతీతంగా పింఛన్లు, రేషన్ కార్డుల మంజూరు కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని పైడేరు ఎస్కేప్-2 ఛానల్ అధ్యక్షుడు బీద గిరిధర్ పేర్కొన్నారు. మండలంలోని బట్రకాగొల్లులో ఎంపీడీవో కనకదుర్గాభవాని ఆధ్వర్యంలో, గ్రద్దగుంట పంచాయతీ ఇన్‌చార్జి తహసీల్దారు అబ్దుల్ హామీద్ నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమాలో ఆయన పాల్గొన్నారు. బట్రకాగొల్లులో ఆయన మాట్లాడుతూ చెరువుల అభివృద్ధికి రూ40 లక్షలు వెచ్చించామన్నారు. తాగునీటి పైప్‌లైన్‌కోసం మంజూరు చేసిన నిధులను సర్పంచ్ పూర్తిగా వినియోగించకుండా సంబంధిత పనిని పూర్తి చేయలేదన్నారు. సిమెంటు రోడ్లు తదితర అభివృద్ధి పనులను కావలి ఇన్‌చార్జి బీద మస్తాన్‌రావు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర ఆధ్వర్యంలో చేపట్టామన్నారు. సాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని చేసిన సర్పంచ్ వ్యాఖ్యలకు ఆయన స్పందిస్తూ ఒక్క ఎకరా కూడా ఎండనీయకుండా సాగునీటిని అందించిన విషయాన్ని సర్పంచ్ మరిచారేమోనన్నారు. ఇప్పటికీ ప్రతీ ఎకరాకు సాగునీటని అందిస్తూనే ఉన్నామని ఎక్కడ పంట ఎండిందో ఏ రైతు ఇబ్బందులు పడుతున్నారో చూపాలని ఆయన సభాముఖంగా సర్పంచ్‌ని కోరారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుక, రైతు రుణమాఫీ, చంద్రన్న భీమా పథకాల లబ్ధిదారులకు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు మంచు ప్రసాద్, దాసరి మల్లికార్జున, ప్రత్యేకాధికారి కుల్లాయప్పరెడ్డి, నాయకులు తోట శ్రీహరి, రాయినాయుడు, హారూన్ రషీద్, శింబోతు వెంకటసుబ్బయ్య, రాయి మస్తానయ్య, ఎన్నాబత్తిన శ్రీనివాసులు, తోట రాధ, గోళ్ల సుధాకర్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీద గిరిధర్

ఆలయంలోకి దళితులకు ప్రవేశం



చిట్టమూరు, జనవరి 4: ఆలేటిపాడులోని వేంకటేశ్వరస్వామి ఆలయంలోకి దళితులను ప్రవేశించకుండా బహిష్కరిస్తున్నారంటూ గురువారం జన్మభూమిలో అధికారులకు ఫిర్యాదు అందడంతో స్పందించిన తహసీల్దారు చంద్రశేఖర్ ఎస్ఐ వేణుగోపాల్‌తో కలిసి వెళ్లి గ్రామస్థులతో చర్చించారు. ఆలయం గేటు తాళాలు తీయించి దళితులను ఆలయంలోకి ప్రవేశించేలా చేశారు.

పాఠశాల భవనం శిథిలం!

- భయం గుప్పిట్లో విద్యా బోధన
- ప్రమాదపుటంచున విద్యార్థులు
- పట్టించుకోని పాలకులు, అధికారులు



కూలిన శ్లాబ్

నాయుడుపేటరూరల్, జనవరి 4: పట్టణంలోని ఎన్‌బీకే ఆర్ గిరిజనకాలనీలోని ప్రాథమిక పాఠశాల పాతభవనం శిథిలావస్థకు చేరి ప్రమాదభరితంగా ఉంది. ఇప్పటికే శ్లాబ్ కూలిపోయింది. పక్క గదిలో తరగతులు నిర్వహిస్తున్నందున విద్యార్థులు ప్రమాదపుటంచున భయం గుప్పిట్లో విద్యాభ్యాసం చేస్తున్నారు. ఈ పాఠశాలలో 1 నుంచి 5వ తరగతి వరకు 34 మంది విద్యార్థులు ఉన్నారు. పాత భవనం శిథిలం కావడంతో పక్కనున్న భవనం, వరండాలో విద్యాబోధన చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతలు కల్పిస్తున్నామని చెబుతున్న పాలకులు, అధికారుల మాటలు ఇక్కడ ఆచరణకు నోచుకోవడం లేదు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు భయాందోళన చెందుతున్నారు. విద్యార్థులందరినీ ఒకే గదిలో కూర్చోబెట్టి ఇద్దరు ఉపాధ్యాయులు చేస్తున్న బోధన విద్యార్థుల వంటపట్టడం లేదు. ఇప్పటికే సగం కూలిన పాతభవనం ఎప్పుడైనా పూర్తిగా కూలిపోయే అవకాశం ఉంది. దీంతో ఆ భవనానికి అనుకొని ఉన్న భవనంలో విద్యార్థులు, ఉపాధ్యాయులకు ప్రమాదం జరిగేందుకు అవకాశాలు లేకపోలేదు. ముఖ్యంగా మరుగుదొడ్డి శిథిలావస్థకు చేరుకున్న పాఠశాలకు ఆనుకొని ఉండటంతో ప్రమాదం జరిగేందుకు కూడా అవకాశాలు ఉన్నాయి. కాలనీవాసులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు పలుమార్లు పాలకులకు విన్నవించినా ఫలితం శూన్యం. ఇకనైనా అధికారులు, పాలకులు చొరవ తీసుకొని ఈ పాతభవనాన్ని పడగొట్టి విద్యార్థులను ప్రమాదం నుంచి తప్పించాలని స్థానికులు కోరుతున్నారు.



వరండాలో విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయుడు



శిథిలావస్థలో ప్రాథమిక పాఠశాల పాత భవనం

త్వరలోనే తీసివేస్తాం



త్వరలోనే ప్రాథమిక పాఠశాల పాత భవనాన్ని పడగొట్టి విద్యార్థులకు ప్రమాదం లేకుండా చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే అధికారులకు, పాలకులకు తెలియజేశాం. వెంటనే దీనిపై చర్యలు తీసుకుంటాం.

- నలమాకుల శ్రీనివాసులు, ఎంఈవో

సంక్షిప్తం

లూయిస్ బ్రెయిలీ జయంతి

సూళ్లూరుపేట, జనవరి 4: సూళ్లూరుపేటలో గురువారం అంధుల ఆశాజ్యోతి బ్రెయిలీ లిపి సృష్టికర్త లూయిస్ బ్రెయిలీ 209వ జయంతిని దివ్యాంగుల జాతీయ హక్కుల వేదిక ఘనంగా నిర్వహించింది. భవిత పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి నేత్ర వైద్యులు డాక్టర్ సాయిబాబా పాల్గొని నేత్రాలను కాపాడుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. హక్కులవేదిక అధ్యక్షురాలు నాదేళ్ల శాంతకుమారి దివ్యాంగులకు దుప్పట్లు, భవిత పాఠశాల పిల్లలకు బిస్కెట్‌లు, పండ్లు పంపిణీ చేశారు. ఫిజియోథెరపిస్టు శివకుమారి, వీజే భార్గవి, కనకమ్మ, హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

దాడికి పాల్పడిన ఒకరి అరెస్టు

పెళ్లకూరు, జనవరి 4: మండలంలోని పునబాకలో శ్మశానస్థలం వివాదంలో గ్రామానికి చెందిన యాగాని బెన్ని తాత్కలిక వీఆర్వో ప్రసాద్‌పై దాడి చేసిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. ఈ స్థలంలో చేస్తున్న పనులను నిలుపుదల చేయడానికి వెళ్లిన ప్రసాద్‌పై దాడికి పాల్పడినట్లు స్థానిక తహసీల్దార్ కేసు నమోదు చేయడంతో పోలీసులు గురువారం తెల్లవారుజామున బెన్నిని అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరిచారు.

19న శ్రీలక్ష్మి కుబేర హోమం

నాయుడుపేటరూరల్, జనవరి 4: పట్టణంలోని అగ్రహారపేట శ్రీ పెసల జయబాబు అండ్ బ్రదర్స్ ఆవరణంలో ఈ నెల 19వ తేదీన అమ్మాచారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శ్రీలక్ష్మి కుబేర హోమ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ చదలవాడ మోహన్‌కృష్ణశర్మ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆ రోజున 108 హోమగుండములు, 432 మంది పుణ్య దంపతులచే సామూహిక శ్రీలక్ష్మి కుబేర హోమములు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

విన్నమాలకు నడకదారిని కొనసాగించాలి

నాయుడుపేట, జనవరి 4: విన్నమాలకు నాయుడుపేట పట్టణం నుంచి రైలు ట్రాక్ దాటి వెళ్లే నడకదారిని రైల్వేఅధికారులు నడిచేందుకు వీలులేకుండా చర్యలు తీసుకున్నారు. దీంతో గురువారం విన్నమాల యువకులు సంఘటనాస్థలికి చేరుకొని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి హరిబాబు, బాబు, సాగర్, కమతంబాబు, వంశీ, శ్రీనివాసులు, చిన్న తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

నాయుడుపేట

శ్రీవెంకటేశ్వర	:	ఎంసీఏ
మురారి	:	ఆక్సిజన్
సీఎస్ తేజ	:	హలో

సూళ్లూరుపేట

శ్రీలక్ష్మి	:	ఎంసీఏ
ఎన్‌వీఆర్	:	హలో

సూళ్లూరుపేటకు పండుగ కళ



పక్షుల పండుగ నిర్వహణపై చర్చించుకొంటున్న జేసీ ఇంతియాజ్, ఎమ్మెల్సీ వాకాటి, పరసా



సూళ్లూరుపేట జూనియర్ కళాశాల ఆవరణలో పక్షుల పండుగకు జరుగుతున్న ఏర్పాట్లు

సూళ్లూరుపేట, జనవరి 4: సూళ్లూరుపేటలో ఈ నెల 7 నుంచి జరగనున్న పక్షుల పండుగకు సూళ్లూరుపేటను ముస్తాబు చేస్తున్నారు. హోలిక్రాస్ సెంటర్ నుంచి కళాశాల వరకు విద్యుత్ దీపాలతో తోరణాలులా అలంకరింపచేస్తున్నారు. డివైడర్లపై లైటింగ్, ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఏర్పాట్లను గురువారం రాత్రి జేసీ ఇంతియాజ్, ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, మాజీమంత్రి పరసారత్నం, ఆర్డీవో శీనానాయక్, మున్సిపల్ చైర్‌పర్సన్ నూలేటి విజయలక్ష్మి, ఇసనాక హర్షవర్ధన్‌రెడ్డి, దేవారెడ్డి సుధాకర్‌రెడ్డి తదితర నాయకులు, అధికారులు పరిశీలించారు.

మూడు మండలాల్లో పాఠశాలలకు సెలవు

ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే పక్షుల పండుగ జరిగే మూడు రోజుల్లో 7వ తేదీ ఆదివారం ఉందని, మిగిలిన 8, 9 తేదీల్లో తడ, సూళ్లూరుపేట, దొరవారిసత్రం మండలాల్లో పాఠశాలలకు సెలవు ప్రకటిస్తామని జేసీ ఇంతియాజ్ తెలిపారు.

ఇసుక అక్రమ రవాణాదారుల అరెస్ట్

తడ, జనవరి 4 : అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. ఎస్ఐ దాసరి వెంకటేశ్వరరావు తెలిపిన వివరాల మేరకు.. నెల్లూరు నుంచి చెన్నై వైపుగా మంగళవారం అర్ధరాత్రి సమయంలో ట్రాక్టర్లల్లో ఇసుక తరలివెళ్తుందని పోలీసులకు సమాచారం అందింది. ఆమేరకు భీములవారిపాళెం చెక్‌పోస్టుకు సమీపంలో చెన్నై వైపునకు వెళ్తున్న 5 ఇసుక ట్రాక్టర్లను దాంతోపాటు ఆ ట్రాక్టర్ సిబ్బంది ఇచ్చిన సమాచారంతో రెండు ఇసుక డంప్‌లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ ఇసుక డంప్‌లలో ఒకటి తమిళనాడు పరిధిలో ఉండటంతో ఆ డంప్‌ను అక్కడ అధికారులకు అప్పజెప్పి, మరో డంప్‌ను స్థానిక రెవెన్యూ అధికారులకు అప్పజెప్పారు. ఈ ఇసుకను లోడ్ చేసుకునేందుకు వచ్చిన మరో లారీని సైతం స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో పూడి, కారూరు, ఆరంబాకం, రెడ్‌హిల్స్ ప్రాంతాలకు చెందిన ఎంజీ మురుగేషన్, ఎం. మహేంద్ర, కీరపాకం సుకుమార్, డి. ప్రభాకరన్, ఎం. తమిళ అరసన్, ఎస్, కుప్పన్, కె. శ్రీనులతో పాటు లారీ ఓనర్ మునస్వామిని అరెస్టు చేశారు. వారిని విలేకర్ల ఎదుట హాజరుపరిచి వివరాలను వెల్లడించిన ఎస్ఐ నిందితులను సూళ్లూరుపేట న్యాయమూర్తి ఎదుట హాజరుపరుస్తున్నట్లు చెప్పారు.



విలేకర్లతో మాట్లాడుతున్న ఎస్ఐ దాసరి వెంకటేశ్వరరావు

ఉత్తమ ఉపాధ్యాయినికి గ్రామస్థుల సన్మానం

చిట్టమూరు, జనవరి 4: భారతదేశం మొట్టమొదటి ఉపాధ్యాయురాలు క్రాంతి జ్యోతి సావిత్రిబాయ్ పూలే జన్మదినం సందర్భంగా మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయినిగా ఎంపికైన వేమసాని సునీతను గురువారం చిట్టమూరు గ్రామస్థులు గజమాలతో సన్మానించారు. గణపర్తి కుటుంబంలో కోడలైన సునీతకు ఉత్తమ ఉపాధ్యాయినిగా గుర్తింపు లభించడంతో హర్షం వ్యక్తం చేశారు. గ్రామస్థులు బాబునాయుడు, మోహన్‌నాయుడు, బషీర్, సురేష్, సుబ్బయ్యనాయుడు, అశోక్‌నాయుడు, ఎంపీటీసీ సుభాషిణి, సుధాకర్, ఉపాధ్యాయులు ఎంఆర్ చక్రవర్తి, వేణుగోపాల్, వెంకటేశ్వర్లు, కొత్తగుంట గ్రామస్థులు, బంధువులు, ఉపాధ్యాయులు పాల్గొని సునీతకు శుభాకాంక్షలు అందజేశారు.



ఉత్తమ ఉపాధ్యాయిని సునీతను గజమాలతో సన్మానిస్తున్న అభిమానులు

సూళ్లూరుపేట



రేషన్ కార్డుల పంపిణీ

ఓజిలి, జనవరి 4: మండలంలో కొత్తగా మంజూరైన రేషన్ కార్డులను గురువారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మండలంలోని పున్నేపల్లి, నెమళ్లపూడి, భువనగిరిపాళెం గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఎంపీడీఓ నారాయణ, తహసీల్దారు సత్యవతి, ఈవోపీఆర్‌డీ బాలాజీరావు, విజయకుమార్‌నాయుడు, వల్లూరు సూర్యప్రకాశరావు, కంకణాల సత్యవరప్రసాద్‌రావు పాల్గొన్నారు.

'జన్మభూమి'లో చెంబుకు శవయాత్ర



దామరాయలో చెంబుకు శవయాత్ర నిర్వహిస్తున్న అధికారులు, గ్రామస్థులు

సూళ్లూరుపేట, జనవరి 4 : పాడికట్టి దానిపై చెంబు పెట్టి గ్రామంలో శవయాత్రను నిర్వహించారు. ఆత్మగౌరవ దీక్ష ర్యాలీతోపాటు ఈ శవయాత్ర జరిగింది. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా పులికాట్ మారుమూల పల్లె అయిన దామరాయ గ్రామంలో ఇలా వినూత్నంగా జన్మభూమిని అధికారులు నిర్వహించిరు. తమ గ్రామంలో బహిరంగ మలవిసర్జన నిషేధిస్తున్నామని, తప్పనిసరిగా మరుగుదొడ్లు వాడుతామంటూ ప్రజలు ప్రతిజ్ఞ చేశారు. డీటీ రవికుమార్ ఆధ్వర్యంలో ఆ గ్రామంలో జన్మభూమిని ఇలా నిర్వహించి ప్రజల్లో చైతన్యం కలిగించారు. అలాగే ప్రభుత్వ పథకాలను వివరించారు. రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. సర్పంచు ఆర్ వరలక్ష్మి, నీటిసంఘం అధ్యక్షుడు తిరుపాల్, తదితరులు పాల్గొన్నారు. అలాగే పడమటిపల్లెలైన దామానెల్లూరు గ్రామంలో ఎంపీడీవో శివప్రసాద్ ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమం జరిగింది. అక్కడి ప్రాథమిక పాఠశాలలో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రారంభించి సమర్ధవంతంగా నిర్వహిస్తున్న ఉపాధ్యాయినులు లత, శాంతకుమారిలను సన్మానించారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడుగా అవార్డు పొంది ఆ పాఠశాల అభివృద్ధికి పనిచేస్తున్న టీచర్ ఆదినారాయణను సత్కరించారు. ఎంఈవో కటారి ఉదయ్‌కుమార్ ఆ ఉపాధ్యాయులను ప్రసంశించారు. అనంతరం గ్రామసభ నిర్వహించి జన్మభూమి కార్యక్రమాన్ని కొనసాగించారు. అలాగే కోటపోలూరు, ఇలుపూరు గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ రెండు కార్యక్రమాల్లో వేనాటి రామచంద్రారెడ్డి, ఇసనాక హర్షవర్ధన్‌రెడ్డిలు పాలొని గర్భిణులకు సీమంతాలు చేయించారు.



బాపూజీకాలనీలో చంద్రన్న సంక్రాంతి కానుక పంపిణీ చేస్తున్న పరసా

సూళ్లూరుపేట పట్టణంలో..

సూళ్లూరుపేట మున్సిపాలిటీలో 9, 10 వార్డులకు, బాపూజీకాలనీలో జన్మభూమి కార్యక్రమం జరిగింది. చైర్ పర్సన్ నూలేటి విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ సభలో మాజీ మంత్రి పరసా రత్నం పాల్గొన్నారు. చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. అలాగే 11, 12 వార్డులకు కచ్చేరి వీధిలోని మెయిన్ ప్రాథమికోన్నత పాఠశాలలో జన్మభూమి కార్యక్రమం జరిగింది. వేనాటి రామచంద్రారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. కౌన్సిలర్లు పాలా మురళీ, అలవల హైమావతి తదితరులు పాల్గొన్నారు.



కోటపోలూరులో గర్భిణులకు సీమంతం చేయిస్తున్న వేనాటి, హర్షవర్ధన్‌రెడ్డి

సంక్షేమ పథకాలు అందించే వేదిక 'జన్మభూమి'



చంద్రన్నబీమా కార్డులు అందజేస్తున్న ఎమ్మెల్సీ వాకాటి, మాజీ మంత్రి పరసా రత్నం



కాపులూరులో గర్భిణులకు సీమంతం నిర్వహిస్తున్న ఎంపీపీ కన్నెమ్మ, అధికారులు

నాయుడుపేట, జనవరి 4: పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించే వేదిక జన్మభూమి-మాఊరు కార్యక్రమమని ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి అన్నారు. పట్టణంలోని 6, 7 వార్డులకు అగ్రహారపేట ప్రాథమిక పాఠశాలలో గురువారం జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో మాజీమంత్రి పరసా రత్నంతో కలసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయుడుపేట పట్టణంలో శాశ్వత మంచినీటికి పునాది వేస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులతో పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం కొత్తరేషన్‌కార్డులు, చంద్రన్నబీమా కార్డులను అందజేశారు. మండలంలోని కాపులూరు, చిగురుపాడు గ్రామాల్లో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కాపులూరులో జరిగిన కార్యక్రమంలో గర్భిణులకు ఎంపీపీ కన్నెమ్మ ఆధ్వర్యంలో సీమంతం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఏఎంసీ చైర్మన్ శిరసనంబేటి విజయభాస్కర్‌రెడ్డి, చైర్ పర్సన్ మైలారి శోభారాణి, మాజీసీడీసీ చైర్మన్ గూడూరు రఘునాథరెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుతిడు కామిరెడ్డి రాజారెడ్డి, ఎన్‌డీసీసీబీ డైరెక్టర్ కలికి మాధవరెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు కందల కృష్ణారెడ్డి, ఇన్‌చార్జి కమిషనర్ ఉమామహేశ్వరరావు, ఎంపీడీవో శివయ్య, ఎంఈవో నలమాకుల శ్రీనివాసులు, జడ్పీటీసీ శ్రీరాం ప్రసాద్, కౌన్సిలర్లు రాజేశ్వరమ్మ, వెంకటలక్ష్మి, లీలావతి, మంజిర శశి, లోకనాధం, వేణురెడ్డి, ముదూరు శేఖర్, మొండెం బాబు, నాగరాజు, చిరువెళ్ల మునిరాజ పాల్గొన్నారు.

నాలుగు పంచాయతీల్లో..

దొరవారిసత్రం, జనవరి 4: మండలంలో గురువారం ఆనేపూడి, పూలతోట, కల్లూరు, తనియాలి గ్రామ పంచాయతీల్లో జన్మభూమి - మాఊరు గ్రామ సభలు జరిగాయి. తనియాలి గ్రామసభలో ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, మాజీ మంత్రి పరసా వెంకటరత్నం, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు వేనాటి సతీష్‌రెడ్డి మండల నాయకులతో కలసి ఎమ్మెల్సీ బృందం రాకమునుపు తనియాలిలో పాల్గొన్నారు. అలాగే ఆనేపూడి గ్రామ పంచాయతీల్లో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. చంద్రన్న కానుకలు, కొత్తరేషన్ కార్డుల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో ప్రత్యేక అధికారి రాజ్‌కుమార్, ఎంపీడీడివో చంద్రశేఖర్, తహసీల్దారు వెంకటేశ్వరరావు, డిప్యూటీ తహసీల్దారు వసంతమ్మ, ఈవోఆర్‌డీ రాజశేఖర్, ఇతర శాఖల అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు : వాకాటి

తడ, జనవరి 4: అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను పార్టీలకతీతంగా అందిస్తున్నామని ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి అన్నారు. జన్మభూమి-మాఊరు మూడో రోజు కార్యక్రమంలో భాగంగా తడ కండ్రిగ పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అప్పుల్లో ఉన్నా రైతులకు రుణమాఫీ చేసి వారిని ఆదుకున్న ఘనత చంద్రబాబుదేనన్నారు. జిల్లాకు 200 రైతు రథాలను అందించామన్నారు. పారిశ్రామికంగా తడ బాగా అభివృద్ధి చెందిందని, మున్సిపాలిటీ చేసేందుకు పంచాయతీ తీర్మానం చేసి పంపాలని కోరారు. మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాష్ట్రం అందిస్తున్న సంక్షేమ పథకాలలో కేంద్రానికి భాగం ఉందని గ్రామసభల్లో బీజేపీ సాయం అందిస్తున్నట్లుగా ప్రకటించాలని ఓ బీజేపీ నాయకుడు పేర్కొంటున్నాడని, అయితే కేంద్ర ప్రభుత్వం ఇచ్చే గ్రాంట్‌ల సొమ్ము ఎవడబ్బసొమ్ము అని, న్యాయంగా రాష్ట్రానికి రావాల్సిన గ్రాంట్‌నే నిధుల రూపంలో ఇస్తుందని, బీజేపీ నేతలు ఇలా మాట్లాడటం తగదని విమర్శించారు. మాజీమంత్రి పరసా రత్నం మాట్లాడుతూ ఇప్పటికే తడలో 35 వేల మంది జనాభా కలిగి ఉన్నారని, తడ మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ అవుతుందని తెలిపారు. ఈ సమావేశంలో టీడీపీ జిల్లా కార్యదర్శి వేనాటి పరంధామరెడ్డి, ప్రత్యేకాధికారి ఓంకార్‌రావు, సర్పంచు గుణసుందరి రామమూర్తి, తహసీల్దారు ఏడుకొండలు, ఉపమండలాధ్యక్షులు రామకృష్ణ, ఎంపీటీసీలు కొండా మల్లిక, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు. అలాగే వాటంబేడు గ్రామంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం జడ్పీటీసీ శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు బొమ్మన పళణి మాట్లాడుతూ కాళంగి గ్రాయిన్‌ను పటిష్ఠంగా ఏర్పాటు చేయాలని, దాంతోపాటు పంటలకు చివరితడి నీటిని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ జయజయరావు, సర్పంచ్ ఏకాంబరం, ఎంపీటీసీ సుహాసిని, దొరైరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అలాగే మాంబట్టు పంచాయతీలో ఎంపీడీవో రమణయ్య ఆధ్వర్యంలో జరిగిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యదర్శి వేనాటి పరంధామరెడ్డి, మండల అధ్యక్షుడు కామిరెడ్డి మురళీరెడ్డి, సర్పంచ్ వేనాటి రాజారెడ్డి, గ్రామపెద్దలు జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.



తహసీల్దార్ నుంచి వివరాలు సేకరిస్తున్న ఎమ్మెల్సీ వాకాటి

సంక్షేమ రాజు చంద్రబాబు : పరసా

పెళ్లకూరు, జనవరి 4: ప్రజాసంక్షేమ పథకాలు అమలు చేయడంలో ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు తీరు చెప్పుకోదగ్గదని మాజీమంత్రి పరసా రత్నం పేర్కొన్నారు. గురువారం మండలంలోని చావాలిలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్వచ్ఛభారత్‌లో ప్రచారంలో భాగంగా అధికారులు ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి నాగజ్యోతి, తహసీల్దార్ కె. నాగరాజలక్ష్మి, ఎంపీడీవో నాగప్రసాద్, వైద్యాధికారులు రమణయ్య, వికాష్, ఏవో శశిధర్, పీఆర్ ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు మనోజ్ కుమార్, వెంకటకృష్ణారావు, నాయకులు గంగాబత్తిన రామకృష్ణ, శ్రీనివాసులురెడ్డి, గురువారెడ్డి, మారాబత్తిన గురవయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి పరసా రత్నం

'జన్మభూమి'కి సమయపాలన కరువు!

భువనగిరిపాళెం (ఓజిలి), జనవరి 4: మండలంలోని భువనగిరిపాళెంలో గురువారం జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమం సమయపాలన లేకుండా కొనసాగింది. అధికారుల కోసం ఎదురు చూసిన ప్రజలు ఒక దశలో వెళ్లిపోయేందుకు సిద్ధపడ్డారు. అధికారులు 11:30 గంటలకు కూడా కార్యక్రమానికి హాజరుకాకపోవడంపై ప్రజలు మండిపడ్డారు. ఈ సంఘటనపై సమాచారం అందుకున్న నాయుడుపేట ఆర్డీవో శీనానాయక్ చొరవ తీసుకుని జన్మభూమి కార్యక్రమాలు కొనసాగించేందుకు చర్యలు తీసుకున్నారు. జన్మభూమి షెడ్యూల్ ప్రకారం ఉదయం 9 గంటలకు కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ కార్యక్రమాలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. అయితే అధికారులు మాత్రం ఈ కార్యక్రమాల పట్ల అంతగా శ్రద్ధ కనపరచడంలేదు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని కొనసాగిస్తున్న జన్మభూమి-మాఊరు కార్యక్రమంపై అలసత్వం చూపరాదని నాయుడుపేట ఆర్డీవో శీనానాయక్ అన్నారు. కార్యక్రమం సమయానికి కొనసాగకపోవడంపై ఆయన ఎంపీడీవోను ఫోనులో వివరణ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారణాలు ఏవైనా కార్యక్రమాలను సమయానికే కొనసాగించాలని తెలిపారు.



అధికారులకోసం ఎదురుచూస్తున్న ప్రజలు